

నవల

# నారిచారి

-సయ్యద్ ఆయేషా సుల్తానా



*విష్వాని మెడికల్ కాలేజీ హాస్టల్ వైపుకు మెల్లగా నడుస్తోంది. ఆమె ఆలోచనల నిండా డాక్టర్ సాత్విక్ ఉన్నాడు. ఎంత అందంగా ఉంటాడో.. మగవాళ్ళలో అంత అందమైన వాళ్ళు కూడా ఉంటారని సాత్విక్‌ని చూసేవరకు తనకు తెలియదు. ఎంత తియ్యగా నవ్వుతాడో.. ఎదుటి వ్యక్తుల్ని మంత్రముగ్ధులు చేయగల నవ్వులు కూడా ఉంటాయని సాత్విక్ నవ్వుని చూశాకే తనకర్థమైంది.*

సాత్విక్ ఆ హాస్పిటల్లో డాక్టర్‌గా రెండేళ్ళ నుంచి పని చేస్తున్నాడు. యం.డి పాసైనాడు. అంటే తనకంటే నాలుగైదేళ్ళు పెద్దవాడై ఉంటాడు. కానీ అలా కన్పించడు. మెడిసన్లో ఫైనలియర్ స్టూడెంట్‌లా ఉంటాడు. బేబీ ఫేస్.. అతన్ని చూసిన ప్రతిసారీ తన గుండె లయ తప్పుతుంది. 'హాయ్ మై బేబి' అంటూ ఒడి చేర్చి లాలించాలనిపిస్తుంది. డ్యూటీ ముగించుకుని హాస్టల్‌కెళ్తే మళ్ళా ఉదయం ఎప్పుడౌతుందో ఎప్పుడు ముద్దొచ్చే సాత్విక్ మొహాన్ని చూస్తానో అన్న ఆరాటం తనకు.

'యస్.. ఐ యాం ఇన్ లవ్ విత్ డాక్టర్ సాత్విక్' అనుకోగానే ఆమె పెదవులమీద సిగ్గుతో కూడిన చిర్నవ్వు కదలాడింది.

హాస్టల్‌కెళ్ళే దారికి ఇరువైపులా ఉన్న ట్రిమ్ చేసిన క్రోటన్ మొక్కలు గాలికి సుతారంగా కదుల్తూ తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నాయి. వాటి వెనక ఇరువైపులా ఉన్న విశాలమైన స్థలంలో రకరకాల చెట్లు హాస్టల్‌ని పరిరక్షిస్తున్న సైనికుల్లా నిలబడి ఉన్నాయి. వాచ్‌లో సమయం

చూసుకుంది. ఏడున్నర.. ఆకలనిపిస్తోంది. రూంకెళ్ళి ఫ్రెషప్ అయ్యాక నేరుగా మెస్ కెళ్ళాలనుకుంటూ చెట్ల వెనక ఏదో కదలినట్టని పిస్తే తల తిప్పి చూసింది. దారిని దేదీప్యమానం చేస్తున్న లైట్ల కాంతి చెట్ల దగ్గర మాత్రం పల్చగా ఉండటం వల్ల అక్కడ స్పష్టంగా ఏదీ కన్పించడం లేదు.

విష్వాని మొబైల్ ఫోన్లో ఫ్లాష్‌లైట్‌ని ఆన్ చేసి చెట్ల వైపు చూసింది. చెట్లు తప్ప అనుమాన పడాల్సిందేమీ కన్పించలేదు. అదేమై ఉంటుంది? తనేమైనా భ్రమ పడిందా? లేదు. చెట్టు చాటున ఏదో కదిలింది. అది భ్రమ కాదు. అక్కడ లైట్ వెల్తురు సరిగ్గా పడకున్నా తన కళ్ళకు మాత్రం ఏదో కన్పించింది. నీడలా.. తను సరిగ్గా చూపు నిలిపేలోపలే అది చెట్టు చాటుకు తప్పుకుంది.

ఏదైనా జంతువా? హాస్టల్ లోపలికి కుక్కల్ని కూడా రానివ్వరే.. ఇంకేదో జంతువు లోపలికి ప్రవేశించే అవకాశం ఏముంది? ఒకవేళ ఏదైనా కుక్క మెయిన్ గేట్ వాచ్‌మెన్ కళ్ళు కప్పి లోపలికి వచ్చి ఉండొచ్చనుకున్నా, తను చూడగానే చెట్టు చాటుకి తప్పుకోవాల్సిన అవ సరం దానికేముంది? పక్షులా.. అవకాశమే లేదు. పక్షులు చెట్లమీద ఉంటాయి కానీ చెట్ల కింద తారట్లాడవుగా..

ఎవడైనా తనని ఫాలో అవుతున్నాడా? చెట్ల చాటునుంచి తనని గమనిస్తున్నాడా? ఆ ఆలో చన రాగానే ఆమెకు భయమేసింది. తీరిక సమ యాల్లో యూట్యూబ్‌లో చూసిన క్రైం పెట్రోల్ ఎపిసోడ్స్ అన్నీ గుర్తొచ్చి కంపించిపోయింది. తనకు హాని చేయాలని ఎవరికుంటుంది? ఎందుకుంటుంది? తను ఎవ్వరికీ హాని చేయ లేదే.. ఎవర్నీ బాధ పెట్టలేదే.. ఎవరికీ నష్టం కలిగేలా ప్రవర్తించలేదే..

ఎవరైనా జులాయి వెధవనా.. ప్రేమిస్తు న్నాడా.. అందుకు వెంట పడ్తున్నాడా? సైకో కూడా కావొచ్చుగా.. సైకోనా లేక సైకో కిల్లరా..

ఆమె తనకు ఎడం వైపున్న చెట్ల వైపు చూస్తూ వడివడిగా నడవసాగింది. కానీ ధ్యాసంతా చెట్ల వెనక మళ్ళా ఏదైనా కదలిక కన్పిస్తుందేమోనన్న దానిమీదే ఉంది. మళ్ళా ఓ చెట్టు వెనక ఏదో కదలినట్టు కన్పించింది. ఈ సారి తను స్పష్టంగా చూసింది. చెట్టు చాటునుంచి ఎవరో తొంగి చూసి మళ్ళా చెట్టు వెనక దాక్కున్నాడు. మనిషే.. తల మాత్రమే కన్పించింది. ఆడో మగో అర్థం కాలేదు.

ఇప్పుడు ఏ చెట్టు చాటున కదలిక కన్పిం చిందో తనకు తెలుసు కాబట్టి మొబైల్ ఫోన్లో ఫ్లాష్‌లైట్ ఆన్ చేసి ఆ చెట్టువైపుకి ఫోకస్ చేసింది. వేపచెట్టు.. దాని బోదె తప్ప ఎవ్వరూ కన్పించలేదు. క్రోటన్ మొక్కల్ని దాటుకుని వెళ్ళి, ఆ చెట్టు వెనుక ఎవరున్నారో చూడాలని ఓ క్షణం అన్పించింది. కానీ వెంటనే భయమే

## రచయిత్రి పరిచయం

కంప్యూటర్ సైన్స్‌లో *M. Tech* చేశాను. నా భర్త *DRDO*లో టెక్నికల్ ఆఫీసర్‌గా పని చేస్తున్నారు.. మాకో బాబు.. నాకు కాలేజీ రోజులనుంచి డిటెక్టివ్ సాహిత్యమంటే ఇష్టం.. ముఖ్యంగా జేమ్స్ హాడ్లీ చేస్ నవలల్ని చాలా ఇష్టపడతాను.. ఇప్పటి వరకు కొన్ని కథలు, వ్యాసాలు రాశాను. నవల రాయడం ఇదే ప్రథమం.. సహరి మాసపత్రికలో ప్రచురణకు స్వీకరించి ప్రోత్సాహం అందించిన పత్రిక సంపా దకులకు ధన్యవాదాలు.

–అయేషా
email. ayesha. sulthana19@gmail.com

సింది. వాడెవడో సైకోఐతే.. వాడి చేతిలో కత్తి ఉంటే..

విష్వాని ఫ్లాష్‌లైట్ చెట్టు వైపుకే ఫోకస్ చేసి, అక్కడే నిలబడి చూడసాగింది. మెల్లగా ఎవరిదో తల బైటికొస్తూ కన్పించింది. ఆమె వూపిరి బిగ బట్టి చూడసాగింది. మొదట జుట్టు.. తర్వాత నుదురు.. తర్వాత కళ్ళు.. తల మొత్తం.. విష్వాని పెద్దగా కేకలు పెడ్తూ, హాస్టల్ బిల్డింగ్ వైపు పరుగెత్తింది. ఆమె కేకలు విని వాచ్‌మన్ పరి గెత్తుకుంటూ వచ్చి "ఏమైంది మేడం?" అని అడిగాడు. ఆమె సమాధానం చెప్పడానికి నోరు తెరిచింది కానీ ఎంత ప్రయత్నించినా మాట పెగల్లేదు. ఈ లోపల ఆమె కేకలు విన్న కొంత మంది అమ్మాయిలు కూడా బైటికొచ్చారు. వాళ్ళలో రూమ్మేట్ భవ్య కూడా ఉంది.

"ఏమైందే.. దెయ్యాన్ని చూసినట్టు ఎందు కలా అరిచావు?" విష్వాని వీపు చుట్టూ చేయి వేస్తూ అడిగింది భవ్య.

విష్వాని కళ్ళలో నగ్నంగా నర్తిసూ భయం.. చెట్ల వైపు చూస్తూ "ద్దె.. ద్దె.." అంది.

"ద్దె.. ద్దె.. దెద్దె ఏమిటే..అర్థమయ్యేలా చెప్పు.. దేన్నయినా చూసి భయపడ్డావా?"

విష్వాని వేప చెట్టు వైపు చూపించింది.

"ఆ చెట్టు దగ్గర ఏం చూశావు? భయపడకు మేమందరం ఉన్నాంగా . ఏం చూశావో చెప్పు?" అంది భవ్య.

అప్పటికి విష్వాని తన్ను తాను సంభాళించు కుంటూ "అక్కడ చెట్టు చాటున ఎవరో ఉన్నారు" అంది.

"ఎవరున్నారో చూద్దాం పద" ఆమె చేయి పట్టుకుంటూ అంది భవ్య.

"నేను రాను" తన చేతిని ఆమె చేతినుంచి బలంగా విడిపించుకుంటూ అంది విష్వాని.

"సరే. నువ్విక్కడే ఉండు. మేము చూసొస్తాం" అంటూ భవ్య వాచ్‌మెన్‌తో పాటు ఇద్దరు ధైర్య వంతులైన అమ్మాయిల్ని తీసుకుని వేపచెట్టు దగ్గరకెళ్ళింది. వాచ్‌మెన్ చేతిలో టార్చిలైట్ ఉంది. అమ్మాయిలు తమ మొబైల్ ఫోన్లలో ఫ్లాష్ లైట్ ఆన్ చేసి, వేపచెట్టు చుట్టూ తిరిగి చూశారు. ఎవరూ కన్పించలేదు. ఆ పరిసరాల్ని కూడా గాలించారు. ఎవ్వరూ లేరు.

తిరిగొచ్చి విష్వాని వీపు మీద మెల్లగా తడ్తూ "అక్కడెవరూ లేరు. చెట్ల నీడల్లో కదలికలు చూసి ఎవరో ఉన్నారనుకుని భ్రమపడి ఉంటావు. అనవసరంగా భయపడి, మమ్మల్నందర్నీ కంగారు పెట్టావు కదా. పద రూంకెళ్దాం" అంది భవ్య.

విష్వాని నిద్రలో నడిచినట్టు భవ్య వెనకే నడిచింది. రూంలోకెళ్ళాక భవ్య వాటర్ జగ్ లోంచి గాజుగ్లాసులోకి నీళ్ళు వొంపి ఆమె చేతి కిస్తూ "మొదట ఈ మంచి నీళ్ళు తాగి, కొద్దిసేపు ప్రశాంతంగా కూచో. అన్నీ సర్దుకుంటాయి" అంది.

విష్వాని గ్లాస్ ఎత్తి గటగటా నీళ్ళు తాగే సింది. భయంతో ఆర్చుకుపోయిన గొంతుకి చల్లటి నీటి స్పర్శ అమృతధారలా అన్పించింది. రక్తం యింకిపోయినట్టు పాలిపోయిన మొహం లోకి కొద్దిగా మెరుపొచ్చింది. భవ్య చేతికి గ్లాస్ తిరిగిస్తూ "థ్యాంక్స్" అంది.

"మన మధ్య థ్యాంక్స్‌లు ఎందుకు లేవే? యింతకూ అక్కడ ఏం చూశావు? యిందాక అడిగినప్పుడు దెద్దె అన్నావు తప్ప నోరు పెగ ల్లేదుగా. అంటే దెయ్యమా? కొంపదీసి నిజం


అమర్

గానే దెయ్యాన్ని చూశావా ఏమిటి" అంటూ నవ్వింది.

"ఔను. దెయ్యాన్నే చూశాను" భవ్య కళ్ళలోకి సూటిగా చూస్తూ అంది.

"జోకా.. నేను దెయ్యాల్ని నమ్మనని నీకు తెల్సుగా. నువ్వూ నమ్మవుగా. నిజం చెప్పు. ఆ చెట్టు దగ్గర ఎవరు కన్పించారు? ఎందుకు భయ పడ్డావు?"

"అక్కడ నేను నాంచారి మొహాన్ని చూశాను."

ఆ మాట వినగానే భవ్య చేతిలోని గ్లాస్ జారి గచ్చు నేలమీద పడి భళ్ళున పగిలి పోయింది.

"నాంచారిని చూశావా? ఏ నాంచారి?"

"ఇంకెవరనుకున్నావు? మనకు వన్ ఇయర్ జూనియర్ నాంచారి."

"నాంచారి చచ్చిపోయి అప్పుడే నాలుగేళ్ళు కావస్తోంది కదే. ఆ అమ్మాయి కన్పించడ మేమిటి? నాన్సెన్స్."

"నాంచారి తల మాత్రమే కన్పించింది."

"సర్లే.. తలొక్కటే కన్పించినా నాంచారి దేగా"

"నాంచారిదే."

"ఏదో చూసి భ్రమ పడి.. "

ఆమె మాట పూర్తి కాకముందే విష్వాని పెద్దగా అరిచింది. "భ్రమ కాదు. నిజం. హేలూ జినేషన్స్‌కి లోను కావడానికి నేనేమీ స్కిజో ఫ్రెనియా పేషంట్‌ని కాదు. మై మైండ్ అండ్ బాడీ బోత్ ఆర్ హేల్ అండ్ హెల్దీ."

"అయ్యో.. ఆవేశపడకు. నువ్వు అబద్ధం చెప్తున్నావని అనడం లేదు. నేను నిన్ను నమ్ము తున్నాను. కానీ ఆత్మలూ దెయ్యాలు అంటేనే బుల్‌షిట్ అంటూ కొట్టి పారేసే నువ్వే అలా చెప్తుంటే ఏం అనాలో అర్థం కావడం లేదే."

"నాంచారిని చూశానంటే ఎవ్వరూ నమ్మరనే అందరి ముందు ఆ అమ్మాయి పేరు ఎత్తలేదు. నిజమే. నాకు ఆత్మల మీద నమ్మకం లేదు. దయ్యాలూ పిశాచాలూ అనుకుంటూ కూచుంటే అనాటమీ క్లాసులో శవాల్ని కోయడం సాధ్యమా? మార్చురీలో శవాలకు అటాప్సీ నిర్వహిస్తుంటే ఎన్నిసార్లు చూళ్ళేదూ? కానీ ఇందాక ఆ చెట్టు వెనుక నాంచారిని నేను చూసింది మాత్రం నిజం" అంది విష్వాని.

ఆమెను ఎలా సముదాయించాలో భవ్యకు అర్థం కావడం లేదు. కేవలం విష్వాని సంతృప్తి కోసం నువ్వు చెప్పింది నమ్ముతున్నానని అంది కానీ ఆమెకు నమ్మకం లేదు. నాలుగున్నరేళ్ళ క్రితం చనిపోయిన నాంచారి బతికిరావడం అసంభవం. ఎప్పుడో చనిపోయి, మట్టిలో మట్టిగా కలిసిపోయిన వ్యక్తి రక్తమాంసాలు నింపుకుని సజీవంగా కన్పించడం కూడా అసంభవమే.

"బాగా ఆకలేస్తుందే.. నీకు వేయడం లేదా? నాంచారి గురించి తర్వాత ఆలోచించొచ్చు. మొదట భోంచేసి వద్దాం పద" అంది భవ్య.

విష్వాని అన్యమనస్కంగానే మెస్‌లోకి నడి చింది. ఆమెకు ఎంత వద్దనుకున్నా నాంచారి మొహమే గుర్తొస్తోంది. అదే పల్లెటూరి మొహం. కొబ్బరినూనె బాగా పూసి, బిర్రుగా బిగించి వేసిన జడ.. అవే అమాయకమైన వెడల్పాటి కళ్ళు.. తడిలేని పెదాలు.. అసలు తను ఎప్పట కైనా నాంచారి మొహాన్ని మర్చిపోగలుగు తుందా? నాంచారి తన రూంలో చచ్చిపడి ఉందని తెల్సిన వెంటనే ఆ అమ్మాయిని చూడ

టానికి తనెలా పరిగెట్టిందో తనకింకా గుర్తుంది. మెట్లు వేగంగా దిగుతూ రెండు సార్లు పడబోయింది. రూం మధ్యలో వెల్లకిలా పడిఉన్న నాంచారి మొహం దేన్నో చూసి భయపడినట్టు, వివర్ణమై కన్పించింది. వెనక్కి విరుచుకు పడిపోవడం వల్ల తల వెనుకభాగంలో బలమైన దెబ్బ తగిలి ప్రాణం పోయిఉంటుందని అనుకున్నారందరూ.

తనకు భయంతో జ్వరం వచ్చింది. నాలుగు రోజుల వరకు తగ్గని జ్వరం. శెలవు పెట్టి యింటికెళ్ళి వారం రోజులు గడిపొచ్చింది. ఆ తర్వాత కూడా ఎన్నిసార్లు నిద్రలోంచి పెద్దగా కేకపెడ్తూ లేచి కూచుందో.. అన్నీ పీడకలలే.. నాంచారి నాలుక ఎర్రగా పొడవుగా సాగి నోటి చివర్లో రెండు తెల్లటి కోరలు మొలుచుకొచ్చి.. పదునైన గోళ్ళతో తన గుండెను చీలుస్తున్నట్టు కల.. తను ప్రాణభయంతో పారిపోతుంటే గాల్లోంచి ఎగురుకుంటూ వచ్చి మెడను కొరికేస్తున్నట్టు కల. దాదాపు ఏడాది వరకూ నరకాన్ని అనుభవించింది. మళ్ళా కొత్త అడ్మిషన్లు జరిగి, ఫస్టియర్ బ్యాచ్ హాస్టల్లో జాయిన్ అయ్యాక మెల్లగా ఆ భయాల నుంచి బైటపడింది. కానీ మళ్ళా ఇన్నేళ్ళకు అదే భయం పునరావృతమౌతోంది.

ఈ విషయాన్ని తన స్నేహితురాళ్ళు సౌజన్య, ఉనీషాఖాన్‌లకు వెంటనే చెప్పాలనిపించింది. వాళ్ళిద్దరూ మెడిసన్లో ఆమె క్లాస్‌మేట్స్.. హాస్టల్లో రూమ్మేట్స్ కూడా.. ఇంటర్న్‌షిప్‌లో చేరాక సౌజన్య హాస్టల్‌ని వదిలేసి యింటికెళ్ళిపోయింది. వాళ్ళ యిల్లు కూకట్‌పల్లిలో ఉంది. అక్కడినుంచి రోజూ స్కూటర్ మీద హాస్పిటల్‌కి వస్తూ ఉంటుంది. ఉనీషాకి ఫైనలియర్లో వాళ్ళమ్మా నాన్న డాక్టర్ సిద్దిఖీతో నిఖా జరిపించారు. సిద్దిఖీ డెంటల్ సర్జన్. అశోక్ నగర్లో క్లినిక్ ఉంది.

మొదట సౌజన్యకి ఫోన్ చేసింది. "హలో సౌజీ.. నీకో ముఖ్యమైన విషయం చెప్పాలి" అంది.

"ముఖ్యమైవ విషయమా? ఏంటే అది? డాక్టర్ సాత్వికి నీతో ఐ లవ్ యూ అని చెప్పాడా ఏమిటే" అంది సౌజన్య నవ్వుతూ.

"నా బొంద.. నవ్వులాట కాదే.. చాలా సీరియస్ విషయం."

"అమ్మో.. సీరియస్ విషయమా.. ఐతే

తనకు
భయంతో జ్వరం వచ్చింది.
నాలుగు రోజుల వరకు తగ్గని
జ్వరం. శెలవు పెట్టి యింటికెళ్ళి
వారం రోజులు గడిపొచ్చింది. ఆ
తర్వాత కూడా ఎన్నిసార్లు
నిద్రలోంచి పెద్దగా కేకపెడ్తూ
లేచి కూచుందో.. అన్నీ
పీడకలలే.

నవ్వకుండా మొహం సీరియస్‌గా పెట్టాన్లేవే.. ఇప్పుడు చెప్పు"

"నేను చెప్పబోయేది వింటే నువ్వు నవ్వాలని ఎంత ప్రయత్నించినా నవ్వలేవు"

"నవ్వకుండా ఉండలేనే.. అది నా బలం, బలహీనత కూడా. ఐనా ఏంటో చెప్పు."

"ఈ రోజు హాస్టల్‌కి తిరిగొస్తున్నప్పుడు నాకు నాంచారి కన్పించింది."

"ఏ నాంచారి?"

"నాలుగున్నరేళ్ళ క్రితం హాస్టల్ రూంలో వెల్లకిలా పడిపోయి చనిపోయిన నాంచారి."

సౌజన్యకు కొన్ని క్షణాల వరకు నోరు పెగల్లేదు. భయంతో కళ్ళు పెద్దవయ్యాయి. బలవంతంగా తన్ను తాను సంబాళించుకుంటూ "అదెలా సాధ్యం? నేను నమ్మను" అంది.

"నువ్వు నమ్మితే నమ్ము లేకపోతే లేదు. అది నీ ఇష్టం. కానీ నాంచారి నా కళ్ళకు కన్పించడం మాత్రం వాస్తవం. నేను భ్రమ పడలేదు. ఆ మొహాన్ని ఫ్లాష్‌లైట్ కాంతిలో స్పష్టంగా చూశాను. నాంచారే. హాస్టల్లో చేరడానికి వచ్చినపుడు ఎలా ఉందో అచ్చం అలానే ఉంది."

సౌజన్య వేగంగా ఆలోచిస్తోంది. విష్వాని మనస్తత్వం తనకు బాగా తెలుసు. సరదాగా ఆటపట్టించే మనిషి కాదు. ఫ్రెండ్స్‌తో ప్రాంక్స్ అస్సలిష్టం ఉండదు. ప్రతి చిన్న విషయం గురించి సీరియస్‌గా ఆలోచించే అమ్మాయి. తను నిజమే చెప్తోందన్న నమ్మకం. కానీ అదెలా సాధ్యం? నాలుగున్నరేళ్ళ క్రితం చనిపోయిన అమ్మాయి బతికెలా వస్తుంది? అది నాంచారి కాకపోతే, అలా జరగడానికి ఏమేం అవకాశాలున్నాయి అని అలోచించింది.

"నాంచారికి ట్విన్ సిస్టర్ ఉందేమో.. ఆ అమ్మాయిని చూసి నాంచారి అని అనుకున్నావేమో" అంది.

"నాంచారి తన ఫ్యామిలీ గురించి చెప్పిన విషయాలు మర్చిపోయావా? ఆమెకో తమ్ముడున్నాడు. అక్కలు చెల్లెళ్ళు ఎవరూ లేరని చెప్పిందిగా."

"ఆమె పోలికల్తో ఉన్న కజిన్ కావొచ్చుగా."

"పోలికలుండొచ్చు గానీ అచ్చుగుద్దినట్టు అలానే ఉండటం అసంభవం. ఒకవేళ అలా ఉన్నా, చీకట్లో చెట్టుచాటున నిలబడి నాక్కనిపించాల్సిన అవసరం దానికేం ఉంటుంది? హాస్టల్ అమ్మాయిలు ఎంత వెదికినా ఎందుకు కన్పించలేదు? ఐదు నిమిషాలు కూడా గడవకముందే హాస్టల్ క్యాంపస్ నుంచి ఎలా మాయం కాగలుగుతుంది?"

"అంటే నీ ఉద్దేశం ఏమిటి? నాంచారి దెయ్యమై వచ్చిందంటావా?"

"అలా అనడానికి నేను చదివిన చదువు అడ్డుపడ్తోంది. కానీ జరిగింది తల్చుకుంటే అది హేతువుకు అందడం లేదు."

"ఈ విషయం ఉనీషాకి చెప్పావా?"

"లేదే.. మొదట నీకే ఫోన్ చేశాను."

"దానిక్కూడా చెప్పడం అవసరం కదా. దానికి కాల్ చేసి కాన్ఫరెన్స్‌లో పెట్టు" అంది సౌజన్య.

ముగ్గురూ కాన్ఫరెన్స్ కాల్‌లో అరగంటకు పైగా మాట్లాడుకున్నారు. ఎంతసేపు మాట్లాడుకున్నా నాంచారి కన్పించడం ఎలా సంభవం అనే విషయం ఎవరికీ అంతుబట్టడం లేదు. "రేపు హాస్పిటల్లో కలుసుకున్నప్పుడు మళ్ళా ఈ విషయం గురించి ఆలోచిద్దాం" అంది ఉనీషా.

విష్వానికి రాత్రి పదకొండు దాటినా నిద్ర పట్టలేదు.

నాంచారి ఎంత అమాయకంగా ఉండేదో.. శుద్ధ పల్లెటూరి మొద్దు.. ఆ అమ్మాయిని క్యాంపస్‌లో మొదటి సారి చూసినప్పుడే 'ఈ జిడ్డుగారే మొహానికి మెడిసన్లో సీటెలా వచ్చిందే' అంది సౌజన్య.

గజల్

# తననవ్వుల సంద్రమునే...

- మాధవరావు కోరుప్రోలు
9866995085





గుండెచాటు అశ్రువొకటి..కావ్యముగా మారినది..!
మౌననదీ ప్రవాహాన్ని..శిల్పముగా మలచినది..!

తానెవరో ప్రేయసియై..ఊరించుట వింతయే..
ఈ తనువును అందమైన..సత్రముగా చూపినది..!

చీకటిలో వెతుకులాట..మానదాయె నా మనసు..
అలంకార శాస్త్రము తను..దీపముగా ఇచ్చినది..!

వర్ణనలకు సరితూగే..పదములేల దొరుకునో..
కన్నులెదుటి కల తానై..పద్యముగా పొంగినది..!

చెలిమికి ఒక ప్రతిరూపం..తన చూపుల వానయే..
జాలువారు వెన్నెలనే..గీతముగా మార్చినది..!

పోటీపడు అక్షరాల..దిగులుతీర్చు చెలితాను..
తననవ్వుల సంద్రమునే..శాంతముగా తెల్పినది..!

ఆపదలో ఆదుకునే..చెలితలపే శ్వాసయే..
మరిమాధవ తత్వమునే..అద్దముగా నిలిపినది..!

'ఎన్నారై కోటాలో కొనుక్కున్న బాపతేమోనే' అంది తను.

'నో ఛాన్స్.. దాని బట్టలు చూశావా ఎంత సాధారణంగా కన్పిస్తున్నాయో.. క్యాష్ పార్టీ కాదు. మెరిట్ మీదే సీట్ తెచ్చుకుని ఉంటుంది' అంది ఉనీషా.

ముగ్గురూ ఫస్ట్ యియర్ నుంచి ఒకటే జట్టు. క్లాస్‌లోని మిగతా స్టూడెంట్స్ వాళ్ళని త్రీ మస్కెటీర్స్ అని పిలిచేవాళ్ళు. వాళ్ళు కాలేజీలో చేరిన కొత్తలో సీనియర్లు ర్యాగింగ్ పేరుతో బాగా హింస పెట్టారు. హాస్టల్లోని సీనియర్ అమ్మాయిలు రాత్రి పన్నెండు, ఒంటిగంట వరకు తమ ముగ్గుర్ని దారుణంగా ర్యాగ్ చేస్తూ రాక్షసానందం పొందేవారు. అబ్బాయిలకన్నా అమ్మాయిలే ఘోరంగా బాధపెట్టేవారు. ముగ్గురూ తమ లోపల ఎంతటి కసిని పెంచుకున్నారో..

'ఒక్క యేడాది ఆగితేచాలు. మనం సీనియర్స్ అవుతాం కదా. ఫ్రెషర్స్‌తో ఎలా చెడుగుడు ఆడతానో చూడు. నా ర్యాగింగ్‌కి దిమ్మ తిరిగిపోవాల' అనేది సౌజన్య.

'నాకూ చాలా కసిగా ఉందే. వీళ్ళు మనల్ని పెట్టిన హింసకు రెండింతల హింస మన జూనియర్స్‌ని పెట్టకపోతే నాకు మనశ్శాంతిగా ఉండదు' అనేది ఉనీషా.

Puzzle-1

## పదో అంతస్థు ఆసామి

ఒక వ్యక్తి ఒక బహుళ అంతస్థుల భవనంలో పదవ అంతస్థులో నివసిస్తూ ఉంటాడు. అతను రోజూ పాల పేకట్ తేవడానికి కిందికి వెళ్ళేటప్పుడు లిఫ్ట్‌లో వెళ్తాడు. పాల పేకట్ తీసుకుని తన ఫ్లాట్‌కి వెళ్ళేటప్పుడూ మాత్రం 7వ అంతస్థు వరకు లిఫ్ట్‌లో వెళ్ళి, అక్కడ నుంచి మెట్ల మీదుగా 10 వ అంతస్థుకి వెళ్తాడు. ఎందుచేత??

Answer Page no. 55

'మన ముగ్గుర్ని కలిపి కదా ఏడ్పించారు. మనం ఓ జట్టుగా కలిసి జూనియర్స్‌ని ర్యాగ్ చేద్దాం. మనల్ని చూస్తే చాలు జూనియర్ అమ్మాయిలు వణికిపోవాల. త్రీ మస్కెటీర్స్ కాదు. త్రీ మాన్‌స్టర్స్ అన్పించుకోవాల' అంది తను.

పస్టియర్ పూర్తయి సెకండ్ ఇయర్ వచ్చినప్పటినుంచి ఆకలిగొన్న తోడేళ్ళు అమాయకమైన గొర్రె పిల్లల కోసం ఎదురు చూసినట్టు ఫ్రెషర్స్ కోసం ఎదురుచూశారు.

ఆ రోజు రానే వచ్చింది. నాంచారి బెదురు కళ్ళను చూడగానే 'ఇదేనే మనం తినబోయే మొదటి గొర్రెపిల్ల' అంది సౌజన్య నవ్వుతూ.

'పిలవ్వే దాన్ని. నాకూ బాగా ఆకలిగా ఉంది' తను ఉత్సాహంగా అంది.

సౌజన్య పెద్దగా 'ఏయ్ ఇటురా' అని పిల్చింది.

తలొంచుకుని నేల చూపులు చూస్తూ నడుస్తున్న నాంచారి తల తిప్పి చూళ్ళేదు.

'ఏయ్ నిన్నే....' సౌజన్య చప్పట్లు కొడ్తూ పిలిచింది. నాంచారి తల యెత్తి చూడటం ఆలస్యం సౌజన్య తిట్ల దండకం అందుకుంది. 'సీనియర్లు పిలిచిన వెంటనే రావాలని తెలియదా? పొగరా? రా.. దగ్గరకు రా.. ఈ రోజు నీ సంగతేమిటో కనుక్కోవాల్సిందే.. ఏంటే నీ పేరు?' అంది సౌజన్య.

నాంచారి అమాయకమైన కళ్ళు భయంతో విప్పారాయి. అడుగులో అడుగేసుకుంటూ వచ్చి సౌజన్య ముందు నిలబడి 'ఏంటండీ' అంది.

'ఏంటండీ ఏమిటే.. సీనియర్లను ఇలానేనా పిలిచేది? గౌరవం ఇవ్వాలని తెలియదా?' కోపంతో కళ్ళెర్రచేస్తూ అంది ఉనీషా.

'అండీ అన్నాను కదండీ' మరింత బెదిరి పోతూ అంది నాంచారి.

'అండీ ఏమిటే కుండీలా? మేడం గారూ అని పిలవాలని ఎవరూ చెప్పలేదా? ఇదే నీకు లాస్ట్ అండ్ ఫైనల్ వార్నింగ్. మళ్ళా అండీ గిండీ అని పిలిచావా చెంప ఛెళ్ళుమంటుంది' కుడి అరచేతిని ఆమె చెంప మీద తాకిస్తూ అంది తను.

'సారీ మేడం గారూ. ఇలా పిలవాలని నాకు తెలియదు' నాంచారి సౌజన్య వైపు చూస్తూ చెప్పింది.

'సరే.. మొదటి తప్పు కాబట్టి ఎక్స్‌క్యూజ్ చేశాం. నీ పేరేంటి?' అంది సౌజన్య.

'నా పేరు నాంచారమ్మ మేడం గారూ' అంది.

'ఏంటీ మళ్ళా చెప్పు..' ఎగతాళిగా నవ్వుతూ అంది తను.

'నాంచారమ్మ'

'దీని పేరు నాంచారమ్మంటనే. ఇంకా నయం.. పోలేరమ్మ ఎంకాయమ్మ అని పెట్టుకోలేదు. ఏ కాలంలో ఉన్నావు పాపా. ఇక్ష్వాకుల కాలంలోనా.. ఇంతకూ ఏ వూరు మీది ?' పెద్దగా నవ్వుతూ అంది తను.

'చెర్లోపల్లి గ్రామం.'

'చెర్లోపల్లినా.. మన భూగోళం పైన అదెక్కడుంది పాపా?'అంది ఉనీషా.

'ఉంది మేడంగారూ. మా వూరు అనంతపురం జిల్లాలో ఉంది. పుట్లూరు మండలం'

'హమ్మయ్య.. బతికించావు. చెర్లోపల్లి అంటే చెరువులో ఉంటుందనుకున్నా. ఇంతకూ యంసెట్లో ఎన్నో ర్యాంక్ వచ్చింది?' ఉనీషా ప్రశ్నించింది.

'నూట నలభై రెండు మేడం గారూ'

'ఔనా..' అంటూ ఉనీషా తన వైపు, సౌజన్య వైపు చూస్తూ 'మొహం జిడ్డుగా ఉన్నా మెదడు చురుగ్గా ఉన్నట్టుందే ఈ పల్లెటూరి పోరికి' అంది. మళ్ళా నాంచారి వైపు తిరిగి 'మీ నాన్న ఏం పని చేస్తాడు?' అని అడిగింది.

'మా నాన్న వ్యవసాయం చేస్తాడు మేడం గారూ. మాకు రెండెకరాల పొలం ఉంది. రెండెద్దులు కూడా ఉన్నాయి. కాడెద్దులు..'

'ఎద్దులున్నాయి సరే.. మరి ఆవుల్లేవా?' సౌజన్య అదోలా వంకరగా నవ్వుతూ అంది.

'లేవు మేడం గారు.'

'మీ ఇంట్లో ఓ ఆవుంది. మాకు తెలుసు. నువ్వు అబద్ధం చెప్తున్నావు' అంది తను.

'లేదు మేడం గారూ. సత్తె ప్రమాణంగా లేవు' అంది నాంచారి.

'నువ్వున్నావుగా' అంది సౌజన్య. ఉనీషా పెద్దగా నవ్వింది.

'యిది ఆవు కాదులేవే.. పిల్లావు' అంది తను.

అదే సమయంలో కాలేజీలోకి వెళ్తున్న కార్తీక్ వాళ్ళను చూసి దగ్గరకొచ్చాడు. అతను ఫైనలియర్ స్టూడెంట్, యాంటీ ర్యాగింగ్ టీం మెంబర్.

తమ ముగ్గురి వైపు చూస్తూ 'ఏంటీ ర్యాగ్ చేస్తున్నారా? ర్యాగింగ్ నిషిద్ధమని తెలియదా?' అన్నాడు.

'లేదు సర్. జస్ట్ పరిచయం చేసుకుంటున్నాం' అంది తను.

అతను నాంచారి వైపు తిరిగి 'వీళ్ళు చెప్పేది నిజమేనా? ర్యాగ్ చేయడం లేదుగా. ఒకవేళ ర్యాగింగ్‌కి పాల్పడితే నాకు కంప్లెయింట్ ఇవ్వు. నా పేరు కార్తీక్. ఫైనలియర్' అన్నాడతను.

'వీళ్ళు చెప్పింది నిజమే సార్, ర్యాగ్ చేయడం లేదు' అంది నాంచారి.

అతను కనుమరుగయ్యేవరకు గమ్మునున్నాక సౌజన్య అంది. 'గుడ్.. అలా బుద్ధిగా ఉండు. మా పైన కంప్లయింట్ చేశావా, ఇక నీకు నరకం ఎలా ఉంటుందో రుచి చూపిస్తాం. జాగ్రత్త. ఇంతకూ హాస్టల్లో చేరావా?'

'ఈ రోజుదయమే చేరాను మేడం గారూ..'

'రూం నెంబరు చెప్పు' అంది ఉనీషా.

'బి బ్లాక్ రూం నెంబర్ ట్వెంటీ ఫోర్ మేడం గారూ'

'సరే.. రాత్రికి మెస్‌లో డిన్నర్ చేశాక మా



రూంకి రా. నీతో పనుంది. యింకెళ్ళు' అంది సౌజన్య.

'మీ రూం నెంబర్ చెప్పలేదు మేడం గారూ' అంది నాంచారి.

'కనుక్కో.. ఆ మాత్రం కనుక్కోలేవా? నా పేరు సౌజన్య.. సరిగ్గా తొమ్మిదింటికి మా రూంలో ఉండాలి సరేనా.. వెళ్ళిక' అంది సౌజన్య.

నాంచారి తల వొంచుకుని వెళ్ళిపోయింది. ఆ రాత్రి ఒంటిగంట వరకు ముగ్గురూ రకరకాల ఫీట్స్ చేయించి పైశాచికానందాన్ని పొందారు. నాంచారి ఏడుస్తుంటే సౌజన్య 'అబ్బ.. దాన్నలా ఏడిపిస్తుంటే విస్కీ తాగినంత మత్తుగా ఉందే' అంది.

'నాకైతే నిద్ర పోకుండా తెల్లారేవరకు ఈ పాపతో ఇలా రకరకాల విన్యాసాలు చేయించాలని ఉందే. భలే కిక్ వస్తోంది' అంది తను.

'మజా అంతా ఒకే రోజు అనుభవిస్తే ఏం బావుంటుందే.. కొద్ది కొద్దిగా ఎంజాయ్ చేద్దాం' అంటూ ఉనీషా నాంచారి వైపు తిరిగి 'మళ్ళా రేపు రాత్రి తొమ్మిదింటికల్లా వచ్చేయి. ఆడుకోవాల్సిన ఆటలు చాలా మిగిలిపోయాయి. సరేనా. ఇక్కడేం జరిగిందో ఎవరికైనా చెప్పావో అటాప్సీ బల్లమీద శవమైపోతావు జాగ్రత్త' అంటూ హెచ్చరించింది.

హాస్టల్లో చేరిన రెండు వారాలకే నాంచారి నిజంగానే శవమై పోయి, అటాప్సీ బల్ల మీదికి చేరిపోతుందని తను కానీ తన స్నేహితురాళ్ళిద్దరూ కానీ వూహించలేదు.

✦ ✦ ✦

నాంచారీ మొహం కన్పించిన షాక్ నుంచి తేరుకోడానికి విష్వానీకి వారం రోజులు పట్టింది.

ఆ రోజు హాస్పిటల్లో సాయంత్రం ఆరు వరకు వూపిరాడనంత పని ఉండింది. ఆ తర్వాత ఓ అరగంట విశ్రాంతి దొరికింది.

"ఈ రోజు బాగా హెక్టిక్‌గా ఉండింది కదా. బాగా అలసిపోయినట్టు కన్పిస్తున్నారు" తన ఛాంబర్ వైపుకు వెళ్ళబోతూ డాక్టర్ సాత్విక్ పలకరించాడు.

అతని పలకరింపు ఆమెకు పన్నీటి జల్లులా చల్లగా హాయిగా అన్పించింది. "యస్ డాక్టర్.. మోడర్న్ లైఫ్ స్టైల్తో పాటు రోగాలు కూడా పెరుగుతున్నట్టున్నాయి. ఈ రోజు ఎంతమంది పేషంట్లను చూడాల్సి వచ్చిందో.. తలనొప్పి కూడా వచ్చేసింది" అంది.

"వేడి వేడి కాఫీ తాగుదామా.. రిలాక్సింగా ఉంటుంది కదా" అన్నాడు.

అందరాని స్వర్గమేదో అందేంత దూరంలో ఉన్నట్టనిపించిందామెకు. "ష్యూర్ డాక్టర్. క్యాంటీన్‌కెళ్దామా?" అంది.

"క్యాంటీన్‌కెందుకు? నా రూంకే తెప్పిస్తాను. ప్లీజ్ కం" అన్నాడతను.

ఆమెకెందుకో తన మనసులో ఇన్నాళ్ళూ దాచుకుంటూ వస్తోన్న ప్రేమ భావనని అతనికి తెలియచేయడానికి దొరికిన అపురూపమైన

అవకాశం అది అన్పించింది.

ఉత్సాహంగా అతనితో పాటే నడుస్తూ మన సులో ఒకటి రెండు మూడు అంటూ అడుగులు లెక్క పెట్టుకుంది. ఇరవై ఒక్క అడుగులు ఏడ డుగుల బంధం బలమైనదైతే ఇప్పుడు తనేసిన ఇరవై ఒక్క అడుగుల బంధం మూడు రెట్లు బలంగా ఉండాలి కదా అనుకుని సన్నగా నవ్వుకుంది.

డాక్టర్ సాత్విక్ తన కుర్చీలో కూచుంటూ "ఏంటీ మీలో మీరే నవ్వుకుంటున్నారు? నాకు చెప్తే నేను కూడా సంతోషపడ్తాను కదా" అన్నాడు.

''పెళ్ళిళ్ళలో కొంగులు ముడివేసి ఏడడు గులు నడిపిస్తారు కదా. ఏడడుగులే ఎందుకు? ఇరవై ఒక్క అడుగులు నడిపించొచ్చుగా అన్పించి నా ఆలోచనకు నాకే నవ్వొచ్చింది" అంది.


"ఏడడుగులు నడవడాన్ని సప్తపది అంటారు. కొంగులకు వేసే ముడిని బ్రహ్మ ముడి అంటారు. మన హిందూ పెళ్ళిళ్ళలో జరిపే ప్రతి తంతుకి ఎంతో ప్రాధాన్యత ఉంటుంది తెలుసా? సప్తపదిలో నడిచే ఒక్కో అడుక్కీ ఒక్కో అర్థ ముంటుంది. మొదటి అడుగు 'ఏకం ఇషే విష్ణుః త్వా అన్వేతు' అంటే అర్థం ఆ విష్ణువు మనిద్దరినీ ఒకటిగా చేయుగాక. రెండో అడుగు 'ద్వే వూర్జే విష్ణుః త్వా అన్వేతు' అంటే అర్థం ఇద్దరికీ శక్తి లభించేలా చేయుగాక, మూడో అడుగు.."

విష్వాని మధ్యలో అడ్డుతగుల్తూ "ప్లీజ్ డాక్టర్. శ్లోకాలు వద్దు. అర్థాలు చెప్పండి చాలు. ఆ శ్లోకాలు అర్థంకావు. గ్రీక్ అండ్ లాటిన్‌లా ఉంటాయి. మీరు సరైన శ్లోకం చెప్తున్నారో లేదో, శ్లోకాన్ని సరిగ్గా చదువుతున్నారో లేదో నాకు తెలియదు కదా" అంది.

"అయ్యో అలా అనకండి. నాకు శ్లోకాలు బాగా వచ్చు. ముఖ్యంగా పెళ్ళిళ్ళలో చదివే శ్లోకా లన్నింటిని కంఠతా పట్టాను. వాటి టీకా తాత్ప ర్యాలతో సహా చెప్పగలను."

"పెళ్ళికి సంబంధించిన శ్లోకాలంటే అంత ఆసక్తి దేనికో?"

"నాకు మన హిందూ పెళ్ళిళ్ళలో పాటించే




పద్ధతులంటే చాలా ఇష్టం. అప్పుడు చదివే మంత్రాలు, వాటితో ముడిపడి ఉన్న పవిత్రమైన అర్థాలంటే మరీ ఇష్టం. నా పెళ్ళి అలాగే జర గాలని కోరుకుంటాను."

"అంటే అరేంజెడ్ మ్యారేజ్ తప్ప లవ్ మ్యారేజ్‌కి అవకాశం లేదంటారు."

"అలా ఎందుకనుకుంటున్నారు? నేను పెళ్ళంటూ చేసుకుంటే ప్రేమించిన అమ్మాయినే పెళ్ళి చేసుకుంటాను. ఎటొచ్చి పెళ్ళి మాత్రం సాంప్రదాయబద్ధంగా చేసుకుంటాను."

ప్రేమించిన అమ్మాయినే పెళ్ళి చేసుకుంటానని అతననగానే విష్వాని హతాశురాలైంది. అంటే ఆల్రెడీ ప్రేమించిన అమ్మాయి ఉందనా.. అప్పుడు తన గతేమిటి? జీవితాంతం తన ఫస్ట్ లవ్‌ని తల్చుకుంటూ దుఃఖపడ్తూ బతకడమేనా..

"మాటల్లో పడి కాఫీ ఆర్డర్ చేయడమే మర్చిపోయాను. మీరేమైనా స్నాక్స్ తింటారా? నాకు ఆకలిగా ఉంది. సమోసాలు రెండు ప్లేట్లు చెప్పనా" అన్నాడు.

విష్వాని సరే అన్నట్టు తల వూపింది. సాత్విక్ క్యాంటిన్‌కి ఫోన్ చేసి చెప్పాడు.

"డాక్టర్.. మీరేమీ అనుకోనంటే ఓ మాటడగనా?" జంకుతూనే అడిగింది.

"అడగండి."

"మీరెవర్నయినా ప్రేమించారా? అభ్యంతరం లేకపోతేనే చెప్పండి."

"ప్రేమించానని చెప్పడానికి అభ్యంతరం ఏముంటుంది? ప్రేమించడం ఏమీ నేరం కాదుగా. ప్రేమించాను. పెళ్ళంటూ చేసుకుంటే ఆ అమ్మాయినే చేసుకుంటాను."

"ఎవరా అదృష్టవంతురాలు?"

"నా మొబైల్లో తన ఫోటో ఉందిలెండి. చూపించనా?" అన్నాడు.

ఈ లోపల సమోసాలు కాఫీలు వచ్చేశాయి.

"ఆకలేస్తోందన్నాగా. మొదట తినేసి, కాఫీ తాగాక అప్పుడు చూపిస్తాను" అన్నాడు.

విష్వానీలో ఉత్కంఠ.. ఎవరై ఉంటారు? పీజీలో క్లాస్మేటా? యంబిబిఎస్ చదివే రోజుల్లో అతన్తో కలిసి చదువుకున్న అమ్మాయా? అసలు డాక్టర్ వృత్తితో సంబంధం లేని అమ్మాయి కూడా అయి ఉండొచ్చుగా..

సమోసా మెల్లగా తింటూనే ఆలోచిస్తోన్న విష్వాని వైపు చూస్తూ "ఏంటీ దీర్ఘంగా ఆలోచిస్తున్నారు?" అని అడిగాడు.

"మీరు ప్రేమిస్తున్నానని చెప్పారే.. ఆ అమ్మాయి మీకెక్కడ పరిచయం?"

"ఇక్కడే.. తను ఈ హాస్పటల్లోనే పని చేస్తోంది."

"ఇక్కడా.. ఈ హాస్పిటల్లోనా.. ఎవరా అమ్మాయి?"

"సస్పెన్స్.. ఫోటో చూపించేవరకు సస్పెన్స్‌ని తట్టుకోక తప్పదు" సన్నగా నవ్వుతూ అన్నాడు.

చప్పున ఆమెకు అది తనేనేమో అన్న ఆలోచన రావడంతో సిగ్గుతో చెంపలు ఎరుపెక్కాయి. ఎన్ని సినిమాల్లో చూళ్ళేదూ.. హీరో అలా వూరించి వూరించి చివర్లో హీరోయిన్ని అద్దం ముందు నిలబెట్టి 'ఇదిగో నా ప్రేయసి' అంటాడు కదా. సాత్విక్ తన మొబైల్ ఫోన్లో చూపించబోయే ఫోటో తనదే అయి ఉంటుంది.

సాత్విక్ తనతో చాలా సరదాగా మాట్లాడతాడు. సౌజన్య, ఉనీషాలతో కూడా మాట్లాడతాడు గానీ వాళ్ళ దగ్గర కొద్దిగా గంభీరంగా, హుందాగా ప్రవర్తిస్తాడు. అది కూడా వాళ్ళు తన స్నేహితురాళ్ళు కాబట్టి మాట్లాడతాడని పిస్తుంది. అలా ఆలోచించేకొద్దీ ఆమెకు నమ్మకం కలగసాగింది.. అతను ప్రేమిస్తోంది తననే అని.. అతనంటే తన హృదయంలో ఉన్న ప్రేమనూ ఆరాధనను తనెప్పుడూ బహిర్గత పర్చలేదు. కానీ బాడీ లాంగ్వేజ్ ఉందిగా. దాన్నెవరు దాచగలరు? సాత్విక్‌కు ఎప్పుడో తెల్సిపోయి ఉంటుంది తను అతన్ని ప్రేమిస్తున్న విషయం.. తన కళ్ళు చెప్పేది వింటే చాలదా.. ప్రేమ

రహస్యం తెల్సుకోడానికి..

కాఫీ తాగడం ముగించాక సాత్విక్ ఆమె వైపు చూస్తూ "కెన్ యూ గెస్ హూ షి ఈజ్?" అన్నాడు.

నాకు తెలుసు అది నేనే అని. కానీ నా నోటితో ఎలా చెప్పను? నువ్వు చెప్తేనేగా దానికో అందం.. జీవితాంతం మధురంగా దాచుకునే జ్ఞాపకంగా మిగిలిపోవాలంటే నీ అధరాలు నా పేరుని పలకాలిగా.. పలవరించాలిగా.. అను కుంది. పైకి మాత్రం "నాకెలా తెలుస్తుంది? మీ రహస్య ప్రేమికురాలెవరో?" అంది.

"ఆమె ఈ ఫోటోలో ఉంది చూడండి" అంటూ తన మొబైల్ ఫోన్లో ఓ ఫోటోని చూపించాడు.

ఆమె గుండె లయ తప్పింది. అది రెణ్ణెల్ల క్రితం తమ హాస్టల్లో వినాయక చవితి పండుగ జరుపుకున్న రోజు తీసిన ఫోటోలా అన్పిం చింది. ఆ రోజు హాస్టల్‌కి కొంతమంది డాక్టర్లు కూడా వచ్చారు. వాళ్ళలో సాత్విక్ కూడా ఉన్నాడు. వినాయక విగ్రహానికి దగ్గరగా తనూ, సౌజన్య, ఉనీషా నిలబడి ఏదో మాట్లాడు కుంటున్న ఫోటో. తమకు తెలియకుండా సాత్విక్ ఫోటో తీసుకుని ఉంటాడు.

"నేను ప్రేమిస్తున్న అమ్మాయి వీళ్ళలో ఉంది" నవ్వుతూ అన్నాడు సాత్విక్.

విష్వాని నరాలు తెగిపోయే ఉత్కంఠకు లోన వుతోంది.. ప్లీజ్.. ఇంకా టెన్షన్ పెట్టకు. తొంద రగా చెప్పు అది నేనే అని.. నన్నిలా చిత్ర వధ చేయకు.. నేనీ సస్పెన్స్‌ని తట్టుకోలేకుండా ఉన్నాను అనుకుంది మనసులో.

వేగంగా కొట్టుకుంటున్న గుండెని చిక్కబట్టు కుంటూ "ఈ ముగ్గురిలో ఎవరు?" అని అడి గింది.

"సౌజన్య" అన్నాడతను.

అతని నోటినుంచి వెలువడిన పేరులోని ఒక్కో అక్షరం ఒక్కో బుల్లెట్‌లా మారి ఆమె గుండెల్లో దిగబడ్డాయి. గుండె రక్తపు కన్నీళ్ళను కారుస్తోంది.

"సౌజన్యకు తెలుసా?" బలహీనమైన స్వరంతో అడిగింది.

"తెలియదు. నేను చెప్తేకదా తనకు తెలి

అతని నోటినుంచి
వెలువడిన పేరులోని ఒక్కో
అక్షరం ఒక్కో బుల్లెట్‌లా మారి
ఆమె గుండెల్లో దిగబడ్డాయి.
గుండె రక్తపు కన్నీళ్ళను
కారుస్తోంది.

సేది. చెప్పాలంటే ధైర్యం చాలలేదు. రిజెక్ట్ చేస్తుందన్న భయం. అందుకేగా మీకు చెప్పాను. ప్లీజ్.. ఈ విషయంలో మీరే సాయం చేయాలి. నా ప్రేమ గురించి మీ స్నేహితురాలు సౌజన్యకు చెప్పి ఒప్పించే బాధ్యత మీదే."

గట్టు తెగిన గోదారిలా పొంగుకొస్తున్న కన్నీ ళ్ళను బలవంతంగా ఆపుకుంటూ "అలాగే డాక్టర్ గారూ" అంది.

అతను థ్యాంక్స్ అనడం ఆలస్యం, లేచి వేగంగా బైటికి నడిచింది. జారిపోతున్న కన్నీళ్ళను తుడుచుకుంటూ హాస్టల్ వైపుకు నడుస్తోంది. ఆమె మనసు బాధతో మూలుగుతోంది. ప్లీజ్.. నువ్వు చెప్పింది అబద్ధమని ఒక్కసారి చెప్పవూ.. నన్ను ఏడ్పించడానికే కదా నా పేరు బదులు సౌజన్య పేరు చెప్పావు? ఇప్పటి వరకూ ఏడ్పించింది చాలదా.. ఎన్ని కన్నీళ్ళు కార్చానో తెలుసా? నన్ను ఆట పట్టించడానికే కదూ అన్నావు?

నువ్వు ప్రేమిస్తోంది నన్నే కదూ.. నాకు తెలుసు.. మరికొద్దిసేపట్లో నీ నుంచి మెసేజ్ వస్తుందని తెలుసు.. సారీ విష్వానీ.. నిన్ను ఏడ్పించాను కదూ.. నువ్వు నా ప్రాణం.. నిన్ను బాధ పెట్టాను కదూ.. నీకు తెలియదా? నేను ప్రేమిస్తోంది నిన్నే అని. నిన్ను ఉడికించాలని సౌజన్య పేరు చెప్పాను.. సారీ.. లెంపలు వేసుకోనా.. వద్దు.. నువ్వే కొట్టు.. ముద్దుగా కొడ్తావుగా.. ఇట్లు నీ సాత్విక్ అని మెసేజ్ ఇస్తావు కదూ..

విష్వాని మనసులో రకరకాల భావాలు సుళ్ళు తిరుగుతున్నా అమెలో ఆశ మాత్రం చావలేదు. తన మొబైల్ ఫోన్‌కి సాత్విక్ నుంచి తప్పకుండా మెసేజ్ వస్తుందన్న నమ్మకం.. నడుస్తూనే, దుఃఖపడ్తూనే, చెవుల్ని రిక్కించి మొబైల్ ఫోన్లో మెసేజ్ వచ్చినప్పుడు వచ్చే శబ్దం కోసం ఎదురుచూస్తోంది.

ఆమె వూహించినట్టే ఫోన్లోంచి శబ్దం వచ్చింది. ఆమె గుండె వేగంగా కొట్టుకోసాగింది. గాఢంగా వూపిరి తీసుకుని మొబైల్ స్క్రీన్‌లోకి చూసింది. మెసేజ్ వచ్చింది సాత్విక్ నుంచి కాదు. నాంచారి నుంచి..

వణికే చేతుల్తో మెసేజ్ ఓపెన్ చేసి చదివింది. "నేనెలా చచ్చిపోయానో నాకు తెలుసు. నీకూ తెలుసు. కానీ నువ్వెలా చచ్చిపోబోతున్నావో నీకు తెలుసా? తెలియదు. నాకు తెలుసు. ఎక్కువ సమయం లేదు. చావడానికి తయారుగా ఉండు.. నాంచారి."

ఆమె మొబైల్లో నాంచారి ఫోన్ నెంబర్ ఫీడ్ అయి ఉంది ఆ అ అమ్మాయిని ఏడ్పించాలని సరదా పుట్టినపుడల్లా ఫోన్ చేసి తమ రూంకి పిలిపించుకుని, ముగ్గురూ నానా చాకిరీ చేయించుకునేవారు. కాళ్ళు పట్టించుకోవడం, బాడీ మసాజ్ చేయించుకోవడం, బట్టలుతికించుకోవడం, ఎంటర్‌టెయిన్‌మెంట్ కోసం ఆ పిల్లని కోతిలా గెంతమనడం..

అదే నంబర్ నుంచి మెసేజ్ ఎలా వచ్చిందో ఆమెకు అర్ధం కాలేదు. నాలుగున్నరేళ్ళ నుంచి వాడుకలో లేని నంబర్ అకస్మాత్తుగా ఎలా యాక్టివేట్ అయింది? ఇంతకూ ఆ మెసేజ్ ఎవరిచ్చారు? ట్రూ కాలర్‌లో సెర్చ్ చేసి చూసింది. నాంచారి అనే వచ్చింది. ఆ పేరుతో మెసేజ్ ఎలా వచ్చింది?అందులో రాసినట్టు నిజంగానే తనని చంపేస్తారా? ఎవరు వాళ్ళు? వాళ్ళకు నాంచారి ఎలా చనిపోయిందో ఎలా తెలుసు? అది తమ ముగ్గురికి మాత్రమే తెల్సిన రహస్యం కదా. నాలుగో వ్యక్తికి ఎలా తెలిసింది? ఎవరు లీక్ చేశారు?

ఆమె సాత్విక్ గురించి మర్చిపోయింది. మనసంతా ఇప్పుడు భయంతో నిండిపోయి ఉంది. నాలుగున్నరేళ్ళుగా కాపాడుకుంటూ వస్తోన్న రహస్యం ఎవరికో తెల్సింది. వాళ్ళిప్పుడు తనమీద పగ తీర్చుకోవాలనుకుంటున్నారు. తనకు చెట్టు చాటున కన్పించింది నాంచారేగా.

Puzzle-2

## ఎలా పోయాడు?

ఒకచోట హైవేకి కాస్త దూరంగా మొక్క మోడూ లేని నిర్జన ప్రదేశంలో ఒక మనిషి చచ్చి పడి ఉన్నాడు. అతని పక్కనే ఒక పాకెట్ ఉంది. అది ఓపెన్ గా లేదు. హత్యాయుధం లాంటిది ఏమీ లేదు. అతను ఎలా చనిపోయి ఉంటాడు??

Answer
Page no. 63

ఆమె దయ్యంలా మారి.. ఛీ.. తను ఇలాంటి విషయాల్ని నమ్మదుగా. మరి ఆ రహస్యం ఎలా తెల్సింది? అది తెల్సిన నాలుగో వ్యక్తి చని పోయిన నాంచారే..

ఆమెకు మరో అనుమానం వచ్చింది. పొరపాటున సౌజన్య గానీ, ఉనీషా గానీ ఆ రహస్యాన్ని ఎవరికైనా చెప్పారా? అలా చెప్పక పోతే మరో వ్యక్తికి అది తెలిసే అవకాశమే లేదు.

విష్యాని వేగంగా నడవసాగింది. నడుస్తూనే మాటిమాటికీ వెనక్కి తిరిగి తననెవరైనా ఫాలో అవుతున్నారా అని చూసుకుంటోంది. వారం క్రితం నాంచారి మొహం కన్పించిన చెట్ల దగ్గ రకు రాగానే అసంకల్పితంగానే తల తిప్పి ఆ చెట్ల వైపు చూసింది. ఎవరూ కన్పించలేదు.

రూంలోకి వెళ్ళగానే భవ్య బైటికెళ్ళడం కోసం మేకప్ అవుతూ కన్పించింది. "షాపింగ్‌కి వెళ్ళాలి. తొందరగా ఫ్రెషప్ అయి రావే కలి సెళ్దాం" అంది.

"నాకు తలనొప్పిగా ఉంది భవ్యా. నువ్వెళ్ళు. నేను రాలేను. కొద్దిసేపు పడుకుం టాను" అంది విష్వాని.

భవ్య బైటకెళ్ళేవరకు అసహనంగా మంచం మీద పడుకుంది, ఆమె వెళ్ళడం ఆలస్యం తలుపు మూసి గడియపెట్టి సౌజన్యకు ఫోన్ చేసింది. ఉనీషాకి కూడా ఫోన్ చేసి కాన్ఫరెన్స్‌లో పెట్టింది.

"అరగంట క్రితం నాకో మెసేజ్ వచ్చింది. అది నాంచారి ఫోన్ నెంబర్ నుంచే వచ్చింది. నాంచారి చనిపోకముందు వాడిన ఫోన్ నెంబర్" అంది విష్వాని.

"ఇదంతా ఎవరో కావాలని నిన్ను భయ పెట్టే ప్రయత్నం చేస్తున్నారే. ఎందుకైనా మంచిది పోలీస్ కంప్లెయింట్ ఇద్దాం" అంది సౌజన్య.

"మొదట ఆ మెసేజ్‌లో ఏముందో విన్నాక చెప్పు పోలీసుల దగ్గరకు వెళ్ళాలో లేదో" అంటూ విష్వాని మెసేజ్‌ని చదివి విన్పించింది.

"ఎవడికో మన రహస్యం తెలిసిపోయిందే.. వాడెవడో మనల్ని బ్లాక్‌మెయిల్ చేయడానికి ప్రయత్నిస్తున్నాడు" అంది ఉనీషా.

"అదే ఎలా తెలిసిందీ అని.. నువ్వు గానీ, సౌజన్య గానీ పొరపాటున ఎవరితోనైనా ఆ విషయం గురించి మాట్లాడారా? గుర్తు తెచ్చు కుని చెప్పండి. ఆ రహస్యం తెల్సింది వాడికా ఆమెకా? అది అమ్మాయి కూడా కావొచ్చుగా" అంది విష్వాని.

"ఆ రోజే మనం మన అమ్మానాన్నల మీద

ఒట్టేసి ప్రమాణం చేశాం కదే. ఆ రహస్యం ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ చెప్పకూడదని. ఆ విషయాన్ని నేను మర్చిపోయా కూడా. ఐనా అది నాలుగో వ్యక్తికి తెలిస్తే మన ముగ్గురికీ ప్రమాదమని తెలిసి కూడా బైట పెట్టేటంత మూర్ఖులం అనుకున్నావా?" అన్నారిద్దరూ.

"నాకు తెలుసే మీరిద్దరూ చెప్పి ఉండరని, కానీ వాడికో దానికో ఈ రహస్యం ఎలా తెలిసింది? అది కూడా దాదాపు నాలుగున్నర సంవత్సరాల తర్వాత ఇప్పుడు బైటికి తవ్వి తీయాల్సిన అవసరం ఏమొచ్చింది? వాడో లేక ఆమెనో, వాళ్ళ ఉద్దేశం ఏమై ఉంటుంది?" అంది విష్వాని.

"మనం పోలీసుల దాకా వెళ్తే ఈ వ్యవహారం మన మెడకే చుట్టుకుంటుందే. ఇదేదో మనమే తేల్చుకోవాల్సిన విషయం. మొదట ఆ మెసేజ్‌ని వెంటనే డిలీట్ చేయి. ఎవరైనా చదివితే మరో బ్లాక్‌మెయిలర్ తయారయ్యే ప్రమాదముంది" అంది సౌజన్య.

"డబ్బులకోసం బ్లాక్ మెయిల్ చేస్తే ఏదో విధంగా తట్టుకోవచ్చే. చంపుతానని బెదిరిస్తున్నారు గదే. భయమేస్తోందే" అంది విష్వాని.

"భయపడకు.. ఇందులో నువ్వొక్కదానివే కాదు. మేమిద్దరం కూడా ఉన్నాం. నాకో విషయం అర్థం కావడం లేదు. ఆ రహస్యం తెలుసని చెప్పిన శాల్తీ నీకొక్కదానికే ఎందుకు మెసేజ్ పంపించినట్టు? నిజంగానే ఆ శాల్తీకి నిజం తెల్సిఉంటే మా యిద్దర్ని కూడా బెదిరించాలిగా. అదెవత్తో చీకట్లో బాణం వేస్తున్నట్టుంది. నువ్వు అలర్ట్‌గా ఉండు. మనం ఇప్పుడు త్రీ మస్కెటీర్స్ కాదు.. త్రీ లేడీ డిటెక్టివ్స్‌లా మారి ఆ శాల్తీని జుట్టు పట్టి బైటికి లాగుదాం" అంది ఉనీషా.

✦ ✦ ✦

ఆదివారం.. సాయంత్రం ఐదు గంటలు.

"అబ్బ.. బోర్ కొడ్తుందే. ఏదైనా సినిమాకి వెళ్దామా?" అంది విష్వాని.

"నేను రెడీ. థియేటర్లో సినిమా చూసి చాలా రోజులైంది. ఏ సినిమాకెళ్దాం?" అంది భవ్య.

"గ్రావిటీ సినిమాకెళ్దామే, ఏడు ఆస్కార్ అవార్డులు గెల్చుకున్న సినిమా. అందులో సాంద్రా బుల్లక్ ఉందిగా. నా ఫేవరెట్ యాక్ట్రెస్."

"నాకు సై ఫై సినిమాలు అస్సలు నచ్చవే. మంచి హారర్ మూవీ కెళ్దాం. డ్రాగ్ మీ టూ హెల్ అనే సినిమా ఆడుతోందిగా. ది బెస్ట్ హారర్ మూవీ అని విన్నానే. దానికెళ్దాం."

"హారర్ సినిమాలు చూస్తే ఏమొస్తుందే. హాల్లో కూచుని భయంతో వణకడం తప్ప. అస్సలేమైనా లాజిక్ ఉంటుందా? అర్థం పర్థం లేని సినిమాలు.. నేను రాను."

"ప్లీజ్.. ఈ ఒక్కసారికి నా ఛాయిస్‌కి ఒప్పుకోవే. నీకు తెలుసుగా నాకు హారర్ నవలలంటే ఎంతిష్టమో. ఎంత బాగా రాస్తారో.. చదువుతుంటే రోమాలు నిక్కబొడుచుకునేట్టు.. స్టీఫెన్ కింగ్, డీన్ ఆర్ కూన్జ్, బ్రామ్ స్టోకర్, క్లైవ్ బార్కర్.."

"ఆపు తల్లీ నీ నవలా పరిజ్ఞానం.. కావాలంటే ఆ హారర్ సినిమాకి నువ్వెళ్ళు. నాకు డబ్బులిచ్చి భయాన్ని కొనుక్కోవాలని లేదు. ఐనా అలాంటి సినిమాల్ని ల్యాప్‌టాప్‌లో ఐనా చూడొచ్చుగా. గ్రావిటీ లాంటి సినిమాల్ని బిగ్ స్క్రీన్ మీద చూస్తేనే థ్రిల్. ప్రసాద్ ఐమాక్స్‌లో ప్రపంచంలోనే అతి పెద్దదైన త్రీడీ స్క్రీన్ మీద

చూస్తుంటే మనం కూడా స్పేస్‌షిప్‌లో కూచుని అంతరిక్షంలోకి దూసుకుపోతున్న అనుభూతిని పొందుతాం. ఒక్కసారి ఆ ఎక్స్‌పీరియన్స్ ఎలా ఉంటుందో చూడవే"

"సరే.. పద. దానికే వెళ్దాం. కానీ ఓ విషయం గుర్తు పెట్టుకో. ఈసారి నీ మాట విన్నాను కాబట్టి నెక్స్‌ట్ టైం నువ్వు నేను కోరుకున్న సినిమాకి రావాలి. సరేనా?"

"సరేలేవే " అంటూ నవ్వింది విష్వాని.

థియేటర్లో సినిమా చూస్తున్నంత సేపు భవ్య విసుక్కుంటూనే ఉంది.

విష్వానీకి సినిమా బాగా నచ్చింది. థియే టర్లోంచి బైటికొస్తున్నప్పుడు భవ్యతో "నోరు మూసుకుని సినిమా చూడకుండా ఎందుకే నన్ను విసిగించావు?" అంది.

"వచ్చే ఆదివారం నిన్ను హారర్ మూవీకి తీసుకెళ్తాను. అప్పుడు తెలుస్తుంది ఆ సినిమా చూస్తూ నేను పడిన బాధేమిటో" అంది భవ్య.

"నేనేమీ నీలా విసుక్కోనే. కళ్ళు మూసుకుని కూచుంటా. వెరీ సింపిల్" అంటూ నవ్వింది.

ఆటోల కోసం పావు గంట ఎదురుచూసినా ఒక్క ఆటో కూడా దొరకలేదు.

"నెక్లెస్ రోడ్ చూసి చాలా రోజులైందే. టైం తొమ్మిదేగా. మెల్లగా నడుచుకుంటూ వెళ్ళి, కొద్ది సేపు అక్కడి లాన్‌లో కూచుని కబుర్లు చెప్పుకుందాం. ఈట్ స్ట్రీట్ రెస్టారెంట్లో డిన్నర్ చేశాక హాస్టల్‌కెళ్దాం" అంది భవ్య.

ఎలాగూ ఆటోలు దొరకడం లేదు కాబట్టి విష్వానీకి భవ్య చెప్పిన ఐడియానే బావుందనిపించింది. ఇద్దరూ కబుర్లు చెప్పుకుంటూ నెక్లెస్ రోడ్ వైపుకు నడిచారు. లైట్లు దేదీప్యమానంగా వెలుగుతున్నాయి. హుస్సేన్ సాగర్ నీళ్ళలో విద్యుద్దీపాలు తమ ప్రతిబింబాల్ని చూసుకుని మురిసిపోతున్నాయి. బుద్ధుడు ధ్యానముద్రలో విగ్రహంలా కదలకుండా నిలబడి ఉన్నాడు.

ఆదివారం కాబట్టి నెక్లెస్ రోడ్‌లో జన సంచారం బాగానే ఉంది. పిల్లల్ని తీసుకుని సరదాగా ఔటింగ్‌కి వచ్చిన కుటుంబాలు.. కొత్తగా పెళ్ళయిన జంటలు.. నీడల చాటుని వెతుక్కుంటున్న ప్రేమికులు..




"ఈ సమయంలో అంకిత్ గాడు పక్కనుంటే బావుంటుందనిపిస్తుందే. ఫోన్ చేసి రమ్మని చెప్పనా?" అంది భవ్య.

అంకిత్ భవ్య బాయ్‌ఫ్రెండ్. మెడిసన్ థర్డ్ యియర్లో ఉన్నాడు.

"చంపుతా.. నువ్వూ వాడు ఏ పొదల చాటునో గువ్వపిట్టల్లా కువకువలాడుకుంటుంటే నేనేం చేయాలే.. సినిమా చూసినట్టు మిమ్మల్ని చూస్తూ మురిసిపోవాలా? ఐనా నీకంటే రెండేళ్ళు చిన్న

వాడితో ప్రేమేమిటే? వాడు తప్ప నీ ఈడు వాడో సీనియరో ఎవరూ దొరకలేదా?" అంది విష్వాని.

"ప్రేమకు వయసుతో పనేమిటే.. మనసు కదా ముఖ్యం. వాడు నాకంటే వయసులో చిన్న వాడైనా నా పక్కన నిలబడితే నేనే చిన్నదానిలా కన్పిస్తాను కదా. నిజం చెప్పు"

"నిజమేలే. నీది బేబీ ఫేస్. దానికి తోడు సన్నగా, నాజూగ్గా ఉంటావు. వయసు కన్పించదు."

"వాడు మాత్రం హీరోలా ఆరడుగుల ఎత్తుండి, ప్రభాస్‌లా ఉంటాడు కదే" అంకిత్‌ని తల్చుకుని మురిసిపోతూ అంది భవ్య.

విష్వానీకి సాత్విక్ గుర్తొచ్చి మనసంతా బాధతో మూలిగింది. ఎంతగా ప్రేమించిందో.. అతన్ని వూహించుకుని ఎన్ని కలలు కందో.. పొరపాటు తనదే. అతను సౌజన్య వైపుకు ఆక ర్షితుడు కాకముందే తను తన మనసులో ఉన్న ప్రేమని అతనికి తెలిపి ఉండాల్సింది. మొహమాటం.. అదే తన కొంప ముంచింది. సాత్విక్‌ని తనకు కాకుండా చేసింది.

తక్కువమంది ఉన్న లాన్‌వైపు చూపిస్తూ "అక్కడికెళ్ళి కూచుందామా?" అంది భవ్య.

"బాగా ఆకలేస్తుందే. మొదట ఏమైనా తిందాం. తర్వాత నువ్వెక్కడ కూచుందామంటే అక్కడ కూచుందాం" అంది విష్వాని.

ఈట్ స్ట్రీట్ రెస్టారెంట్లోకి వెళ్ళి, లేక్ వ్యూ కన్పించే చోట టేబుల్ వెతుక్కుని కూచున్నారు. హుస్సేన్ సాగర్ నీటితో గాలి సయ్యాటలాడు తోంది. నీరు తరంగాలుగా పులకరిస్తూ, అక్కడ కూచున్న వాళ్ళని పలకరిస్తోంది.

"ఏం తింటావో చెప్పు. తెస్తాను" అంది భవ్య.

"నాకో చికెన్ బిర్యానీ, వెనీలా ఐస్‌క్రీం" అంది విష్వాని.

భవ్య కౌంటర్లో డబ్బులు కట్టి టోకెన్లు తీసు కుంది. రెండు చికెన్ బిర్యానీలు, ఓ ప్లేట్ అపోలో ఫిష్ తీసుకొచ్చి టేబుల్ మీద పెడ్తూ "ఇవి తిన్నాక ఐస్‌క్రీం తెస్తాను" అంది.

నీళ్ళ మీద తేలియాడ్తున్న దీప కాంతుల్ని చూస్తూ, హాస్పిటల్లో జరిగిన విషయాలు మాట్లాడుకుంటూ మెల్లగా తిన్నారు. ఐస్‌క్రీం కూడా తినేశాక, బైటికొచ్చి, ఇందాక కూచుందా మనుకున్న లాన్‌లో కూచున్నారు. ఆ సమ యానికి లాన్‌లో మనుషులు యింకా పలుచ బడ్డారు.

ఓ పావుగంట కూచున్నాక "యిక వెళ్దామే, లేట్ అయితే ఆటోలు దొరకవు" అంది భవ్య.

అదే సమయంలో వెనుకనుంచి ఎవరో నడిచి వస్తున్నట్టు కాలి గజ్జెల శబ్దం విన్పించింది. దాంతో పాటు సన్నటి నవ్వు కూడా.. ఆ నవ్వు మామూలు నవ్వులా లేదు. భయం గొలిపేలా ఉంది.

విష్వాని తల తిప్పి చూసింది. ఎవరూ కన్పించలేదు.

భవ్య వైపు తిరిగి "ఎవరో అదోలా నవ్వారు. నీకు విన్పించిందా?" అని అడిగింది.

భవ్యక్కూడా ఆ నవ్వు విన్పించింది. ఇంత వికృతంగా నవ్వేవాళ్ళు కూడా ఉంటారా అను కుంటున్నంతలో విష్వానీ అడగడంతో "విన్పిం చిందే. చాలా వికృతమైన నవ్వు..హారర్ సిని మాల్లో పిశాచి నవ్వులా.. వాడెవడో చూసి తరిం చాలని ఉందే" అంటూ భవ్య నవ్వింది.

"వాడు కాదు.. అది.. ఆడదాని నవ్వు"

"కాదు. నాకైతే మగవాడి నవ్వులానే విన్పిం



చింది."

"కాదు. ఆడదాని నవ్వే"

"వాదనెందుగ్గానీ ఆడా మగా కానివాళ్ళు నవ్విన నవ్వేమోలేవే. లైట్ తీస్కో" అంది భవ్య.

ఈ సారి నవ్వు వాళ్ళ వీపులకు అతుక్కుని విన్పించింది.

ఇద్దరూ ఒకేసారి తల తిప్పి వెనక్కి చూశారు.

వాళ్ళ వెనక నాంచారి నిలబడి ఉంది. పెద వులకు ఎర్రటి మంటలాంటి లిప్‌స్టిక్. కళ్ళ చుట్టూ నల్లగా దిద్దిన కాటుక.. విరబోసిన జుట్టు.. ఓ రోజు నాంచారిని తమ రూంకి పిల్చి అచ్చం ఇలానే మేకప్ చేసి 'ఇప్పుడు నవ్వు.. దెయ్యంలా ఉన్నావు కదా.. దెయ్యం నవ్వినట్టే నవ్వాలి' అంటూ ఏడ్పించిన విషయం చప్పున విష్వానీకి గుర్తొచ్చింది. నాంచారి నవ్వుతోంది.. అచ్చం దెయ్యంలా..

విష్వాని పెద్దగా కేకపెట్టి లేచి గుడ్డిగా పరు గెత్తసాగింది. కొన్ని సెకండ్ల ఆలస్యంగా భవ్య కూడా లేచి పరుగెత్తింది. ఆ కంగారులో ఎదు రుగా వస్తున్న వ్యక్తిని గుద్దుకుని ధడాల్న కింద పడింది.

"ఏంటమ్మాయ్.. కళ్ళు కన్పించడం లేదా? ఎదురుగా ఎవరున్నారో కూడా చూసుకోకుండా ఆ పరుగేమిటి? ఏదో దెయ్యాన్ని చూసినట్టు" అతను కోపంగా అన్నాడు.

భవ్య లేచి నిలబడింది. తన ఎదురుగా భారీగా ఉన్న ఓ శాల్తీ నిలబడిఉన్నాడు. అతనేమంటు న్నాడో మొదట ఆమెకు అర్థం కాలేదు. మెద డంతా మొద్దుబారిపోయినట్టు.. వెనక్కి తిరిగి, కొన్ని నిమిషాల క్రితం తనూ విష్వాని కూచుని ఉన్న స్థలం వైపు చూసింది. అక్కడెవరూ లేరు. అక్కడికి సమీపంగా తిరుగుతున్న మనుషుల వైపు చూసింది. అక్కడ కూడా నాంచారి జాడ కన్పించలేదు.

"ఏంటీ మాట్లాడవు? చదువుకున్నదానిలా ఉన్నావు. కనీసం సారీ చెప్పాలన్న ఇంగితం కూడా లేదా? నేను భారీ మనిషిని కాబట్టి సరి పోయింది. లేకపోతే నేను కూడా వెనక్కి పడి పోయి ఉండేవాణ్ని. దెబ్బలు తగిలుండేని. ఐనా తప్పు నీది కాదు. నీ వయసుది" అన్నాడతను.

అప్పటికి భవ్యకు ఏం జరిగిందో, అతనే మంటున్నాడో అర్థమై "సారీ అంకుల్ " అంది.

"సారీ ఎందుకులే. ఇంతకూ గుడ్డెద్దు చేలో పడ్డట్టు పరుగెత్తాల్సిన అవసరం ఏమొచ్చింది? ఎవర్నయినా పట్టుకోవాలని పరుగెత్తావా? లేక పామేదైనా కన్పిస్తే భయంతో పరుగెత్తావా?" అడిగాడు.

భవ్యకు ఏమని సమాధానం చెప్పాలో అర్థం కాలేదు. మరోసారి "సారీ అంకుల్" అంది.

"సర్లే.. వెళ్ళు. సారీ తప్ప నీ నోట్లోంచి మరో మాట వచ్చేలా లేదుగా. ఏం పిల్లలో ఏంటో.. అడ్డూ లేదు. అదుపూ లేదు" అని గొణుక్కుంటూ అతను ముందుకెళ్ళిపోయాడు.

విష్వాని ఎక్కడైనా కన్పిస్తుందేమోనని భవ్య రెండువైపులా చూసింది. కనుచూపు మేరలో ఎక్కడా ఆమె జాడ లేదు. ఆమెను వెతుక్కుంటూ

భవ్య ముందుకు నడిచింది. పర్లాంగు దూరం నడిచినా విష్వాని కన్పించలేదు. ఇందాక నాం చారిని చూసిన భయం మాయమై విష్వాని ఏమై పోయిందోనన్న భయం రాజుకోసాగింది.

రోడ్డు క్రాస్ చేసి ఎడంవైపుకేమైనా పోయి ఉంటుందా అని ఆలోచించింది. ఒకవేళ ఎడం వైపుకు పోయినా తనకు కన్పించాలిగా.. కుడి చేతి వైపు హుస్సేన్ సాగర్‌కి అనుకుని కొన్నిచోట్ల దట్టంగా చెట్లూ, పొదలూ ఉన్నాయి. భవ్య మరో ఫర్లాంగు దూరం ముందుకెళ్ళి వెదికింది. ఐనా విష్వానీ జాడ తెలియలేదు. ఇక లాభం లేదను కుని ఆమె మొబైల్‌కి ఫోన్ చేసింది. రింగ్ వెళ్తోంది కానీ రెస్పాన్స్ లేదు. భవ్యకు మరింత భయమేసింది.

వెనక్కి తిరిగి, అదే వైపు మెల్లగా వెతు క్కుంటూ నడిచింది. మధ్య మధ్యలో పేరు పెట్టి పిలుస్తూ అప్పుడప్పుడూ మొబైల్‌కి ఫోన్ చేస్తూ వెదికింది. మళ్ళా తాము ఇంతకు ముందు కూచున్న చోటికి తిరిగొచ్చింది. విష్వానీ కన్పించ లేదు. ఆమెలో భయం అంతకంతకూ పెరగ సాగింది. విష్వానీ ఏమైపోయింది? మొబైల్ రింగవు తున్నా ఎందుకు ఫోన్ లిఫ్ట్ చేయడం లేదు? పరుగెత్తే క్రమంలో ఏమైనా ప్రమాదానికి లోనయిందా? అలా ఏం జరిగినా రోడ్డు మీదే జరగాలిగా. అలా జరిగితే తనకు కన్పించి ఉండాలిగా.

సమయం పదిన్నర దాటింది. ఇంక ఆలస్యం చేయడం మంచిది కాదనుకుని పోలీ స్‌లకు ఫోన్ చేసింది.

పది నిమిషాలు గడవకముందే ఓ పోలీస్ వ్యాన్ వచ్చి ఆగింది. అందులోంచి ఇద్దరు ఎస్స య్‌లు, నలుగురు కానిస్టేబుళ్ళు దిగారు. భవ్య ఏడుస్తూనే విష్వాని కన్పించకుండా పోయిన వైనాన్ని వివరించింది. పోలీసులు అక్కడ చుట్టు పక్కల ఉన్న స్థలాల్లో అంగుళం అంగుళం గాలిం చడం మొదలెట్టారు. గంట వెదికాక పొదల మధ్యలో పడి ఉన్న విష్వాని శవం కన్పించింది. ఆమె కళ్ళు దేన్నో చూసి భయపడిన దానికి గుర్తుగా పెద్దగా తెరుచుకుని ఉన్నాయి. పొట్టలో ఓ చోట, ఛాతిలో మరో చోట పదునైన ఆయు ధంతో పొడిచినట్టు గాయాలు కన్పిస్తున్నాయి. పొడిచిన చోటునుండి బాడీని పొదల్లోకి లాగి ఉంటారనడానికి గుర్తుగా రక్తపు చారలు కొంత దూరం మేర వ్యాపించి కన్పించాయి. ఆమె మొబైల్ ఫోన్, వ్యానిటీ బ్యాగ్ బాడీకి కొద్ది దూరంగా పడి ఉన్నాయి.

ఫోటోగ్రాఫర్లతో పాటు ఫోర్సెనిక్ టీం కూడా పిలవబడింది. ప్రాథమిక విచారణ అనంతరం శవాన్ని పోస్ట్ మార్టం కోసం పంపించారు.

✦ ✦ ✦

విష్వాని హత్య కేసుని పరిశోధించడానికి ఏర్పాటు చేసిన స్పెషల్ టీంకి నాయకత్వం వహి స్తున్న మురళీకృష్ణకి పోలీస్ డిపార్ట్‌మెంట్లో మంచి పేరుంది. మర్డర్ మిస్టరీలను ఛేదిం చడంలో అతన్ని మించిన వాళ్ళులేరన్న ఖ్యాతి కూడా ఉంది. వయసు నలభైకి దగ్గరగా ఉంటుంది. మనిషి సన్నగా, పొడవుగా అథ్లెటిక్ బిల్డ్‌తో ఉండటంతో పాటు, పదునైన మేధస్సుతో అత్యంత వేగంగా కేసుల్ని పరిష్కరించడంలో దిట్ట.


మెడికల్ కాలేజీ హాస్టల్లో భవ్య ఎదురుగా కూచుని తనక్కావల్సిన సమాచారం రాబట్ట డంలో నిమగ్నమై ఉన్నాడు మురళీకృష్ణ.

"మీరు విష్వానీకి రూమ్మేటే కాకుండా క్లోజ్


అమర్

ఫ్రెండ్ కూడా అని కదా చెప్పారు. విష్వానీకి సంబంధించిన చాలా విషయాలు మీకు తెల్సి ఉంటాయి. మరోసారి అడుగుతున్నాను బాగా ఆలోచించి చెప్పండి. విష్వానీకి ఎవరైనా బాయ్ ఫ్రెండ్ ఉన్నారా?" భవ్య కళ్ళలోకి సూటిగా చూస్తూ అడిగాడు.

"దీనికి జవాబు చెప్పడానికి బాగా ఆలోచించాల్సిన అవసరం లేదు సర్. తనకెవరూ బాయ్ ఫ్రెండ్ లేదు. ఉంటే నాకు తప్పకుండా చెప్పేది. తను చెప్పకున్నా నాకు తెలిసేది" అదే




విషయం పదేపదే చెప్పాల్సి రావడంతో కొద్దిగా విసుగ్గా అంది.

"పోనీ ఆమెను ప్రేమించి తిరస్కరించబడిన వాళ్ళు?"

"లేరు"

"శత్రువులెవరైనా ఉన్నారా?"

"అది చాలా మంచిది సర్. దానిమీద శతృత్వం పెంచుకోడానికి ఎవరికైనా ఏం కారణం ఉంటుంది?"

"ఆ రోజు రాత్రి మీ వెనుక ఎవరో నిలబడి నవ్వినట్టనిపించిదన్నారు కదా. వెనక్కి తిరిగి చూస్తే నాంచారి కన్పించడంతో ఇద్దరూ భయపడి లేచి పరుగెత్తారు. మీరు సరిగ్గా చూశారా? ఆ కన్పించింది నాంచారేనా?"

"నేను స్పష్టంగా చూశాను సర్. నాలుగు న్నరేళ్ళ క్రితం తన గదిలో చచ్చిపడి ఉన్న నాంచారి బతికొచ్చి మా వెనక నిలబడినట్టు.. అనుమానం లేదు.. నాంచారే. ఏమీ మార్పు లేదు. కొన్ని రోజుల క్రితం తనకు నాంచారి కన్పించిందని విష్వాని చెప్తే నేను నమ్మలేదు."

"విష్వానీకి ఇంతకు ముందు కూడా నాంచారి కన్పించిందా? కొద్దిగా వివరంగా చెప్పండి" ఆసక్తిగా ముందుకు వొంగుతూ అన్నాడు.

"దాదాపు నెల క్రితం తను హాస్పిటల్ నుంచి హాస్టల్‌కి వస్తున్నప్పుడు ఓ చెట్టు చాటు నుంచి నాంచారి తొంగి చూస్తున్నట్టు కన్పించిందని విష్వాని చెప్పింది. అప్పుడు దాన్ని నేను నమ్మలేదు. అదంతా తన భ్రమ అని కొట్టిపడేశాను. నాకు నిజంగానే నాంచారి కన్పిం చింది కాబట్టి ఆ రోజు విష్వానీకి నాంచారి కన్పించం కూడా నిజమై ఉంటుంది."

"మీ బ్యాచ్‌మేట్స్ అందరికీ నాంచారి తెలుసు. ఆ అమ్మాయి చనిపోయినప్పుడు మీరందరూ వెళ్ళి చూశారు. మరి మిగతావాళ్ళెవ్వరికీ కన్పించని నాంచారి విష్వానీకి మాత్రమే కన్పించడంలో అర్థమేమై ఉంటుంది? తప్పకుండా నాంచారి విషయంలో విష్వాని ఏదో దుర్మార్గం చేసి ఉండాలి. అదేమిటో మీకేమైనా తెలుసా?"

"దుర్మార్గం అంటూ ఏమీ లేదు సర్. నాంచారి హాస్టల్లో చేరిన కొత్తలో విష్వాని ఆ అమ్మాయిని తన రూంకి పిలిపించుకుని ర్యాగ్ చేసింది.

ర్యాగింగ్ అనేది మెడికల్ కాలేజీల్లో సహజమే కదా సర్. నేనూ చాలా మంది జూనియర్స్‌ని ర్యాగ్ చేశాను. అంతకు మించి వాళ్ళిద్దరి మధ్య శత్రుత్వం కాని మిత్రత్వం కానీ ఏమీ లేదు."

"ఏది ఏమైనా నాంచారికీ ఈ హత్యకు ఏదో సంబంధం ఉంది. మీక్కనిపించింది నాంచారి ఆత్మ అని మీరనుకుంటున్నారా?"

"లేదు సర్. నేనుకానీ విష్వానీ కానీ ఆత్మల్నీ, దెయ్యాల్నీ నమ్మేవాళ్ళం కాదు. కత్తితో రెండు సార్లు పొడిచి చంపారంటే అది ఆత్మల పని అని లాజికల్ థింకింగ్ ఉన్నవాడెవడూ నమ్మడు. అది మనుషుల పనే. ఎవరో కక్షకట్టి చనిపోయిన నాంచారిని అడ్డు పెట్టుకుని నాటకమాడ్తున్నారు."

"నాంచారి చనిపోవడానికీ, విష్వానీ చేసిన ర్యాగింగ్‌కీ ఏమైనా సంబంధం ఉండే అవకాశం ఉందా?"

"అబ్సల్యూట్లీ నో సర్. అలా ఐతే ఫ్రెషర్స్ చాలామంది చచ్చిపోవాలి. నాంచారి ఏదో చూసి భయంతో గుండె ఆగి చచ్చిపోయిందని డాక్టర్లు అభిప్రాయపడ్డారు. కానీ ఏం చూసి అంతలా భయపడిందనే విషయం ఎవ్వరికీ తెలియలేదు."

మురళీకృష్ణ తను ప్యాంట్ జేబులో ఉన్న విష్వానీ మొబైల్ ఫోన్ని తీసి చూపిస్తూ "ఇది విష్వానిదే కదా.. బాడీ పక్కన పడిఉంటే మా క్లూస్ టీం వాళ్ళు తీసి భద్రపరిచారు" అన్నాడు.

భవ్య దాని వైపు కొన్ని క్షణాలసేపు చూసి "యస్ సర్. అది విష్వానీ మొబైల్ ఫోన్‌లానే కన్పిస్తోంది" అంది.

మెసేజెస్ ఓపెన్ చేసి, ఓ మెసేజ్‌ని చదవమని ఫోన్ని భవ్య చేతికిచ్చాడు. భవ్య కళ్ళు ఆ

**Puzzle-1 Answer**

పదో అంతస్థు ఆసామి: అతను మరుగుజ్జు. లిఫ్ట్ లో పదో అంతస్థు బటన్ అతనికి అందదు.

మెసేజ్ వెంట పరుగులు తీశాయి. 'నేనెలా చచ్చిపోయానో నాకు తెలుసు. నీకూ తెలుసు. కానీ నువ్వెలా చచ్చిపోబోతున్నావో నీకు తెలుసా? తెలియదు. నాకు తెలుసు. ఎక్కువ సమయం లేదు. చావడానికి తయారుగా ఉండు.. నాంచారి.'

భవ్య విస్మయానికి లోనౌతూ "తనకిలాంటి మెసేజ్ వచ్చినట్టు విష్వానీ నాకు చెప్పలేదే" అంది.

"విష్వాని మీకు చెప్పలేదంటే అందులో చెప్పకూడని రహస్యమేదో దాగి ఉందని అర్థమౌతోంది. ఇంతకూ మెసేజ్ ఏ నంబర్ నుంచి వచ్చిందో అది నాంచారిదేనా?" అని అడిగాడు.

"తెలియదు సర్. నా దగ్గర ఆ అమ్మాయి నంబర్ లేదు."

భవ్యనుంచి ఉపయోగపడే సమాచారమింకేదీ లభించదని అర్థమై, మురళీకృష్ణ హాస్టల్ వార్డెన్ని సమీపించి నాంచారి ఇంటి అడ్రస్ తీసుకున్నాడు. నాంచారి చనిపోకముందు తన కుటుంబ సభ్యుల్లో ఒక్కరితోనైనా హాస్టల్లో జరుగుతున్న విషయాల్ని షేర్ చేసుకుని ఉంటుంది. వాటిని తెల్సుకోవడం వల్ల కొన్ని చిక్కుముళ్ళు విడిపోతాయనిపించింది.

తను స్టేషన్ చేరుకున్నాక కూడా కొద్దిసేపు ఆ కేస్ గురించి ఆలోచిస్తూ ఉండిపోయాడు. విష్వానీకి నాంచారి ఫోన్ నుంచి వచ్చిన మెసేజ్‌ని బట్టి చూస్తే నాంచారి చావుకి, విష్వానీకి, హాస్టల్లో నాంచారికెదురైన అనుభవాలకు తప్పకుండా అవినాభావ సంబంధం ఉంటుందని

పించింది.

కానిస్టేబుల్ యాద్గిరిని పిలిచి "నాలుగున్న రేళ్ళ క్రితం మెడికల్ కాలేజీ హాస్టల్లో చనిపోయిన నాంచారి ఫైల్ పట్రా" అన్నాడు.

యాద్గిరి గత ఆరేళ్ళనుంచి అదే పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్నాడు. రికార్డ్ మెయింటెనెన్స్ అంతా అతనే చూసుకుంటాడు.

నాంచారికి సంబంధించిన ఫైల్ చేతిలోకి రాగానే మురళీకృష్ణ అందులో ఉన్న సమాచా రాన్ని చదవడంలో లీనమై పోయాడు. హాస్టల్ వార్డెన్ ఫోన్ చేసి ఓ విద్యార్థి తన గదిలో చని పోయి కన్పించిందని చెప్పడంతో ఓ ఎస్సయ్, ఇద్దరు కానిస్టేబుళ్ళు ఘటనా స్థలానికి చేరు కున్నారు. గది మధ్యలో ఆ అమ్మాయి శవం వెల్లకిలా పడి ఉంది. కనుగుడ్లు భయం వల్లేమో పెద్దగా తెర్చుకుని కన్పిస్తున్నాయి. ఆ గదిలో నాంచారితో కలిసి మరో ఇద్దరు ఫ్రెషర్స్ ఉంటారు. ఆ ఇద్దరూ సంఘటన జరగడానికి ముందు రోజే హెూంసిక్ వల్ల సొంతూర్లకు వెళ్ళిపోయారని తెలిసింది.

పోస్ట్ మార్టం రిపోర్ట్ లో గుండె ఆగి పోవడం వల్ల చనిపోయినట్టు డాక్టర్ సర్టిఫై చేశాడు. శరీరంలో ఎక్కడా గాయాలు లేవు. 'నేచురల్ డెత్ డ్యూ టు కార్డియాక్ అరెస్ట్' అని రాసి పోలీసులు కేస్ క్లోజ్ చేశారు.

నాంచారి బాడీని రకరకాల యాంగిల్స్ లోంచి తీసిన ఫోటోల్ని పరిశీలించాడు. అతని దృష్టి శవానికి కొద్ది దూరంలో గోడపక్కన పడి ఉన్న సెల్‌ఫోన్ మీద పడింది. అది విరిగిపోయి దాన్లోని పార్ట్స్ చెల్లాచెదురుగా పడిఉన్నాయి.

యాద్గిరిని పిలిచి "ఆ రోజు ఎస్సయ్ గారితో కలిసి హాస్టల్‌కి వెళ్ళిన వాళ్ళలో నువ్వు కూడా ఉన్నావుకదా" అని అడిగాడు.

"యస్ సర్"

"ఇక్కడ విరిగిపోయి పడి ఉందే. ఆ ఫోన్ని తీసి వాళ్ళ బంధువులకెవరికైనా అప్పగిం చారా?"

"లేదు సర్. అది విరిగిపోయి ఉండటంతో దాన్ని పట్టించుకోలేదు."

"పోనీ ఆ అమ్మాయి చనిపోవడానికి ముందువరకు కాల్ డేటాని పరిశీలించారా?"

"లేదు సర్. అనుమానాస్పదంగా ఏదీ కన్పించకపోవడంతో, అటువంటి ఎంక్వయిరీ చేయాల్సిన అవసరం లేదని ఎస్సయ్ గారు అభిప్రాయపడ్డారు."


మురళీకృష్ణ అనుమానం బలపడసాగింది. శవాన్ని పోస్ట్ మార్టంకి పంపించాక, ఆ గదిలో గోడపక్కన పడిఉన్న ఫోన్‌ని ఎవరో తీసుకుని ఉంటారు. అందులోంచే విష్వానీకి మెసేజ్ చేసి ఉంటారు. కానీ నాంచారి చనిపోయిన నాలుగు న్నరేళ్ళ తర్వాత అదే నెంబర్‌ని యాక్టివేట్ చేసి మెసేజ్ చేయడం ఎలా సాధ్యపడింది? బహుశా ఈ నాలుగున్నరేళ్ళనుంచి ఆ నెంబర్‌ని యాక్టివ్ గానే ఉంచారేమో.. ఎవరు వాళ్ళు? అదెవరో తెలిస్తే కేస్ విడిపోయినట్టే.

ఓ ఎస్సయ్‌ని పిలిచి నాంచారి మొబైల్ నంబ ర్‌కి సంబంధించిన కాల్ డేటాని తెప్పించమని చెప్పాడు. విష్వానీకి మెసేజ్ వచ్చిన సమ యంలో ఫోన్ లొకేషన్ కూడా కనుక్కోమని చెప్పాడు. ఆ సమాచారం వచ్చేలోపల నాంచారి వాళ్ళ వూరెళ్ళి ఆమె అమ్మా నాన్నల్తో మాట్లా డటం అవసరమనుకున్నాడు.

# ప్రియసఖియా..!

- పసుపులేటి సత్యశ్రీనివాస్
8106678978






నవ్వులలో సరిగమలే..చిందెనులే ప్రియసఖియా..!
జ్ఞాపకాలు రాగాలుగ..మారెనులే ప్రియసఖియా..!

నీఎదలో నారూపే నిలిపావని తెలిసెనిపుడె..
హృదయంలో ప్రేమవాగు..పొంగెనులే
ప్రియసఖియా..!

నీ తియ్యని తలపులేవొ..ఎదలో సందడి చేయగ..
మరుమల్లెలు గుండెలోన.. విరిసెనులే
ప్రియసఖియా..!

కబురులతో పరవశించ..తనివితీరు నెలాగోయి..
మనసు తోడు నీవేనని..తలచెనులే
ప్రియసఖియా..!

మనచెలిమికి సాక్షులుగా.. సత్యముగా
నింగినేల..
నీజతలో వలపులెల్ల..వెలిగెనులే
ప్రియసఖియా..!

✦ ✦ ✦

చెర్లోపల్లి గ్రామం...

పొలం నుంచి మధ్యాహ్నం పన్నెండున్నరకు యింటికొచ్చాడు తిరపతయ్య. వసారాలో ఉన్న సిమెంటు తొట్టిలోంచి నీళ్ళు ముంచుకొని కాళ్ళూ చేతులు కడుక్కున్నాడు. మొహం పైన కూడా కాసిని నీళ్ళు చల్లుకుని, తలకు చుట్టుకుని ఉన్నతువ్వాలు తీసి మొహం తుడుచుకున్నాడు.

అతను వంటగదిలోకి రాగానే అతని కోసం పీటను వాల్చింది కామేశ్వరి. అతను కూచున్నాక, ఎదురుగా కంచం పెట్టి, అందులో జొన్న సంగటి ముద్దను వడ్డించింది. అతను దాని మధ్యలో గుంట చేసి, తలయెత్తి భార్య వైపు చూశాడు. గరిటెతో బెండకాయ పులుసుని ఆ గుంటలో పోసింది.

అతను చిన్న ముద్ద తీసుకుని, పులుసులో ముంచి నోట్లో పెట్టుకోబోతూ అడిగాడు. “శీనుగాడు బువ్వ తిన్నాడా?”

“లేదు. ఎంత బతిమాలినా తినకుండా సావాసగాళ్ళని కలిసొస్తానని వెళ్ళాడు.”

“తిని వెళ్ళొచ్చుగా.”

“వాడికి సంగటి వద్దంట. వరన్నం కావాలట. రాత్రికి వండి పెడ్తానని చెప్పినా విన్లేదు.”

"హాస్టల్లో వరన్నం తినడం వాడికలవాటై పోయింది. పోనీ వాడికొక్కడికోసమైనా పిడికెడు బియ్యం ఎసట్లో వేస్తే సరిపోయేదిగా. మనకు మిగిలింది వాడేగా. వాడంటే మన నాంచారికి ఎంతిష్టమో తెలుసుగా. వాడికోసం ప్రాణం పెట్టేది. అదే బతికుంటే ఈ పాటికి డాక్టర్ అయ్యేది. దాని తమ్ముడికి ఒక్క పూటేం ఖర్మ రోజూ వరన్నం వండించి పెట్టేది" దుఃఖంతో అతనికి పొలమారింది.

కామేశ్వరి యిచ్చిన రాగిచెంబులోంచి నీళ్ళు తాగి, కొద్దిగా స్థిమిత పడ్డాక మళ్ళా అన్నాడు. "దాని గురించి మనిద్దరం ఎన్ని కలలు కన్నామో కదా. ఎంత కష్టమైనా బిడ్డని డాక్టర్ చేయాలని కదా ఇద్దరం తీర్మానించుకున్నాము. దానికి తగ్గట్టే అది ఎంత బాగా చదువుకుందో.. చాలా తెలివి గల పిల్ల. దేవుడు దాని నుదుట అర్థాంత్రపు చావు రాసిపెట్టి ఉంటే ఎవరేం చేయగలరు?"

కూతుర్ని తల్చుకోగానే కామేశ్వరి కళ్లు నీళ్ళతో నిండిపోయాయి. "అది డాక్టర్ కోర్స్ పూర్తి చేయగానే వాళ్ళ బావకిచ్చి పెళ్ళి చేయాలని ఎంత ఆశ పడ్డామో.. దానిక్కూడా వాళ్ళ బావంటే ఎంతిష్టమో.. పిచ్చి పిల్ల.. చిన్నప్పటి నుంచీ ఒకటే మాట.. పెళ్ళెవర్ని చేసుకుంటావే అంటే చాలు బావనే చేసుకుంటా అనేది."

"అసలెప్పుడైనా వూహించామా హాస్టల్లో వదిలేసి వచ్చిన పిల్లని రెండు వారాలు కూడా గడవకముందే ప్రాణం లేని కట్టెలా చూస్తామని? ఇప్పటికీ దాని చావుకి కారణమేమిటో తెలియ డమే లేదు."

"భయంతో గుండె ఆగి చచ్చిపోయిందని కదా అన్నారు. ఏం చూసి అంతలా భయపడి ఉంటుందంటావయ్యా" కన్నీళ్ళను చీర కొంగుతో తుడుచుకుంటూ అడిగింది.

"నాకేం తెలుసు? నేనేమైనా చూసొచ్చానా? అదసలే పిరిగ్గొడ్డు. ఒంటరిగా పడుకోడానికి కూడా భయపడేది. చీకటంటే మరీ భయం. గదిలో ఒక్కతే ఉందిగా. దేన్ని చూసి జడుసు కుందో.. ఐనా ప్రాణాలు గాల్లో కలిసేంతగా భయపడాలా? డాక్టర్ కావాలనుకున్న పిల్ల. ధైర్యంగా ఉండొద్దూ."

"డాక్టర్ కావాలని అది కలలు కంది కదయ్యా. డాక్టర్ అయ్యాక మన వూళ్లోని పేదోళ్ళందరికీ ఉచితంగా వైద్యం చేస్తానమ్మా అనేది గుర్తుందా? పిచ్చి పిల్ల.. దేవుడెందుకో మంచోళ్ళనే ముందు తీస్కెళ్ళిపోతాడు" ఆమెకు మళ్ళా కన్నీళ్లు వరదలా పొంగుకొచ్చాయి.

తిరుపతయ్యకు తిండి సయించలేదు. ఏదో గొంతులో అడ్డు పడ్డట్టయింది. సగం సంగటి కంచంలోనే వదిలేసి లేచాడు. అతను తిన్నాక తినడం అలవాటైన ఆమెక్కూడా తినాలనిపించ లేదు. కంచం మీద మూత పెట్టి, చెంబులో మిగిలిన నీళ్ళు తాగి, లేచింది.

తిరుపతయ్య వసారాలో మంచం వేసుకుని కొద్దిసేపు విశ్రాంతిగా పడుకున్నాడు. అతని మనసు నిండా నాంచారి జ్ఞాపకాలే.. తెల్లకోటు వేసుకుని 'నాన్నా.. ఎలా ఉన్నాను? అచ్చం డాక్ట రమ్మలా ఉన్నాను కదూ' అంటూ మురిసి పోయింది. 'నీకు మోకాళ్ళ నొప్పులు కదా నాన్నా.. నీ కోసం ఎముకల డాక్టర్ అవుతాన్లే.. ఆర్థోపె డిక్ డాక్టరన్నాట. నీ మోకాళ్ళని మార్చేసి కొత్త మోకాళ్ళు అమరుస్తా. అప్పుడు నువ్వు తమ్ముడి

## మృతికి కారణం

Puzzle-3

ఆంథోని, క్లియోపాత్ర హాల్‌లో నేలపైన చచ్చిపడున్నారు. వారి చుట్టూ తడిగా ఉంది. గాజు పెంకులు ఉన్నాయి. కానీ ఆంథోని, క్లియోపాత్రల శరీరాలపై ఎటువంటి గాయాలు లేవు. అసలేం జరిగింది అక్కడ?

Answer
Page no. 72

కన్నా వేగంగా పరుగెత్తగలవు.. కుర్ర పిల్లాడిలా' అంటూ నవ్వేది.

ఆలోచనల్తో అతనికి నిద్ర పట్టలేదు. లేచి, తువ్వాలు భుజం మీద వేసుకుని "పొలాని కెళ్తున్నా" అని లోపలికి విన్పించేలా చెప్పి, రెండ డుగులు వేశాడో లేదో యింటిముందు ఓ వ్యక్తి వచ్చి నిలబడ్డాడు. మనిషి సన్నగా, పొడవుగా, నీట్‌గా డ్రెస్సప్ అయి ఉన్నాడు. ఎవరు కావాలి అని అడిగేలోపలే "తిరుపతయ్యగారి ఇల్లు ఇదేనా" అన్నాడు.

"ఆ యిదే, నేనే తిరుపతయ్యను" అతని వైపు ప్రశ్నార్థకంగా చూస్తూ అన్నాడు.

"నా పేరు మురళీకృష్ణ. పోలీస్ ఆఫీసర్ని. మీ అమ్మాయి నాంచారి మరణం గురించి మరి కొంత సమాచారం తెల్సుకుందామని వచ్చాను" అన్నాడు.

యింట్లోంచి కుర్చీ తీసుకొచ్చి వసారాలో వేసి "రండి సార్. కూచోండి" అన్నాడు. "ఎండన పడొచ్చారు. చల్లటి మజ్జిగ చేయిస్తానుండండి" అని లోపలికెళ్ళి ఓ గ్లాసు నిండా మజ్జిగ తెచ్చి చ్చాడు. అతను మజ్జిగ తాగడం పూర్తయ్యాక, గ్లాస్ కిందపెడ్తూ "మీ యింట్లో ఎవరెవరుం టారు?" అని అడిగాడు

"నేనూ, మా ఆడది, మా అబ్బాయి శీను.. ముగ్గురమే. శీను హైద్రాబాద్‌లో హాస్టల్లో ఉండి చదువుకుంటున్నాడు. నాల్రోజులు శెలవపెట్టి మమ్మల్ని చూసిపోదామని వచ్చాడు. ఐనా మా అమ్మాయి చనిపోయి సుమారుగా ఐదేళ్ళు కావస్తుంది కదయ్యా. ఇప్పుడేం తెల్సుకున్నా ఏంటీ ఉపయోగం? పోయిన మా కూతురైతే తిరిగి రాదుగా" అన్నాడు.

"నిజమే అనుకోండి. కానీ మీ అమ్మాయి విషయంలో ఎవరైనా తప్పు చేసి ఉంటే, దాని వల్ల మీ అమ్మాయి చనిపోయి ఉంటే, వాళ్ళకు శిక్ష పడేలా చేయడం మా బాధ్యత కదా" అన్నాడు మురళీకృష్ణ.

తిరుపతయ్యకు అతనేమంటున్నాడో అర్థం కాలేదు. "మా అమ్మాయి దేన్నో చూసి భయపడి గుండాగి చనిపోయిందని కదా అప్పుడు మీ పోలీసోళ్ళు, డాక్టర్లు అన్నారు. అందులో వేరే వాళ్ళ తప్పేం ఉంటుంది?"

"మీ అమ్మాయి అలా భయపడడానికి ఎవ రైనా కారణమై ఉండొచ్చుగా. ఒకవేళ అదే నిజ మైతే వాళ్ళెవరో తెలుసుకోవాలి కదా. హాస్టల్లో చేరాక మీ అమ్మాయి మీకు రోజూ ఫోన్ చేసేదా?"

"చేసేదయ్యా. రోజూ చేసి వాళ్ళమ్మతో మాట్లాడేది. దాని తమ్ముడితో కూడా మాట్లాడేది. నాతో తక్కువే."

"ఏం మాట్లాడేది?"

"ఏముంటాయి? మామూలు విషయాలే."

"తను హాస్టల్లో ఎదుర్కొంటున్న సమస్యలు కానీ, తననెవరైనా ఏడిపిస్తున్న విషయంగానీ చెప్పేదా?"

"లేదు సార్. నాతో ఎప్పుడూ అటువంటి విషయాలు చెప్పలేదు. వాళ్ళమ్మతో చెప్పేదేమో నాకు తెలియదు."

"ఓ సారి మీ ఆవిడ్ని పిలవండి" అన్నాడు మురళీకృష్ణ

కామేశ్వరి వచ్చి గడపలోనే నిలబడింది. "మీతో నాంచారి బాధపడ్తూనో దేని గురించైనా భయపడ్తూనో ఎప్పుడైనా మాట్లాడిందా?" అని అడిగాడు.

"లేదు"

"చనిపోవడానికి ముందు రోజు మాట్లాడిందా?"

"మాట్లాడింది. ఎప్పుడు మాట్లాడినా నవ్వుతూనే మాట్లేడేది. చనిపోక ముందు రోజు రాత్రి కూడా అన్నాలు తిన్నాక ఫోన్ చేసి ఆ రోజు మెస్‌లో తినడానికి ఏమేం పదార్థాలు పెట్టారో చెప్పి, బాగా తింటున్నానమ్మా.. నేనింటికి శెలవల్లో వచ్చినపుడు గుర్తు పట్టలేవు తెలుసా.. అంత లావై వస్తాను అంటూ నవ్వింది" అంటూనే ఆమె చీరకొంగుతో కళ్ళు వత్తుకుంది.

"ర్యాగింగ్ అంటూ సీనియర్లు ఏడిపిస్తున్న విషయాలు ఏమైనా చెప్పిందా?"

"లేదయ్యా.. అంటే ఏంటయ్యా.. చదువుకోడానికి వచ్చిన పిల్లల్ని ఏడిపిస్తారా? నాకు తెలీదయ్యా" అంది.

"మా అమ్మాయి ఈ విషయాలు మాకెప్పుడూ చెప్పలేదు సార్. చెప్తే మేము బాధపడ్తామని చెప్పి ఉండదు. దానికి దాని తమ్ముడితో చనువెక్కువ. ఇద్దరూ అక్కా తమ్ముళ్ళలా కాకుండా ప్రాణ స్నేహితుల్లా కలిసుండేవాళ్ళు. వాడికేమైనా చెప్పిందేమో తెలియదు" అన్నాడు తిరుపతయ్య.

"మీ అబ్బాయి వయసెంత ఉంటుంది?"

"శీను నాంచారి కన్నా నాలుగేళ్ళు చిన్నవాడు."

"ఏం చదువుతున్నాడు?"

"మొన్ననే ఇంటర్ పాసై హైద్రాబాద్‌లోని కాలేజీలో డిగ్రీలో చేరాడు. వాడికి మీలానే పోలీసాఫీసర్ కావాలని కోరిక. అందుకే ఇంజనీరింగ్ చదివిస్తానన్నా వద్దన్నాడు. డిగ్రీ పాసయ్యాక ఏవో పరీక్షలు రాస్తాడట."

"ఇప్పుడెక్కడ ఉన్నాడు?"

"ఇందాకటి వరకూ యింట్లోనే ఉన్నాడయ్యా. మీరొచ్చే ముందే బైటికెళ్ళాడు" అంది కామేశ్వరి

"మీ అబ్బాయిని పిలిపిస్తారా మాట్లాడాలి" అన్నాడు మురళీకృష్ణ.

"వాడి దగ్గర ఫోన్ ఉంది సార్. మీకు నంబర్ చెప్తాను. మీరే మాట్లాడి రమ్మని చెప్పండి" అన్నాడు తిరుపతయ్య.

అతను చెప్పిన నంబర్‌కి ఫోన్ చేసి, తనెవరో చెప్పి, తొందరగా యింటికి రమ్మని చెప్పాక తిరుపతయ్యతో "మీ అబ్బాయి ఈ ఫోన్‌ని ఎప్పటినుంచి వాడుతున్నాడు?" అని అడిగాడు.

"మా అమ్మాయికి మెడిసన్లో సీటొచ్చాక

# డియర్ మేఘా




మేఘా ఆకాష్, అరుణ్ ఆదిత్, అర్జున్ సోమయాజుల ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'డియర్ మేఘా. వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ పై అర్జున్ దాస్యన్ ఈ చిత్రాన్ని నిర్మించగా, సుశాంత్ రెడ్డి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఎమోషనల్ ప్రేమ కథగా వస్తున్న ఈ సినిమా ఏషియన్ సినిమాస్ ద్వారా నైజాంలో సెప్టెంబర్ 3న థియేటర్ల లోకి రానుంది. అత్యధిక కేంద్రాలలో డియర్ మేఘాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తున్నారు మేకర్స్. ఈ సినిమా నుంచి ఇప్పటికే రిలీజైన టీజర్, పాటలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. మంచి ఫీల్ గుడ్ లవ్ స్టోరీతో సెప్టెంబర్ 3న దాదాపు 300 థియేటర్లలో రిలీజ్ అవుతున్నట్టు చిత్ర నిర్మాత ప్రకటించడం జరిగింది. ఈ చిత్రానికి సంగీతం హరి గౌర అందించగా, సినిమాటోగ్రాఫర్ గా ఐ ఆండ్రూ వ్యవహరించారు.

వాడితో మాట్లాడటం కోసం ఓ ఫోన్ కొనింది. హాస్టల్ నుంచి వాళ్ళమ్మకో నాకో ఫోన్ చేయాలంటే యింట్లో కూడా ఓ ఫోన్ ఉండాలి కదా. అప్పటినుంచి ఆ ఫోన్ వాడి దగ్గరే ఉంది."

"మీ అమ్మాయి వాడే ఫోన్ ఏమైంది?"

"అది కింద పడి పగిలి ముక్కలైందని చెప్పారయ్యా. ప్రాణం లేని మా అమ్మాయిని చూసిన దుఃఖంలో మేమా ఫోన్ గురించి పట్టించుకోలేదయ్యా" అన్నాడు తిరుపతయ్య.

శీను వచ్చాక అతన్ని పరిశీలనగా చూశాడు మురళీకృష్ణ. చాలా అమాయకమైన మొహం.. దాదాపు పద్దెనిమిదేళ్ళ వయసొచ్చినా అతని మొహంలో లేతదనం పోలేదనిపించింది. యువకుల్లో ఉండే దుడుకుతనం కన్పించలేదు. చాలా నెమ్మదస్థుడిలా అన్పించాడు. భయస్థుడిలా కూడా.

"మా శీను కూడా వాళ్ళక్కలానే చాలా మెతక మనిషి. వేరేవాళ్ళ జోలికి వెళ్ళడు. తనేదో తన చదువేదో" అంది కామేశ్వరి.

శ్రీనివాస్‌ని కూడా మురళీకృష్ణ అవే ప్రశ్నలు అడిగాడు. "ర్యాగింగ్ గురించి నాకు తెలుసు సర్. ఇప్పుడది చాలా కామన్ అయిపోయింది. ఒకప్పుడు మెడికల్ ఇంజనీరింగ్ కాలేజీల్లోనే ఉండేది. ఇప్పుడు మా కాలేజీలో కూడా సీనియర్లు మమ్మల్ని ర్యాగ్ చేశారు సర్. కానీ అక్క ఎప్పుడూ తనని ర్యాగ్ చేస్తున్న విషయం చెప్పలేదు" అన్నాడు.

అక్క ఫోన్ పగిలిపోయి కన్పించడంతో దాని గురించి పట్టించుకోలేదని చెప్పాడు.

ఆ ఫోన్ ఎవరు తీసి పెట్టుకున్నారన్న విషయం తేలకపోవడంతో మురళీకృష్ణ ఈ విషయాన్ని అప్పటి హాస్టల్ వార్డెన్ని అడిగి కనుక్కో

**పిరికివారిని గెలుపు వరించదు**

**- జవహర్ లాల్ నెహ్రూ**



వాలని నిర్ణయించుకున్నాడు.

✦ ✦ ✦

ఆదివారం సాయంత్రం.. సౌజన్య డ్రెసింగ్ టేబుల్ ముందు కూచుని చాలా శ్రద్ధగా తయారౌతోంది. డాక్టర్ సాత్విక్ తనని ప్రేమిస్తు న్నాడని తెల్సినప్పటినుంచి ఆమె మేఘాల తేరు మీద తేలిపోతోంది. సాత్విక్ ఆ హాస్పిటల్లో జాయిన్ అయి నెల కూడా అయిఉండదు సౌజన్య అతని మోహంలో పడిపోయింది. ఎంత మృదు వుగా మాట్లాడతాడో నెమలీకతో పెదవులమీద సుతారంగా రాసినట్లు.. ఎంతందంగా నవ్వు తాడో చల్లని వెన్నెల చిరుజల్లులా కురిసినట్టు.. అతని కళ్ళలో ఆరాధన.. అతని చూపులో ఆకర్షణ..

సాత్విక్ తనంటే ఇష్టపడ్తున్నాడని అతని బాడీ లాంగ్వేజ్‌ని బట్టి తెలుస్తున్నా, ఆమె కొన్ని సార్లు గందరగోళానికి లోనయ్యేది. తనతో ఎంత ప్రేమగా మాట్లాడేవాడో, ఎంత సన్నిహితంగా మెలిగేవాడో తన స్నేహితురాళ్ళు విష్వానీతో, ఉనీషాతో కూడా అలానే ప్రవర్తించేవాడు. అటువంటి సమయాల్లోనే తనకనుమానం వచ్చేది. సాత్విక్ తన మీద చూపిస్తున్న శ్రద్ధ ప్రేమ వల్ల కాదేమో.. అది అతని స్వభావ మేమో.. అందరి విషయంలో అలానే ఉంటా డేమో అని.

అందుకే తన మనసులో అతనంటే ప్రేమ ఉన్నా తన స్నేహితురాళ్ళకు కూడా చెప్పలేదు. ఓ రోజు సాత్విక్ తనతో ఏదో మాట్లాడుతూ 'చాలా రోజుల్నుంచి మీకో విషయం చెప్పాలను కుంటున్నాను. తీరా చెప్పాక నా గురించి తప్పుగా అనుకోరుగా' అన్నాడు.

'అలా ఎందుకనుకుంటాను డాక్టర్? అసలు మీ గురించి మన హాస్పిటల్లో ఎవ్వరూ తప్పుగా అనుకోరు. మీకు రాముడు మంచి బాలుడు లాంటి పేరుందిగా' అంది తను.

'మీ కళ్ళు చాలా అందంగా ఉంటాయి తెలుసా? విరిసిన తెల్ల కలువ పువ్వుల్లా' అన్నాడు.

ఎంత సిగ్గుపడిపోయిందో.. మనసుకు నచ్చిన మగవాడు తన సౌందర్యాన్ని పొగిడితే ఎంత తీయటి అనుభూతి కలుగుతుందో ఆ రోజు మొదటిసారి అనుభవంలోకి వచ్చింది.

ఆ విషయం తన స్నేహితురాలు విష్వానీకి చెప్పాలనుకునేంతలోనే 'ఇన్నాళ్ళకు నా డ్రీం బాయ్ కలలోంచి లేచొచ్చి కళ్ళముందు ప్రత్యక్ష మైనాడే' అంది విష్వాని.

'ఎవరే ఆ డ్రీం బాయ్?' కుతూహలంగా అడిగింది.

'డాక్టర్ సాత్విక్.. ఎంత తియ్యగా మాట్లాడు తాడో కదా.. తెనే తొనల్లాంటి మాటలు.. ఐ లవ్ హిమ్' అంది.

ఆ మాట వినగానే తన గుండె జారి పోయింది. తన స్వంతం అనుకున్న వజ్రాన్ని వేరెవరో ఎత్తుకెళ్ళిపోతున్నట్టు..

గుండెని చిక్కబట్టుకుంటూ అడిగింది. 'అతను కూడా నిన్ను ప్రేమిస్తున్నాడా?' అని.

'లేదే. ప్రస్తుతానికి వన్ సైడెడ్ లవ్వే. కానీ అతని మాటల్ని, చేతల్ని బట్టి అతనికి నేనంటే ఇష్టమనే అన్పిస్తోంది. కానీ ఆ మనిషి బైట పడ్డేగా. వదుల్తాననుకున్నావా.. మెల్లగా నా ప్రేమలోకి లాగేయనూ' అంటూ నవ్వింది.

అప్పటిగ్గాని తన ప్రాణం కుదుటపడలేదు. హమ్మయ్య.. తన వజ్రాన్ని ఎవరూ స్వంతం చేసుకోలేదు. అదింకా అక్కడే ఉంది. తనకం దేంత దూరంలో..

సాత్విక్‌తో అదే సమస్య అనుకుంది. అతను ఏ అమ్మాయితో కొద్దిగా చనువుగా ఉన్నా అతను తనని ప్రేమిస్తున్నాడేమోనని ఆ అమ్మాయి పొరబడే అవకాశం ఉంది. ఈ విషయంలో విష్వానీని తప్పు పట్టడానికి లేదు అనుకుంది.

విష్వానీని ఎవరో ఖూనీ చేశారని తెల్సిన రోజు సాత్విక్ ఎంతటి దుఃఖానికి లోనైనాడో తనకు తెలుసు. అంత దుఃఖంలోనూ తననూ, ఉనీషాను ఎంతలా ఓదార్చాడో..

తనకూ ఉనీషాకు ప్రాణ స్నేహితురాల్ని కోల్పోయామన్న దుఃఖంతో పాటు, ఆమెకు జరిగినట్టే తమకూ హాని జరుగుతుందేమోనన్న భయం.. ప్రాణ భయం. నాంచారి చనిపో వడంలో తమ ముగ్గురి ప్రమేయమూ ఉంది. అందులోంచి ఒకరు హత్య చేయబడ్డారు. ఆ తర్వాత తమదే వంతేమోనన్న భయం..

'మీరు ముగ్గురూ ఓ జట్టులా తిరుగుతుంటే చూసి ఎంత సంతోషపడేవాడినో.. అసలు ముగ్గురూ మూడు శరీరాలు ఒక ఆత్మలా కన్పించేవాళ్ళు. అంత గొప్ప స్నేహం దొరకడం కూడా అదృష్టమే కదూ. విష్వాని లేకపోవడం మీ ఇద్దరికీ ఎంత బాధగా ఉంటుందో అర్థం చేసుకోగలను. మీ శరీరంలోంచి మూడో వంతు రక్తమాంసాల్ని ఎవరో కోసేసి తీసుకున్నట్టు' హత్య జరిగిన రోజు తమ ఇద్దర్నీ సముదాయిస్తూ అన్నాడు సాత్విక్.

అప్పటినుంచి తరచూ తన పక్కన కూచుని 'మీ నవ్వు చాలా అందంగా ఉంటుందని చెప్పానా.. అలా కళ్ళతో నవ్వడం మీకే చాతనవును. ఎందు కలా సీరియస్‌గా ఉంటారు? నవ్వండి' అంటూ తనను ఉత్సాహ పరిచేవాడు.

'మీరు మీ స్నేహితురాల్ని కోల్పోవడం ఎవ్వరూ పూడ్చలేనంత నష్టమే. కాదనను. నేను విష్వానీకి ప్రత్యామ్నాయం కాలేను కానీ ఆ ఖాళీని కొంతైనా పూరించగలను. నన్ను మీ ప్రాణ స్నేహితుల జాబితాలో చేర్చుకోండి ప్లీజ్' అంటూ చిలిపిగా నవ్వుతూ అడుగుతుంటే తను తన భయాల్ని, విచారాల్ని పక్కనపెట్టి ఎంత హాయిగా నవ్వేదో.

రెండ్రోజుల క్రితమే తన మనసు విప్పి 'ఐ లవ్ యూ' అని చెప్పాడు. తనకెంత సంతోష మనిపించిందో.. అంబరాన్ని అందుకున్నంత సంబరం..

'ఈ మాట కోసం ఎన్నాళ్ళనుంచి ఎదురు చూస్తున్నానో తెలుసా? నా జన్మ తరించింది. ఇన్నాళ్ళకు నా కోరిక ఫలించింది. మీ ప్రేమ పెన్నిధి దొరికింది' అంది పులకించిపోతూ.

'అదేంటీ.. నిన్ను ప్రేమిస్తున్నట్టు నీకు చెప్ప

**Puzzle-2 Answer**

అతను విమానం నుంచి పారాచూట్‌తో జంప్ చేసాడు. పారాచూట్ ఓపెన్ కాలేదు. కిందపడి మరణించాడు. అతని పక్కన ఉన్న ఓపెన్ చేయని పాకెట్ అదే!

మని విష్వానీకి ఓ రోజు చెప్పానే.. నీకు చెప్పలేదా? ఇన్నాళ్ళూ నీకా విషయం తెలుసనే అనుకుంటున్నా. స్త్రీ సహజమైన సిగ్గు వల్ల నువ్వు బైటపడటం లేదేమో అనుకున్నా. వేచి వేచి, ఇంక ఉండబట్టలేక ఈ రోజు నేనే నా ప్రేమను వెల్లడించాను' అన్నాడు.

'విష్వానీకి చెప్పారా? నాకు చెప్పలేదే. ఎప్పుడు చెప్పారు?' తను ఆశ్చర్యపోతూ అడిగింది.

'తను మర్డర్ కాబడటానికి దాదాపు ఓ నెల ముందనుకుంటాను. నీకు నేరుగా ఎలా చెప్పాలో తెలియక.. విష్వానీ ద్వారా రాయబారం పంపాను. ఐతే రాయబారి నీకు వర్తమానం చేరవేయలేదన్నమాట' అన్నాడు.

తను కొన్ని క్షణాలు ఆలోచించి చెప్పింది. 'మీకో విషయం చెప్పాలి. విష్వానీ కూడా మిమ్మల్ని ప్రేమించింది. మీ నుంచి ప్రేమను ఆశించింది. తీరా మీరు నన్ను ప్రేమిస్తున్నానని చెప్పడంతో చాలా హర్ట్ అయి ఉంటుంది. జెలసీ వల్ల నాకు చెప్పి ఉండదు. దాని తప్పు లేదు. ప్రేమించిన ఏ ఆడపిల్లయినా అలానే ప్రవర్తిస్తుంది.'

'నన్ను వేయి మంది ప్రేమించుగాక.. నా ప్రేమ మాత్రం ఈ దేవికే స్వంతం' అన్నాడు సాత్విక్. నరనరాల్లో తేనె ధారలు ప్రవహిస్తున్నంత తీయగా.. మధురంగా.. హాయిగా.. ఎంత బావుందో అతనలా అంటుంటే.. ఎంత బావుందో అలా వింటుంటే..

రెండ్రోజుల క్రితం తన జీవితంలోకి తెర్చుకున్న స్వర్గ ద్వారాలు ఎన్నెన్ని అందమైన అనుభూతుల్ని తనకు వరంగా ప్రసాదించాయో.. ప్రేమ ఇంత మత్తుగా ఉంటుందా.. ఇంత మైకంగా ఉంటుందా.. లోకంలో తామిద్దరే తప్ప మరెవ్వరూ లేనట్టు. ఇప్పుడు తనకు విష్వానీ లేదన్న దుఃఖం బాధించడం లేదు. అన్నీ మర్చిపోయేలా సాత్విక్ మాటలు మాయ చేస్తున్నాయి.

ఈ రోజు గ్రీన్ పార్క్ హెూటల్లో ఇద్దరూ కలిసి డిన్నర్ చేయాలని ప్లాన్ చేసుకున్నారు. సౌజన్య తన వాచ్‌లో టైం చూసుకుంది. ఆరున్నర కావస్తోంది. ఏడున్నరకల్లా హెూటల్లో లాంజ్‌లో తన కోసం ఎదురుచూస్తూ ఉంటానని చెప్పాడు. కూకట్‌పల్లి నుంచి వెళ్ళడానికి దాదాపు ముప్పావు గంట పట్టొచ్చు. రద్దీ ఎక్కువగా ఉంటే గంట కూడా పట్టొచ్చు.

సౌజన్య తన స్కూటర్ని స్టార్ట్ చేసి, రోడ్డు మీద దౌడు తీయించింది. తన కోసం ఓ వ్యక్తి ఎదురు చూస్తూ ఉంటాడనే భావనే ఎంత అందంగా ఉంటుందో కదా అనుకుంది. సాత్విక్ తనను ప్రేమిస్తున్న విషయం ఉనీషాకు చెప్పినపుడు మనస్ఫూర్తిగా ఎంత సంతోషపడిందో. 'నువ్వు చాలా లక్కీనే. నాకు పెళ్ళయింది కాబట్టి పోటీకి రాలేదు కానీ లేకపోతే నేనుకూడా సాత్విక్ వెంటబడి ఉండేదాన్ని' అంది. 'దటీజ్ ది చరిష్మా ఆఫ్ సాత్విక్. బట్ నౌ హి ఈజ్ మైన్' తను గర్వపడుతూ అంది.

సౌజన్య స్కూటర్ని పార్క్ చేసి గ్రీన్‌పార్క్ హెూటల్ లోపలికి వెళ్లింది. లాంజ్‌లో కూచుని ఉన్నాడు సాత్విక్. ఆమెను చూడగానే మృదువుగా నవ్వుతూ లేచి నిలబడ్డాడు.

"హాయ్.. లేట్ చేశానా? మీరొచ్చి చాలా సేపైందా? సారీ సారీ.. ట్రాఫిక్ ఎంత హారిబుల్‌గా ఉందో తెలుసా?" సాత్విక్ ఏమీ అనక

ముందే సౌజన్య గడగడా మాట్లాడసాగింది.

సాత్విక్ నవ్వి "ప్రేమించివ పడతి కోసం ఎదురు చూడటంలో ఉన్న ఆనందాన్ని ఇప్పటి వరకు అనుభూతి చెందాను. థ్యాంక్స్ ఫర్ లేట్ కమింగ్" అన్నాడు.

"మీరు ఎదురుచూస్తుంటారన్న కంగారులో చాలా ఫాస్ట్‌గా డ్రైవ్ చేస్తూ తీవ్రమైన ఒత్తిడిని అనుభూతి చెందాను. థ్యాంక్స్ ఫర్ వెయిటింగ్" సౌజన్య కూడా నవ్వుతూ అంది.

"మాటకు మాట అంటించడంలో నీ తర్వాతే ఎవరైనా'' ఆమె చేతిని పట్టుకుని ముందుకు నడుస్తూ అన్నాడు సాత్విక్.

బఫే అందబాటులో ఉన్న గదిలోకి ప్రవే శించారు. రెండో మూడో టేబుళ్ళు తప్ప మిగతా వన్నీ నిండిపోయి ఉన్నాయి. కబుర్లు చెప్పు కుంటూ తింటున్నవాళ్ళు, ప్లేట్లు పట్టుకుని తమ కిష్టమైన ఆహార పదార్థాల్ని ఎన్నుకుని, వాటిలోకి సర్వ్ చేసుకుంటున్న వాళ్ళు, హడావిడిగా తిరు గుతున్న సర్వర్లు.. చాలా కోలాహలంగా ఉంది.

ఓ టేబుల్ దగ్గరున్న కుర్చీల్ని లాక్కుని కూచు న్నారు. రెణ్ణిమిషాలాగాక ఇద్దరూ వెళ్ళి ప్లేట్లలో చికెన్ ఫ్రై, మటన్ రోగన్ గోష్, ఆలూ కర్రీ వేసుకుని వచ్చి కూచున్నారు. సర్వర్ వేడి వేడి రోటీల్ని బుట్టలో తెచ్చిపెట్టాడు. ఇద్దరూ మెల్లగా తింటూ, ఒకరి కళ్ళలోకి ఒకరు చూసుకుని నవ్వుకుంటూ, మధ్య మధ్యలో కబుర్లని నంజు కుంటూ.. సమయమే తెలియలేదు.

సాత్విక్ మటన్ బిర్యానీ తింటూ "చాలా బావుంది. నువ్వూ తెచ్చుకో" అన్నాడు.

"వద్దు. ఇప్పటికే హెవీ అయింది. చాలు. మీరు బిర్యానీ తినడం అయ్యాక ఇద్దరం వెళ్ళి ఐస్‌క్రీం తెచ్చుకుందాం" అంది సౌజన్య.

"ఇంతకూ పెళ్ళెప్పుడు?"

ఆ ప్రశ్న సాత్విక్ నుంచి సడన్‌గా రావ డంతో సౌజన్య కంగారు పడింది. "పెళ్ళా? ఎవరి పెళ్ళి?" అని అడిగింది.

"ఎవరి పెళ్ళి గురించో నాకెందుకు? నీ పెళ్ళి గురించే."

"ఏమో.. నాకేం తెలుసు? నన్ను చేసుకో




బోయేవాడి ఇష్టం. వాడెప్పుడంటే అప్పడే. నేనైతే ఇప్పటికిప్పుడు చేసుకుందామన్నా రెడీనే" అంది.

"ఏంటీ.. కాబోయే మొగుడ్ని వాడూ వీడూ అంటున్నావు? పెళ్ళి కాకముందే ఇలా అంటే పెళ్ళయ్యాక ఒరేయ్ గిరేయ్ అనేలా ఉన్నావే" నవ్వుతూ అన్నాడు.

"నా మొగుడు నాఇష్టం.. మీకెందుకు మధ్యలో."

"ఔన్లే.. మొగుడూ పెళ్ళాల మధ్యలో తల దూర్చకూడదు. తల బొప్పి కట్టే ప్రమాద ముంది."

"ఇంతకూ మీ పెళ్ళెప్పుడు?"

"నీ పెళ్ళి నా పెళ్ళి ఒకే రోజు జరిగితే బావుంటుంది కదా.. ఒకే వేదిక మీద.. వూహించు.. ఎంత అందమైన దృశ్యమో"

"చాల్లెండి పరాచికాలు" కోపంగా అంది.

"నేను మాట్లాడేది నీ నా పెళ్ళి గురించే సౌజీ.. చెప్పు. ఎప్పుడు చేసుకుందాం? పెద్ద వాళ్ళకు చెప్పాలిగా..మూహూర్తాలంటూ చూడాలిగా. మరీ ఆలస్యమైనా నేను తట్టు కోలేను" చిలిపిగా నవ్వుతూ అన్నాడు.

"ఇంకో మూడు నెలల్లో ఇంటర్న్‌షిప్ పూర్తవుతుందిగా. అప్పుడు చెబ్దాం పెద్దవాళ్ళకు. అప్పటి వరకూ సీక్రెట్ లవర్స్‌గానే ఉందాం."

"పెళ్ళీ పిల్లలూ, సంసార జంఝాటాలు, బరువుబాధ్యతలు.. వీటన్నిటికన్నా జీవితాంతం లవర్స్‌గా ఉండిపోతే బావుంటుంది కదా."

"చాల్లెండి. ఇంకాపండి. మీమాటలు బాకుల్లా గుండెల్లో గుచ్చుకుంటున్నాయి"మళ్ళా కోపంగా అంది.

"సారీసారీ..మీఆడపిల్లలకేమో ప్రేమకన్నా పెళ్ళి ముఖ్యం. మగపిల్లలకేమో పెళ్ళికన్నా ప్రేమ ముఖ్యం. పెళ్ళి ఎంత ఆలస్యమైతే అంత మంచిదనుకుంటారు. కానీ చివరకు గెలుపు మీ అమ్మాయిలదేగా. పెళ్ళీపెళ్ళీ అంటూ మా ప్రాణాలు తీస్తుంటారుగా."

"ఇందాకేగా మీకు తొందరగా ఉందన్నారు. అంతలోనే మాట మారుస్తారేం?"

"నేను చెప్పింది సాధారణమైన మగవాళ్ళ విషయం. నా ప్రేమ సాధారణం కాదుగా దేవీ. చాలా చాలా ప్రత్యేకం. నేను అందరిలాంటి మగవాణ్ణి కాదుగా సౌజీ. నీ పిచ్చివాణ్ణి. నువ్వు నా దేవేరివి. నేను నీ భక్తుణ్ణి. నేను చకోరాన్ని.. నువ్వు నా వెన్నెలవి.."

"చాలు చాలు మీ కవితావేశం.. తట్టుకో లేకుండా ఉన్నాను" అంటూ నవ్వింది.

"నీ ఇంటర్న్‌షిప్ అయ్యేవరకు ఆగడం కష్టం. మన గురించి మొదట మీ అమ్మానాన్నకు చెప్పు. వాళ్ళు ఒప్పుకుంటే చాలు. మన పెళ్ళయినట్టే."

"అదేంటి? మీ అమ్మానాన్న కూడా ఒప్పు కోవాలిగా"

"లేరు. ఉంటే తప్పకుండా ఒప్పుకునే వాళ్ళు."

"అంటే?"

"నా చిన్నప్పుడే యాక్సిడెంట్‌లో చని పోయారు. నేను అనాథాశ్రమంలో పెరిగాను."

సౌజన్యకు చాలా బాధనిపించింది. కానీ అతన్ని మంచి మూడ్‌లోకి తేవడంకోసం "మీరు చాలా గ్రేట్. ఎన్నోకష్టాల్నిఎదుర్కొని, ప్రస్తుతం గొప్ప స్థాయిలో ఉన్నారు. మీ జీవితం చాలా మందికి ఆదర్శం" అంది.

ఇద్దరూ గులాబ్జాంలో ఐస్‌క్రీం వేసుకుని తిన్నారు.

స్వీట్ కిళ్ళీ నములుతూ బైటికొచ్చారు. "ఈ రోజు నాకెంత సంతోషంగా ఉందో తెలుసా? టేస్టీ ఫుడ్‌తో కడుపు నిండింది. మీ సాన్నిధ్యంలో, మీ తీయని కబుర్లతో హృదయం నిండింది. అందమైన అనుభవం నాకు" అంది సౌజన్య.

"నీకూ కవిత్వం వచ్చేస్తుందే."

"మీ సావాస మహిమ" అంటూ నవ్వింది.

సమయం పది కావస్తోంది.

"జాగ్రత్తగా వెళ్తావుగా" అన్నాడు సాత్విక్.

# నో వే హెూమ్




మన దేశంలో కూడా ఎంతో క్రేజ్ ఉన్న చిత్రాల్లో మార్వెల్ మూవీస్ కూడా ఒకటి. సూపర్ హీరోస్ సినిమాలను ఎప్పటికప్పుడు సరికొత్తగా అందించే ఫ్రాంచైజ్ మార్వెల్ స్టూడియోస్ నుంచి ఇప్పటికే ఎన్నో చిత్రాలు ప్రపంచ బాక్స్ ఆఫీస్ ని కొల్లగొట్టాయి. అయితే వీరి నుంచి వచ్చిన "అవేంజెర్స్ ఎండ్ గేమ్" చిత్రం చాలానే రికార్డులు సృష్టించింది.

ఇప్పుడు దాని ట్రైలర్ రిలీజ్ రికార్డ్సని లేటెస్ట్‌గా వచ్చిన 'స్పైడర్ మ్యాన్ నో వే హెూమ్' చిత్రం ట్రైలర్ బ్రేక్ చేస్తుండడం గమనార్హం. ఒక్కరోజులో మొత్తం సోషల్ మీడియాలో అన్ని రికార్డ్సని ఈ ట్రైలర్ బ్రేక్ చేసింది. సోషల్ మీడియా అన్నింటిలో ఎండ్ గేమ్‌కు 289 మిలియన్ భారీ వ్యూస్ రాగా నో వే హెూమ్‌కి ఏకంగా 355.5 మిలియన్ వ్యూస్ వచ్చినట్టు తెలుస్తోంది.

ఎండ్ గేమ్ లాంటి సినిమా రికార్డ్‌ని బ్రేక్ చేసిన చిత్రంగా ఇది నిలిచింది. అయితే దీనికి కారణం ఎప్పుడు నుంచో ఈ ట్రైలర్ కోసం అంతా ఆసక్తిగా ఎదురు చూస్తుండడమే కాకుండా సోనీ పిక్చర్స్ నుంచి ముందే లీక్ అవ్వడంతో మరింత క్రేజ్ పెరిగింది. పైగా ఇది మల్టీవర్స్ కాన్సెప్ట్‌తో ఉండడం ముందు స్పైడర్ మ్యాన్ విలన్స్ అందరూ ఇందులో రానుండడం వంటి ఎన్నో ఆసక్తికరమైన విష యాలు దీనిపై ఎంతో క్రేజ్ తెచ్చిపెట్టాయి. అందుకే ఈ సినిమాకి ఇప్పుడు స్పెషల్ క్రేజ్ ఏర్పడింది.

**స్క్రీన్ ప్లే : హసిత్ గోలి**

**సినిమాటోగ్రాఫర్ : వేదారమన్ శంకరన్**

"మీ మాటలు గుర్తురానంతవరకు జాగ్రత్త గానే వెళ్ళగలను. గుర్తొస్తేనే మనసంతా మైకం కమ్మి.. కళ్ళుతిరిగి.." అంటూ నవ్వి "కంగారు పడకండి. జాగ్రత్తగానే వెళ్తాను" అంది.

ఇద్దరూ స్కూటర్ పార్కింగ్ వైపుకు నడిచారు. సౌజన్య స్కూటర్లాక్ తీస్తూ ఏదో కదలిక కన్పించి తలయెత్తి చూసింది. ఆమెకు కొద్దిదూరంలో ఉన్న సిమెంటు స్తంభం పక్కన ఎవరో నక్కి ఉండి తనను దొంగచాటుగా చూస్తున్నట్టనిపిం చింది.

సౌజన్య అటే దృష్టి నిలిపి నిలబడింది. ట్యూబ్‌లైట్‌దూరంగా ఉండటంతో ఆ స్తంభం దగ్గర వెల్తురు చాలా పల్చగా ఉంది. మసక మసగ్గా.. కొన్నిక్షణాలసేపు ఎదురుచూసినా ఎవ్వరూ కన్పించకపోవడంతో భ్రమపడి ఉంటాను అనుకుంటూ అటునుంచి దృష్టి మరల్చబోతున్న సమయంలో మళ్ళా నీడ ఏదో కదుల్తున్నట్టనిపించి చూసింది. స్తంభం చాటు నుంచి తల పక్కకు వొంచి చూస్తోంది.. నాంచారి.. పెదవులకు ఎర్రటి లిప్‌స్టిక్.. పెద వులమీద నవ్వు.. అదోలాంటి నవ్వు..

చప్పున భయమేసింది. తలతిప్పి సాత్విక్ వైపు చూసింది. అతను స్కూటర్ని స్టార్ట్ చేసి సౌజన్య కోసం ఆగిపోయి వెనక్కి తిరిగి చూస్తు న్నాడు.

"ఏంటీ? ఎనీ ప్రాబ్లెం?"సౌజన్య కళ్ళలో

భయాన్ని చూసిన సాత్విక్ అడిగాడు.

"నా.. నా.. నాంచారి" ఆమె గొంతులోంచి మాట పెగలడానికి కొంత సమయం పట్టింది.

"వ్యాట్.. నాంచారీనా.. నాంచారి ఎవరు? ఏం మాట్లాడుతున్నావో నాకర్థం కావడం లేదు. వస్తున్నా ఉండు" అంటూ సాత్విక్ తన స్కూటర్‌కి స్టాండ్ వేసి, సౌజన్య పక్కకెళ్ళి నిలబడ్డాడు.

సౌజన్య ఆ స్తంభం వైపు భయంభయంగా చూస్తూ "దాని వెనక దాక్కుని ఎవరో ఉన్నారు" అంది.

"ఎక్కడా? ఆ స్తంభం వెనకనా? ఉండు చూసొస్తాను" అంటూ సాత్విక్ స్తంభం దగ్గర కెళ్ళి దాని చుట్టూ తిరిగి చూశాడు. ఎవ్వరూ కన్పించలేదు.

"ఇక్కడెవరూ లేరు సౌజీ.. నీడలు కదిలినప్పుడు చూసి మనిషనుకుని భ్రమపడి ఉంటావు."

"లేదు. నేను స్పష్టంగా నాంచారి మొహాన్ని చూశాను."

"అసలీ నాంచారి ఎవరో మొదట చెప్పు."

"నేను సెకండ్ ఇయర్లో ఉన్నప్పుడు ఫస్టియర్లో జాయినైన నాంచారి తన గదిలో శవమై కన్పించింది. దేన్నోచూసి భయపడి గుండె ఆగి చనిపోయిందట."

"అంటే దాదాపు నాలుగున్నరేళ్ళ క్రితం జరిగిన సంఘటన. ఐనా ఎప్పుడో చనిపోయిన నాంచారి ఇప్పుడు కన్పించడమేమిటి? నాన్సెన్స్. కొంపదీసి అదేమైనా దయ్యమై కన్పించిందనుకుంటున్నావా ?"

"ఆ విషయం నాకు తెలియదు. కానీ నేను నాంచారి మొహాన్ని చూసిన మాట మాత్రం వాస్తవం. భ్రమ కాదు."

"సరే. అదే నిజమనుకున్నానీకు మాత్రమే ఎందుకు కన్పించింది? నాకెందుకు కన్పించలేదు? స్తంభం వెనక నుంచి బైటికెళ్ళడానికి మరో మార్గం లేదుగా. ఎవరైనా ఇటు వైపుకే రావాలి. నేను వెళ్ళి చూసినపుడు ఎవ్వరూ కన్పించలేదుగా. మనిషే ఐతే ఎలా మాయమౌతుంది?"

"ఏమో.. నాకూ అర్థం కావడం లేదు" పదే పదే ఆ స్తంభం వైపే చూస్తూ అంది.

"ఫర్గెటిట్ యార్. దాని గురించి ఆలోచించకు. యింటికెళ్ళి ప్రశాంతంగా పడుకో. రేపటికి అన్నీసర్దుకుంటాయి" అన్నాడు సాత్విక్.

"సరే.. బైబై" అంటూ సౌజన్య స్కూటర్ని ముందుకు పోనిచ్చింది.

దారి పొడుగూతా ఆమె భయపడుతూనే ఉంది. మళ్ళా నాంచారి మొహం కన్పిస్తుందేమోనని అప్రయత్నంగానే చీకటి మూలల్లోకి చూస్తోంది. విష్వానీకి మొదట నాంచారి కన్పించింది. ఆ తర్వాతే విష్వానీని ఎవరో హత్య చేశారు. ఇప్పుడు తనకు నాంచారి కన్పించింది కాబట్టి తనుకూడా హత్యకు గురికాబోతుందా? ఒకవేళ అదే నిజమైతే తన్ను తాను ఎలా కాపాడుకోవాలి? ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

ఆమెకు రాత్రి సరిగ్గా నిద్ర పట్టలేదు. మాగన్నుగా పట్టినా పీడకలలొచ్చి పలుమార్లు భయంతో లేచి కూచుంది.

✦ ✦ ✦

విష్వానీ మర్డర్ కేస్‌ని ఛేదించడం పెద్ద ఛాలెంజింగ్‌గా మారింది మురళీకృష్ణకు. పై

Puzzle-4

## ఇవన్నీ ఎక్కడివి?

**గార్డెన్ లోని లాన్ లో ఒక చోట అయిదు బొగ్గుముక్కలు, ఒక కారట్, ఒక హ్యాటు పడి ఉన్నాయి. అవి అక్కడకు ఎలా వచ్చాయి? బయటి నుంచి ఎవరూ రాలేదు.**

Answer Page no. 84

అధికార్ల నుంచి వత్తిడులు కూడా ఎక్కువ కాసాగాయి. ఏదో ఓ క్లూ దొరికిందనుకుని దాన్ని పట్టుకుని కొంతదూరం వెళ్ళగానే ఆ దారి మూసుకుపోతోంది. ఇన్నేళ్ళ సర్వీస్‌లో ఎప్పుడూ తనకిలాంటి క్లిష్టమైన కేస్ ఎదురుపడలేదు.

విష్వానీకి లవ్ ఎఫైర్ లేదు. ఆమెను ప్రేమించి, ఆమె చేత తిరస్కరించబడిన లవర్స్ కూడా ఎవరూ లేరు. మెళ్ళోని బంగారు గొలుసు, వ్యానిటీ బ్యాగ్‌లోని క్యాష్ చెక్కు చెదరకుండా ఉన్నాయి. కాబట్టి డబ్బుల కోసం జరిగిన హత్య కాదు. రేప్ జరగలేదు కాబట్టి హత్యకు మోటివ్ అది కూడా కాదు. ఆమెనే టార్గెట్ చేసి, హెచ్చరించి మరీ చంపారంటే మోటివ్ పాత పగేదో అయి ఉండాలి. ఆమెకు సంబంధించిన సమాచారాన్ని ఎంత తవ్వినా హత్య చేసేంతగా పగ పెంచుకునే దుర్మార్గాలేమీ ఆమె చేసినట్టు కన్పించడం లేదు. హాస్టల్లో ర్యాగింగ్‌కి పాల్పడటం హత్యకు పురిగొల్పేంత క్రైమ్ ఏమీ కాదు.

నాంచారి ఎలా చనిపోయిందో తెలిస్తే తప్ప ఈ చిక్కుముడి విడదీయటం కష్టం అనుకున్నాడు. నాంచారి ఎలా చనిపోయిందో ఎవ్వరూ చూడలేదు. తన రూంలో ఒంటరిగా ఉన్న సమయంలో చనిపోయింది. సంఘటన జరిగి నాలుగున్నరేళ్ళు దాటిపోయింది కాబట్టి మొబైల్ లోకేషన్ని బట్టి ఆ సమయంలో ఆమె రూంలో ఇంకెవరైనా ఉన్నారేమో కనుక్కుందామంటే అన్ని సంవత్సరాల డేటా మొబైల్ కంపెనీలు భద్రపరిచి పెట్టుకోవు.

ఒకవేళ నాంచారి చనిపోవడానికి విష్వానీనే కారణమనుకుంటే, దాన్ని మనసులో పెట్టుకుని, పగ పెంచుకుని, విష్వానీని చంపడానికి ఎవరికి అవకాశం ఉంది అని ఆలోచించాడు. నాంచారి వాళ్ళింట్లో వాళ్ళమ్మా నాన్నతో పాటు ఓ తమ్ముడు కూడా ఉన్నాడు. నెక్లెస్ రోడ్‌లో అంత మంది మనుషులు తిరుగుతుండగా ఓ అమ్మాయిని కత్తితో పొడిచి, బాడీని పొదల్లోకి లాగి పడేయాలంటే అది మగవాడి వల్లనే సాధ్యం. నాంచారి వాళ్ళ నాన్న అలా చేసి ఉండే అవకాశం ఉందా? తను చూసిన దాన్ని బట్టి తిరుపతయ్య అలాంటి పనులు చేయలేదు. మిగిలింది ఆమె తమ్ముడు శీను. వాడికి అక్కంటే చాలా ప్రాణం కాబట్టి విష్వానీని చంపడానికి అతనికి మోటివ్ ఉంది. కానీ అతను చాలా నెమ్మదస్థుడిలా, భయస్థుడిలా కన్పించాడు. అతను చేసి ఉంటాడంటే నమ్మకం కుదరడం లేదు.

ఎందుకైనా మంచిదనుకుని, ఓ కానిస్టేబుల్ని పిలిచి "నాంచారి వాళ్ళ తమ్ముడు శ్రీనివాస్ చదువుతున్న కాలేజీ తెల్సుగా. అతను హాస్టల్లో

ఉంటున్నాడు. అతనిమీద ఓకన్నేసి ఉంచండి. అతన్ని నీడలా ఫాలోఅయి, అతని యాక్టివిటీస్ ఏంటో నాకు రిపోర్ట్ చేయండి" అన్నాడు.

నాంచారి ఫోన్‌కి సంబంధించిన కాల్‌డేటా ఉన్న ఫైల్‌ని కానిస్టేబుల్‌తెచ్చి టేబుల్ మీద పెట్టడంతో మురళీకృష్ణ ఆ ఫైల్‌ని తెరిచి చూశాడు. గత ఆరు నెలలనుంచి ఆ ఫోన్‌కి ఔట్‌గోయింగ్ గానీ, ఇన్‌కమింగ్ గానీ కాల్స్ ఏమీ లేవు. ఫోన్ లొకేషన్ కోసం చూశాడు. విష్వానీకి మెసేజ్‌పంపించిన రోజు రెండు నిమిషాల సమయం వరకు మాత్రమే ఫోన్ యాక్టివ్‌గా ఉంది. దానికి ముందు, దాని తర్వాత అది స్విచాఫ్ చేయబడింది.

విష్వానీకి మెసేజ్ పంపించినపుడు ఫోన్ లొకేషన్ చూశాడు. చెర్లోపల్లి గ్రామం శివార్లలో ఉన్న శ్మశానంలో దాని లొకేషన్ చూపిస్తోంది. అంటే ఎవరైతే ఆ మెసేజ్‌ని పంపారో అది నాంచారి ఆత్మనే పంపినట్టు అనుకోవాలని, మొబైల్ని ఆమె సమాధివద్దకు తీస్కెళ్ళి స్విచాన్ చేసి, మెసేజ్ పంపించాక మళ్ళా స్విచాఫ్ చేసి ఉంటాడు. దీనివల్ల ఓ విషయం మాత్రం స్పష్టంగా అర్థమౌతోంది. విష్వానీ హత్యకు, నాంచారి మరణానికి మధ్య సంబంధం ఉంది.

నాంచారికి ఎవరైనా ప్రేమికుడున్నాడా? ఇదంతా అతను చేస్తున్నాడా? తను చెర్లోపల్లి గ్రామానికెళ్ళి నాంచారి వాళ్ళ అమ్మ నాన్నల్ని కల్సుకున్నప్పుడు ఈ కోణంలో దర్యాప్తు చేయ లేదు. తనకప్పుడా అనుమానం రాలేదు. మురళీ కృష్ణ కానిస్టేబుల్ని పిలిచి "నాంచారి వాళ్ళ తమ్ముడు శీనుని స్టేషన్‌కి పిల్చుకుని రా" అన్నాడు.

ఓ గంట తర్వాత శీనుని వెంటబెట్టుకొచ్చిన కానిస్టేబుల్ అతన్ని బైట కూచోబెట్టి లోపలికెళ్ళి మురళీకృష్ణతో చెప్పాడు. "సర్. శీనుని పిల్చు కొచ్చా. బైటున్నాడు. చాలా పిరిగ్గొడ్డులా ఉన్నాడు సర్. నన్ను చూడగానే చలిజ్వరం వచ్చిన వాడిలా వణికిపోయాడు. అతను పిల్లిని చూసినా బల్లిని చూసినా భయపడిపోయే బాపతని అతని క్లాస్ మేట్స్ చెప్పారు" అంటూ నవ్వబోయి, బాస్ ఎదు రుగా నవ్వడం మంచిది కాదని గుర్తొచ్చి, సీరి యస్‌గా మొహం పెట్టి "లోపలికి పంపమం టారా" అని అడిగాడు.

"వూ" అన్నాడు ఏదో ఆలోచనలో మునిగి ఉన్న మురళీకృష్ణ. అతనికి తను చెర్లోపల్లి వెళ్ళినప్పటి సంఘటన గుర్తొచ్చింది. వూర్లోకి పోలీస్ యూనిఫాంలో ఎవరో వచ్చారని తెలిస్తే రకరకాల పుకార్లు పుట్టిస్తారని తెలుసు కాబట్టి ఆ రోజు తను సివిల్ డ్రెస్‌లోనే వెళ్ళాడు. తను పోలీస్ అధికారినని పరిచయం చేసుకున్నప్పుడు తిరుపతయ్యగానీ అతని భార్యగానీ కంగారు పడలేదు. వాళ్ళ కళ్ళలో దుఃఖం తప్ప భయం కన్పించలేదు. కానీ శ్రీనివాస్‌కి తను పోలీస్ డిపార్ట్‌మెంట్‌నుంచి వచ్చిన వ్యక్తినని తెలియ గానే ఎంత భయపడ్డాడో.. ఎందుకు భయపడ్తు న్నాడు? నేరమేమైనా చేశాడా అని తనకు అను మానం కూడా వచ్చింది. కానీ వాళ్ళమ్మ 'నాంచా రిలానే మా అబ్బాయి కూడా చాలా పిరికోడు. ప్రతిదానికీ భయపడ్తాడు' అని చెప్పాక అది అతని స్వభావమని అర్థం చేసుకున్నాడు.

శ్రీనివాస్ లోపలికి రావడంతో "హలో శీను.. ఎలా ఉన్నావు? రా కూచో" అని సాద రంగా పలకరించాడు.

"బావున్నాను సార్" అన్నాడు శీను.

అతను బెదురు కళ్ళతో గదినంతా పరికించ

డాన్ని గమనించి "రిలాక్స్‌డ్‌గా కూచో. నాంచా రికి సంబంధించిన మరికొంత సమాచారం అవసరమై నిన్ను పిలిపించాను" అన్నాడు మురళీకృష్ణ.

"ఇంకా ఏమున్నాయి సార్ చెప్పడానికి? మీరు మా యింటికొచ్చిన రోజు అన్నీ అడిగి తెల్సుకున్నారుగా" అన్నాడు శీను.

"ఓ విషయం అడగాలనుకుని కూడా మీ అమ్మానాన్నల ముందు అడగడం బావుండదని అడగలేదు. నువ్వూ మీ అక్క నాంచారి ఫ్రెండ్స్‌లా ఉండేవారని కదా చెప్పారు."

"అవును సార్"

"మీ అక్కకు ఎవరైనా బాయ్‌ఫ్రెండ్ ఉన్నాడా?"

"లేదు సార్. మా అక్కకు అలాంటివి అస్సలు ఇష్టం ఉండేవి కావు. తన స్నేహితురాళ్ళలో ఎవరికైనా బాయ్‌ఫ్రెండ్స్ ఉన్నాడని తెల్సినా వాళ్ళను మందలించేది. చదువుకునే వయసులో చదువుతప్ప మరో వ్యాపకం ఉండకూడదని అక్క బలంగా విశ్వసించేది."

"మీ అక్క నీతో ఎంత క్లోజ్‌గా ఉన్నా అన్ని విషయాలూ నీతో పంచుకోవాలని లేదుగా. ఆడ పిల్లలు తమ బాయ్‌ఫ్రెండ్స్‌కి సంబంధించిన విషయాల్ని చాలా సీక్రెట్‌గా ఉంచుతారు. అలా నాంచారి నీకు తెలియకుండా సీక్రెట్‌గా బాయ్ ఫ్రెండ్‌ని కలిగి ఉండే అవకాశం ఉందిగా."

"అటువంటి అవకాశం లేదు సార్. అక్క యింటర్ వరకు మా వూళ్లోనే ఉంది. మెడి కల్‌కాలేజీలో సీటొచ్చాకే హాస్టల్లో చేరింది. మాది పల్లెటూరు సార్. మీరూ చూశారుగా. అటువంటి విషయాలు ఎక్కువ రోజులు దాగవు. మా అక్క బుక్ వార్మ్ సార్. అలా చదవబట్టే తనకు ఎంసెట్లో మంచి ర్యాంక్ వచ్చి మెడికల్ కాలేజీలో ఫ్రీసీట్ దొరికింది. బాయ్ ఫ్రెండ్లున్న అమ్మాయిలకు చదువుమీద అంత శ్రద్ధ ఉండదు కదా సార్" అన్నాడు శీను.

మురళీకృష్ణ కొన్ని క్షణాలు ఆలోచించాక "నిజమే నువ్వు చెప్పింది. సరే నువ్వెళ్ళు. అవసర మైతే మళ్ళా పిలుస్తాను. స్టేషన్‌కి రావడానికి భయపడకు. మేమూ మీలాంటి మనుషులమే. రాక్షసులంకాదు. నేరస్థుల విషయంలో కటు




వుగా ప్రవర్తిస్తామేమో కానీ నీలాంటి మంచి వాళ్ళతో ఫ్రెండ్లీగానే ఉంటాం. చూశావుగా" అన్నాడు.

శీను అతనికి థ్యాంక్స్ చెప్పి వెళ్ళిపోయాక, మురళీకృష్ణ మెడికల్ కాలేజీకి బయల్దేరాడు. హాస్టల్లో నాంచారితో పాటు రూం పంచుకున్న ఇద్దరమ్మాయిలు అపర్ణ, వైదేహి ఇప్పుడు ఫైన లియర్‌లో ఉన్నారు. ప్రిన్సిపాల్ పర్మిషన్‌తో మురళీకృష్ణ వాళ్ళిద్దర్నీపిలిచి మాట్లాడాడు.

"నాంచారి స్వభావం ఎలాంటిది?"అని అడిగాడు.

"మేము తనతో కల్సి ఉంది పదిరోజులే

సర్. రూంలో చేరిన రెండోరోజు నుంచే నేనూ అపర్ణ బాగా క్లోజ్ అయిపోయాం. కానీ నాంచారి మాతో సన్నిహితంగా ఉండేదికాదు. కలుపుగోలు మనిషి కాదు. క్లాస్ రూంలో పాఠాలు వినడం, మెస్లో భోంచేయడం, రూంలో చదువుకోవడం.. ఇదే తన దినచర్య. సరదాగా ఉండేది కాదు. ఎప్పుడు చూసినా ఏదో ఒకటి చదువుతూనే ఉండేది" అంది వైదేహి.

"ఫోన్‌లో ఎవరెవరితో మాట్లాడేది?"

"వాళ్ళమ్మతో తమ్ముడితో మాట్లాడేది. అంతే"

"బాయ్‌ఫ్రెండ్?"

"నో వే సర్. మీరు నాంచారిని చూడలేదు కదా. పల్లెటూరి గొడ్డు.. డ్రెస్సెన్స్ లేదు.. బ్యూటీ సెన్స్ అస్సలుకే లేదు. మొహానికి క్రీములూ పౌడర్లూ రాయాలన్న ధ్యాస కూడా ఉండేది కాదు. జుట్టుకి కొబ్బరినూనె దట్టంగా పట్టించి, బిర్రుగా జడ వేసుకుని కాలేజీకొచ్చేది. సీనియర్లు దాన్నిచూసి ఎగతాళి చేసినా పట్టించుకునేది కాదు. పుస్తకాల పురుగు. చదువు తప్ప మరో దానిమీద ధ్యాసలేని మనిషి. దాన్నెవరు ప్రేమిస్తారు సర్.. అందునా ఈ రోజుల్లో.." అంది అపర్ణ.

ఆ అమ్మాయి చాలా అందంగా ఉంది. ఫ్యాషనబుల్‌గా కూడా ఉంది.

"మీరిద్దరూ ఒకేసారి శెలవపెట్టి యిళ్ళకెందుకెళ్ళాల్సి వచ్చింది?" అని అడిగాడు.

"ఒకేసారి వెళ్ళలేదు సర్. మొదట నేను వెళ్ళాను. మా నాన్నగారికి బాగోలేదని ఫోన్ వస్తే ఆ రోజు సాయంత్రమే బయల్దేరి వెళ్ళాను. మరునాడు సాయంత్రం అపర్ణ వూరికెళ్ళింది" అంది వైదేహి.

అతను అపర్ణవైపు తిరిగి "నువ్వెందుకు వెళ్ళావు?" అని అడిగాడు.

"వైదేహి ఉన్నన్ని రోజులు నాకు అమ్మానాన్న ఎక్కువ గుర్తుకు రాలేదు సర్. వైదేహి వెళ్ళిపోయాక బాగా ఒంటరితనం ఫీల్ అయ్యాను. హోంసిక్ అన్పించింది. నాంచారి అంటీముట్టనట్టు ఉండేది. అందుకే మావూరెళ్ళి వైదేహి తిరిగొచ్చాక నేనూ వచ్చాను" అంది అపర్ణ.

"నువ్వెళ్ళిన రోజు రాత్రేగా నాంచారి చనిపోయింది. ఏం చూసి భయపడి చనిపోయి ఉంటుందని నీ అనుమానం?"

"నాంచారి స్వతహాగా చాలా పిరికిది సర్. దానికి చీకటన్నా, ఒంటరిగా ఉండాలన్నా భయం. అకారణమైన భయం కూడా ఓ మానసిక జబ్బే సర్. అలాంటివాళ్ళు ఏదో నిజంగా కన్పిస్తేనే భయపడాలని ఏమీలేదు. ఏదో ఉందన్న భ్రమలో కూడా భయపడవచ్చు. ఐనా మా హాస్టల్ గదుల్లో భయపడటానికి ఏం ఉంటాయని సర్? నేను వూరెళ్ళేముందు దాన్ని పక్క రూంకెళ్ళి పడుకోమని సలహా ఇచ్చాను. మొహమాటస్తురాలు. అలా పక్క రూంకెళ్ళి పడుకున్నా బతికుండేది."

"ఎందుకు చీకటంటే భయం?"

"వాళ్ళ యింటి దగ్గర్లో పెద్ద రావి చెట్టు ఉందట. దానిమీద దయ్యాలుంటాయని వూళ్ళో

**Puzzle-3 Answer**

ఆంథోనీ, క్లియోపాత్రలు మనుషులు కాదు. అవి గోల్డ్ ఫిష్. పిల్లి అక్వేరియంని తోసేస్తే అది కింద పడి పగిలిపోయింది. చేపలు చచ్చిపోయాయి.

అందరూ అనుకుంటూ ఉంటారట. చీకటి పడితే చాలు ఆ చెట్టు చుట్టుపక్కలకెవరూ వెళ్ళ డానికి సాహసించరట. చిన్నప్పటినుంచి ఆ మాటలు వినీ వినీ దాని మెదళ్లో దయ్యాలంటే భయం ఏర్పడిపోయి ఉంటుంది. చీకట్లోనే దయ్యాలు తిరుగుతుంటాయని నమ్ముతారు కాబట్టి చీకటన్నా భయం ఉండి ఉంటుంది."

"మీ సీనియర్స్ మిమ్మల్ని ర్యాగ్ చేసేవాళ్ళట కదా. ర్యాగింగ్ వల్ల నాంచారి మానసికంగా ఏమైనా కుంగుబాటుకు లోనై ఉండే అవకాశం ఉందా?"

"మేం ఫ్రెషర్స్‌గా జాయినైనప్పుడే ర్యాగింగ్ జరుగుతుందని మా అందరికీ తెలుసు సర్. దానికి మేమందరం మానసికంగా సిద్ధంగానే ఉన్నాం. నాంచారితో పాటు మా ఇద్దర్నీ కూడా సీనియర్లు ర్యాగింగ్ పేరుతో బాగా ఏడ్పించారు. కొన్ని రోజుల తర్వాత వాళ్ళే మాకు స్వంత సిస్టర్స్‌లా క్లోజ్ అయ్యారు. ర్యాగింగ్‌కి నాంచారి చావుకి ఏదో సంబంధం ఉంటుందని నేననుకోను" అంది వైదేహి.

అతనికి మళ్ళా నాలుగురోడ్ల కూడలిలో నిల బడి ఉన్నట్టనిపించింది. ఎటెళ్ళాలి? ఏ దారిలో వెళ్తే తను విష్వానీ మర్డర్ కేస్‌ని పరిష్కరించ గలడు? మురళీకృష్ణ తీవ్రంగా ఆలోచిస్తూనే స్టేషన్ చేరుకున్నాడు.

✦ ✦ ✦

ఆదివారం ఉదయం..

సౌజన్య సాత్విక్‌కి ఫోన్ చేసింది. "ఈ రోజు లంచ్‌కి మా యింటికి ఆహ్వానిస్తున్నాను. మా అమ్మా నాన్నలకు మన గురించి చెప్పాను. మిమ్మల్ని కల్సుకోవాలని తహతహలాడ్తున్నారు. నాచెల్లి ఐతే మరీను. కాబోయే బావగార్ని చూడా లని దానికెంత తొందరో" అంది.

"ఈ రోజే రావాలా? ఏంటీ ఈ రోజు స్పెషల్?"

"రెండు స్పెషల్స్.. ఒకటి ఈరోజు తిథుల ప్రకారం చాలా మంచిరోజట. నాన్నచెప్పాడు. రెండు ఈ రోజు వంటంతా నాదే. అమ్మను కిచెన్లోకి రావొద్దని చెప్పాను."

"అబ్బో.. ఈ రోజు చెఫ్‌గా మారాలని ఎందు కనిపించిందో?"

"కాబోయే శ్రీవారికి నా పాకశాస్త్ర ప్రావీ ణ్యత ఏమిటో చూపించాలన్న తాపత్రయం. నాకు జబ్బులకు మందులివ్వడమే కాదు, ఆక లిగా ఉన్నవాళ్ళకు రుచిగా వండిపెట్టడం కూడా తెలుసని మీకు తెలియాలిగా" అంటూ నవ్వింది.

"నాకూ వంట చేయడం వచ్చు. మన పెళ్ళ యితే నిన్నొక్కదాన్నేకిచెన్లో మగ్గనిస్తానా? సగం పని నేను కూడా పంచుకుంటా"

"ఓహ్.. మరిచేపోయా.. మీరు ఐడియల్ హజ్బెండ్ కదూ"

"యింకా కాలేదు.. కాబోయే అని వాక్యాన్ని సరిదిద్దాలనుకుంటా. యింతకూ ఈ రోజు ఏమేం వంటకాలు చేయాలనుకుంటున్నావు?"

"నేనేమీ అనుకోవడడం లేదు. మీకేమేం తినాలని ఉందో కనుక్కుని వాటినే వండాలని

ప్లాన్."

"యిందాకే బిరుదిచ్చావుగా. ఐడియల్ హజ్బెండ్ అని. నువ్వేది తినిపించాలనుకుంటావో అదే ఇష్టంగా తింటాను. నీ ఇష్టమే నా ఇష్టం."

"సరే ఐతే. చికెన్ ఇగురు, కొర్రమీను ఫిష్ ఫ్రై, దోసకాయ పప్పు, టమేటా చారు, అప్ప డాలు.. చాలా?"

"చాల్చాలు.. వింటుంటునే నోరూరు తోంది."

"ఒంటిగంటకల్లా వచ్చేయండి. వంట రెడీగా ఉంటుంది. భోజనాలు చేశాక కొద్దిసేపు అమ్మా నాన్నల్తో మాట్లాడి వెళ్ళిపోదురుగానీ" అంది.

నాన్నను మార్కెట్‌కి పంపించి కేజి స్కిన్‌లెస్ చికెన్, దాంతోపాటు కేజీన్నర బరువున్న కొర్ర మీను చేపని వేపుడుకి సరిపడా పల్చటి ముక్క లుగా కొట్టించి తెప్పించింది. చికెన్ ముక్కల్ని, ఫిష్ ముక్కల్నిశుభ్రంగా కడిగి, మసాలా రాసి, అరగంటసేపు మారినేట్ చేసింది.

నాలుగు బర్నర్లున్న స్టౌవ్.. ఒకదానిమీద కుక్కర్‌లో దోసకాయ పప్పు పెట్టింది. మరోదాన్లో మిరియాలు వేసిన టమేటా చారు. మూడోదాన్లో చికెన్ ఇగురు కూర వండింది. ఫిష్ ఫ్రై మాత్రం భోజనం చేయడానికి పదినిమిషాల ముందు చేసి వేడివేడిగా వడ్డిస్తే బావుంటుందని ఆ ఐటెంని పక్కన పెట్టింది.

మొబైల్లో టైం చూసుకుంది. పన్నెండున్నర.. కుక్కర్‌లో అన్నం పెట్టేసి, బాత్రూంలోకి దూరి తలారా స్నానం చేసింది. సాత్విక్‌తో కలిసి షాపింగ్‌కి వెళ్ళినపుడు కొన్న డ్రెస్ తీసుకుని వేసుకుంది. ఆ రోజు సాత్విక్‌కి ఆ డ్రెస్ చాలా బాగా నచ్చింది.

సమయం ఒంటిగంట.. సాత్విక్‌కి ఫోన్ చేసింది. "ఎక్కడున్నారు? యింట్లో అందరూ మీకోసం ఎదురుచూస్తున్నారు?"

"జస్ట్ మీ యింటికి వందగజాల దూరంలో ఉన్నా. యింకో టూ మినిట్స్. ఐ విల్బీ దేర్" అన్నాడు సాత్విక్.

మూడు నిమిషాలు కాకముందే డోర్ బెల్ మోగితే సౌజన్య లేడిపిల్లలా గెంతుతూ పోయి తలుపు తీసింది.

ఎదురుగా నిలబడి ఉన్న అపురూప సౌంద ర్యాన్ని చూసి సాత్విక్ కొన్ని క్షణాలు మంత్ర ముగ్ధుడిలా నిలబడిపోయాడు.

"రండి" అని సౌజన్య అనడంతో మత్తు లోంచి బైటపడి లోపలికి నడిచాడు. నాన్నని అమ్మని పరిచయం చేశాక చెల్లిని పరిచయం చేస్తూ "ఇది మిమ్మల్ని అల్లరి పట్టిస్తానని శపథం చేసింది. అసలే కోతి. ఎందుకైనా మంచిది దీంతో జాగ్రత్తగా ఉండండి" అంది.

సాత్విక్ సోఫాకి ఎదురుగా ఉన్నకుర్చీలో కూచున్నాడు. సౌజన్య వాళ్ళ అమ్మానాన్న సోఫాలో కూచుని, అతని గురించిన సమాచారం సేకరించే పనిలో పడ్డారు. సౌజన్యవాళ్ళ చెల్లి మాత్రం అతన్ని ఎలా ఆటపట్టించాలనే విషయం ఆలోచిస్తూ అమ్మానాన్నకు కొద్దిగా ఎడంగా కూచుంది.

"మీరు మాట్లాడుతూ ఉండండి. ఫిష్ ఫ్రై చేసేస్తాను. పదినిమిషాల్లో భోజనాలు వడ్డిస్తాను" అంటూ సౌజన్య కిచెన్లోకి వెళ్ళింది

పెనం మీద నూనె వేసి చేప ముక్కల్ని ఫ్రై చేస్తూ అమ్మా నాన్నలకు సాత్విక్ నచ్చిఉంటాడా లేదా అని ఆలోచించింది. నచ్చకపోవడానికి

ఆస్కారమే లేదు. మనిషి సలక్షణంగా ఉంటాడు. స్ఫురద్రూపి.. ఆరడుగుల అందగాడు. యండి చేశాడు. డాక్టర్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. ఇంకేం కోరుకుంటారు ఎవ్వరైనా.. అనుకుంటున్నంతలో తన మొబైల్‌కి ఏదో మెసేజ్ వచ్చినట్టు శబ్ధం వచ్చింది. చేప ముక్కల్ని ఓ సారి తిప్పాక, ఫోన్‌లో మెసేజ్ తెరిచి చూసింది. 'యూ ఆర్ లుకింగ్ గార్జియస్.. దివి నుంచి దిగొచ్చిన దేవతలా చాలా అందంగా ఉన్నావు. ఐ యాం సో లక్కీ' అని సాత్విక్ నుంచి వచ్చిన మెసేజ్. ఆమె పెదవుల మీద అనాయాసంగానే తృప్తితో కూడుకున్న చిర్నవ్వు మెరిసింది. 'నేనూ అదృష్టవంతు రాల్నే. మీలాంటి సుగుణాభిరాముడు భర్త కాబోతున్నందుకు' అంటూ తిరిగి మెసేజ్ చేసి ఫ్రై అయిన చేపముక్కల్ని గిన్నెలోకి తీసి, డైనింగ్ టేబుల్ మీద పెట్టింది.

చెల్లి సాయంతో ఐదు నిమిషాల్లో డైనింగ్ టేబుల్ మీద గిన్నెలన్నీ సర్దేసి సాత్విక్ ఎదురుగా నిలబడి "భోజనం రెడీ.. రండి.. నా చేతి వంట ఎలా ఉందో చవి చూద్దురు గానీ"అంది నాట కీయంగా.


"మా అమ్మాయి చాలా బాగా వంట చేస్తుంది.. నాకన్నాబాగా" అంది అమ్మ.

"ఈమాట మనం అంటే సరిపోదుగా అమ్మా.. అతిథిదేవుళ్ళ నోటినుంచి రావాలిగా" అంది సౌజన్య.

అందరూ డైనింగ్ టేబుల్ దగ్గర కూర్చున్నాక, సౌజన్య వడ్డించబోతున్నప్పుడు సాత్విక్ "ఇప్పటి వరకూ వంటచేసి అలసిపోయింది చాలదా? నువ్వూ కూచో.. ఎవరికేది కావాలంటే వాళ్ళు వడ్డించుకుంటారుగా" అన్నాడు.

"పర్లేదులెండి. నేను తర్వాత తింటాను" అని సౌజన్య అన్నా అతను ఒప్పుకోలేదు.

"నువ్వుకూడా అబ్బాయి పక్కన కూచో అమ్మా. నువ్వు తింటూనే అతనికేం కావాలో చూసుకోవచ్చుగా" అని నాన్న అనడంతో సాత్విక్ పక్కన కూచుని కంచంలో కొద్దిగా అన్నం పెట్టుకుని పప్పు వడ్డించుకుని రెండు ఫిష్ ముక్కలు వేసుకుంది. ఆమెకు తన తిండి మీద ధ్యాసలేదు. ధ్యాసంతా సాత్విక్ ఏం తింటున్నాడు, అతని ప్లేట్లో ఏం వడ్డించాలనే దాని




మీదే. అతను చాలుచాలు అన్నప్పుడల్లా 'నా వంట బాగోలేదా?' అంటూ బుంగమూతి పెడ్తోంది. 'చాలా రుచిగా ఉంది' అనడం ఆలస్యం 'ఐతే మరికొద్దిగా తినండి' అంటూ కొసరికొసరి వడ్డిస్తోంది.

భోజనాలయ్యాక వాళ్ళందరూ మళ్ళా సోపాలమీద సెటిలై కబుర్లలో పడ్డారు. సౌజన్య చెల్లి సాయంతో అంట్లగిన్నెలన్నీ తీసి సింక్‌లో వేసింది. చేతులు కడుక్కుని హాల్లోకి వెళ్ళబోతున్నప్పుడు మళ్ళా మొబైల్లో ఏదో మెసేజ్ వచ్చినట్టు శబ్దం వచ్చింది. సాత్విక్ మరో మెసేజ్ ఇచ్చి

ఉంటాడని సంబరపడుతూ చూసిన సౌజన్య స్క్రీన్ మీద నాగుపామును చూసినట్టు భయంతో వణికిపోయింది. మెసేజ్ నాంచారి నుంచి. ఆ అమ్మాయి నెంబర్ తన మొబైల్లో సేవ్ అయి ఉంది. తనే డిలీట్ చేయడం మర్చిపోయింది. 'నేనెలా చనిపోయానో నీకు తెలుసు.. నువ్వెలా చనిపోబోతున్నావో నీకు తెలుసా? నాకు తెలుసు.. నీకు ఎక్కువ సమయం లేదు.. తయారుగా ఉండు' అని మెసేజ్.

ఆమెకు వొళ్ళంతా చెమటతో తడిచిపోయింది. భయం వెన్నులోంచి పాకుతోంది. కాళ్ళు వొణుకుతున్నాయి. స్పృహ తప్పుతుందేమో అన్పించి కిచెన్ గట్టుని పట్టుకుని నిలబడింది.

"యింకా కిచెన్లో ఏం చేస్తున్నావు? రా.. వచ్చి కూచో" అని అమ్మపిలవడంతో "వస్తున్నా అమ్మా" అంటూ బదులిచ్చింది. మొహానికి పట్టిన చెమటను తుడుచుకుని, జుట్టుని సవరించుకుని, పెదవులమీద నవ్వుని అతికించుకుని హాల్లోకి నడిచి, అమ్మపక్కన కూచుంది.

ఆమె మొహంలో కళ తప్పిన విషయం సాత్విక్ ఒక్కడే గమనించాడు. వాళ్ళతో మాట్లాడుతూనే 'ఎనీథింగ్ రాంగ్?' అని మెసేజ్ ఇచ్చాడు. ఆమె మెసేజ్ చదివింది కానీ జవాబు ఇవ్వలేదు.

అతను వెళ్ళడానికి లేచినిలబడి, ఆమె అమ్మానాన్నల దగ్గర శెలవు తీసుకుంటూ సౌజన్యతో "బైటిదాకా తోడొస్తావా?" అని అడిగాడు.

సౌజన్య తండ్రివైపు అనుమతి కోరుతూ చూసింది. "వెళ్ళమ్మా. అబ్బాయి నీతో ఏమైనా మాట్లాడాలనుకుంటున్నాడేమో" అన్నాడతను.

ఇద్దరూ బైట పార్క్ చేసి ఉన్న స్కూటర్ని సమీపించేవరకు ఏమీ మాట్లాడుకోలేదు. "ఇప్పుడు చెప్పు. ఏమైంది? సడన్గా ఎందుకు గ్లూమీగా అయిపోయావు?" అని అడిగాడు.

"ఏంలేదు" కళ్ళలో కదులాడుతున్న భయాన్ని కప్పిపుచ్చుకోడానికి ఆమె కళ్ళు కిందికిదించి మాట్లాడింది.

"నాక్కాకపోతే ఎవరికి చెప్తావు? నేను నీక్కాబోయే భర్తను. నీ కష్ట సుఖాలు. బాధలూ భయాలు.. అన్నీ నా బాధ్యతే. ఏం జరిగిందో చెప్పు" ఆమెను అనునయిస్తూ అడిగాడు.

అతనలా అనగానే ఆమెకు కన్నీళ్లు పొంగుకొచ్చాయి. తనకొచ్చిన మెసేజ్ని తెరిచి, ఫోన్ అతని చేతికిచ్చింది.

ఆ మెసేజ్ చదవగానే సాత్విక్ అప్రమత్తమయ్యాడు. "మనం పోలీసుల దగ్గరకు వెళ్ళడం అవసరం. స్కూటరెక్కు. కంప్లెయింట్ చేద్దాం" అన్నాడు.

"వద్దొద్దు" కంగారుగా అంది.

"ఎందుకొద్దంటున్నావు? విష్ణవికి కూడా ఇలాంటి మెసేజ్ వచ్చిందని చెప్పావుగా. మెసేజ్ వచ్చాకేగా ఆమె మర్డర్ జరిగింది. ఈజీగా తీస్కో కూడదు. మీ యింట్లో వాళ్ళకు కూడా చెప్పడం మంచిది. నీ విషయంలో జాగ్రత్తలు తీసుకుంటారు. పోలీసులకు కూడా చెప్పడం అవసరం."

"వద్దు. నా మాట వినండి. మా యింట్లో వాళ్ళకు కూడా చెప్పొద్దు. టెన్షన్ పడ్తారు. అసలే నాన్నకు హార్ట్ ప్రాబ్లం ఉంది. నేను జాగ్రత్తగా ఉంటాను. అప్పుడే పోలీసుల దాకా వెళ్ళొద్దు" అంది.


అమర్

"సరే. నీఇష్టం. నువ్వు మాత్రం జాగ్రత్తగా ఉండు. చిన్న అనుమానమొచ్చినా నాకు ఫోన్ చేయి. పోలీసుల దగ్గరకు వెళ్ళడం గురించి మరోసారి ఆలోచించు" అన్నాడు.

✦ ✦ ✦

సౌజన్య ఓ వారం శెలవుపెట్టి, గడప దాటకుండా యింట్లోనే ఉంటోంది. మూడ్రోజుల తర్వాత సాత్విక్ వీడియో కాల్ చేశాడు. "ఎవడికో భయపడి యిలా యింట్లో దాక్కోవడం కరెక్ట్ కాదు సౌజీ. అలా ఎన్నాళ్ళు దాక్కుంటావు? వారం తర్వాతైనా డ్యూటీకి రావాలి కదా. ఇప్పటికైనా మించిపోయింది లేదు. పోలీస్ కంప్లెయింట్ ఇవ్వడం మంచిది"అన్నాడు.

"వద్దొద్దు. నాకొచ్చిన మెసేజ్ పోలీసులకు చూపిస్తే నాంచారి మరణం గురించి నాకేదో తెలుసనుకుంటారు. అదేదో చెప్పమని వేధిస్తారు. నిజంగా నాకేమీ తెలియదు."

"నాక్కూడా ఈ అనుమానం వచ్చింది సౌజీ. అడిగితే హర్ట్ అవుతావేమోనని అడగలేదు. మీ బ్యాచ్‌లో అంతమంది అమ్మాయిలుండగా విష్వానీకి, నీకే అలాంటి మెసేజ్ ఎందుకొచ్చింది? మీరిద్దరూ ఏమైనా చేయకూడని పని చేశారా? నాంచారి మరణానికి ముందు ఏం జరిగిందో నీకు తెలిసుంటే కనీసం నాకైనా చెప్పు."

"చూశారా మీరు కూడా అనుమానిస్తున్నారు.. అందుకే పోలీసులదాకా వెళ్లొద్దని చెప్పింది. ప్రశ్నలతో చంపేస్తారు. వాళ్ళ టార్చర్‌ని నేను భరించలేను. నిజంగా నాకేమీ తెలియదు. నేనూ విష్వానీ నాంచారిని మారూంకి పిలిచి ర్యాగ్ చేసేవాళ్ళం. అంతే. అలా చాలామంది జూనియర్స్‌ని పిలిచి ర్యాగ్ చేశాం. అంతకంటే మేమేమీ చేయలేదు. నన్నునమ్మండి."

"నిన్ను కాకపోతే యింకెవర్ని నమ్ముతాను సౌజీ. నువ్వు నా ప్రాణం. శెలవు పొడిగించకు. నిన్ను చూడాలని మనసు తహతహలాడుతోంది. ఇప్పటికే మూడు రోజులైపోయింది. ఇలా వీడియో కాల్స్‌లో చూస్కుంటుంటే తృప్తిగా అన్పించడం లేదు."

"యింకో నాలుగురోజులు. అంతేగా. అప్పటికి మనసు స్థిమితపడ్తుందనే అనుకుంటున్నా. నేను కూడా మిమ్మల్ని చూడకుండా ఉండలేకపోతున్నా. శెలవ పొడిగించను. వచ్చేస్తాను" అంది.

మరో రెండ్రోజులు గడిచాయి. సౌజన్యకు యింట్లో ఉండీ ఉండి బోర్ కొడుతోంది. ఖాళీగా ఉండకుండా మెడికల్ పుస్తకాలు చదువుకుంటున్నా విసుగనిపిస్తోంది. హాస్పిటల్.. పేషంట్లు.. డాక్టర్లు.. నర్సులు.. తనకు చాలా ఇష్టమైన వాతావరణం అది. ముఖ్యంగా సాత్విక్ సాన్నిధ్యం.. అతని తీయటి కబుర్లు.. అందమైన నవ్వు.. చాలా మిస్సయిపోతున్న భావన..

శెలవు క్యాన్సిల్ చేసుకుని వెళ్ళి డ్యూటీలో జాయిన్ అవుదామంటే భయమేస్తోంది. విష్వానీని చంపినట్టు తననుకూడా చంపేస్తారేమోనన్న భయం.. సాత్విక్ చెప్పింది కూడా నిజమే. ఇలా భయపడుతూ ఎన్నాళ్ళని యింట్లో మగ్గుతూ కూచుంటుంది?

అమ్మ గదిలోకి వస్తూ "ఏం చేస్తున్నావు సౌజీ" అని అడిగింది. ఆమె మొహంలో దిగులు..

"చదువుకుంటున్నానమ్మా. ఏంటమ్మాఅలా ఉన్నావు? ఏమైంది?" అని అడిగింది.



"మీ తాతయ్య ఫోన్ చేశాడమ్మా. అమ్మమ్మకు ఆరోగ్యం బాగాలేదట. హాస్పిటల్లో చేర్పించారట. ఒక్కడే తంటాలు పడ్తున్నాడట. నేనూ, మీ నాన్న ఈ రోజే బయల్దేరి వెళ్దామనుకుంటున్నాం. నువ్వేదో పరీక్షలకు చదవాలని కదా శెలవు పెట్టావు. నువ్వుండగలవుగా" అంది.

"ఉంటానమ్మా.. చెల్లి తోడుంటుందిగా" అంది సౌజన్య.

"లేదమ్మా. అది కూడా మాతో పాటే వస్తానంటోంది. దానికి వాళ్ళ అమ్మమ్మంటే ప్రాణం కదా. రెండు మూడు రోజుల్లో వచ్చేస్తాం. సరేనా?"

సౌజన్యకు చప్పున భయమేసింది. రెండు మూడు రోజులు ఒంటరిగా ఉండాలా? అమ్మో.. ఉండలేదు. అలాగని తను కూడా వస్తానని ఎలా చెప్పగలదు? ఏదో పరీక్ష కోసం చదువుకోవాలని శెలవు పెట్టానని కదా యింట్లోవాళ్ళకు చెప్పింది? తను ఆడిన అబద్ధమే తన మెడకు చుట్టుకునేలా ఉంది.

"చెల్లిని ఉండమని చెప్పమ్మా.. ఒక్కదాన్నీ ఇబ్బంది పడ్తానేమో.. వంట చేసుకుంటూ కూచుంటే నా చదువెలా సాగుతుంది? ఆలోచించు" అంది.

అదే సమయంలో గదిలోకి తుఫానులా దూసుకొచ్చింది ఆమె చెల్లెలు. "ఏంటితల్లీ.. ఇక్కడ నీకు వండిపెడ్తూ ఉండాలా? నేనేమైనా వంటలక్కననుకుంటున్నావా?"

"వంటలక్క కాదులేవే.. వంటచెల్లి అనుకుంటాను. నాకు పరీక్షుందని చెప్పాగా. అక్క కోసం ఆమాత్రం చేయలేవా?" బతిమాలుతూ అంది.

"చూడు బుజ్జీ.. నువ్వేమీ వంటలు చేసుకోవాల్సిన అవసరం లేదు. స్విగ్గీ ఉంది. జొమాటో ఉంది. నీ దగ్గర డబ్బులున్నాయి. యింకేం కావాలి? నీకేమేం రుచులు కావాలంటే అవన్నీ తెప్పించుకుని లొట్టలేసుకుంటూ తినొచ్చు. సరేనా"

"ఒక్కదాన్నే యింత పెద్ద యింట్లో ఉండాలంటే బోర్ అనిపిస్తుందే."

"బోర్ అనిపిస్తుందా లేకపోతే భయమనిపిస్తుందా? నిజం చెప్పు. నాకు తెలుసు. నువ్వు ఒంటరిగా ఉండటానికి భయపడ్తున్నావు. యింత పెద్దదానివైనావు. సిగ్గనిపించడంలేదూ?"

చెల్లి అలా అనేటప్పటికి సౌజన్యకు పౌరుషం వచ్చింది. "నాకేమీ భయం లేదు. నువ్వు తోడుంటే కబుర్లు చెప్పుకుంటూ పడుకోవచ్చని చెప్పాను. అంతే. నేనుండగలను. మూడు రోజులు కాదు ముప్పయ్ రోజులైనా ఉండగలను. మీరెళ్ళండి"అంది.

ఆ రోజు సాయంత్రమే అమ్మా, నాన్న, చెల్లి వూరెళ్ళిపోయారు.

వాళ్ళు వెళ్ళినవెంటనే సౌజన్య మెయిన్ గేట్‌కి తాళం వేసి, తలుపులన్నీ లాక్‌చేసుకుని కూచుంది. చదువుమీద మనసు లగ్నం కావటం లేదు. టీవీ చూస్తూ కూచుంది. రాత్రి ఏడున్నర కల్లా భోంచేసేసి బెడ్రూంలోకెళ్ళింది.

భయం పాములా వొంట్లోకి పాకుతూ.. ఆమెకు చీకటంటే భయంలేదు. దెయ్యాలూ భూతాల్నినమ్మదు. కానీ ఎవరైనా వచ్చి దాడి చేస్తారేమోనన్న భయం.. ఎవరైనా ఎలా వస్తారు? అన్ని తలుపులూ కిటికీలు మూసేసి ఉన్నాయిగా.. కిటికీలని విప్పదీసుకుని లోపలి కొస్తేనో..

రాత్రి ఎనిమిది.. ఆమెకు ఆలోచనల్తో బుర్ర వేడెక్కిపోతోంది. సాత్విక్‌కి సాయంత్రమే ఫోన్ చేసి చెప్పింది. అమ్మా నాన్న చెల్లి వూరెళ్ళిన విషయం. యింట్లో తనొక్కతే ఉందన్న విషయం.. 'జాగ్రత్తగా ఉండు' అని చెప్పాడుతప్ప 'నేనొచ్చి ఉంటాలే. నీకు కంపెనీ ఇస్తాను' అని చెప్పలేదని సౌజన్యకు ఉక్రోషంగాఉంది. తను ఆడపిల్లకదా. రమ్మని ఎలా అడగ్గలుగుతుంది? ఇపుడు వస్తానన్నా అతన్ని రావొద్దనే చెప్తుంది. తనకేమైనా భయమా? తోడు లేకుండా ఉండలేదా?

ఏదో మెసేజ్ వచ్చినట్టు మొబైల్ ఫోన్ శబ్దం చేసింది. సాత్విక్ ఏమోనని ఆతృతగా చూసింది. నాంచారి నుంచి మెసేజ్.. 'ఈరోజే నీచావుకి ముహూర్తం.. తయారుగా ఉండు' అని ఉంది. అది చూడగానే ఆమె చిగుటాకులా వణికిపోయింది. వెంటనే సాత్విక్‌కి ఫోన్ చేసి "మీరు ఉన్నపళంగా వచ్చేయండి. నాకు భయమేస్తోంది" అంది.

అరగంటలోపలే సాత్విక్ వచ్చేశాడు.

"ఈ రాత్రికి ఇక్కడే ఉండిపోండి ప్లీజ్" అంది సౌజన్య.

"అలా ఉండకూడదు సౌజీ. చుట్టుపక్కల వాళ్ళు ఏమనుకుంటారు? మీ అమ్మానాన్నకు తెలిస్తే ఏమైనా బావుంటుందా? నేను చెప్తున్నానుగా. నీకేమీ భయం లేదు. నువ్వు మీ యింట్లో ఉన్నావు. ఎవ్వరూ బైటినుంచి తలుపులు పగులకొట్టుకుని రారు. నేను నీకు ధైర్యం చెప్పిపోదామనే వచ్చాను. ఉండిపోవడానికి కాదు" అన్నాడు సాత్విక్.

"మా అమ్మానాన్న మన గురించి తప్పుగా అనుకోరు. మీరెంత బుద్ధిమంతులో మాయింట్లో అందరికీ తెలుసు. యిక చుట్టుపక్కలవాళ్ళ గురించి అంటారా? వాళ్ళేమనుకుంటే మనకేంటి? మీకు నేను కదా ముఖ్యం. ప్లీజ్ రాత్రికి ఉండిపొండి. నేనీ రూంలో పడుకుంటాను. మీరు పక్క రూంలో పడుకోండి."

"మనిద్దరం వేర్వేరు గదుల్లో పడుకున్నామని మనకు తెలుస్తుంది. బైటివాళ్ళకు తెలియదుగా. మనవి సాంప్రదాయమైన కుటుంబాలు. గాసిప్‌కి అవకాశం ఇవ్వకూడదు. మన హాస్పిటల్లో తెల్సినా ఎన్ని పుకార్లు లేపుతారో ఆలోచించావా?"

సౌజన్యకు కోపం వచ్చింది. "మీకు అవన్నీ ముఖ్యమా లేకపోతే నాప్రాణం ముఖ్యమా?" అంది.

"నీ ప్రాణానికేమీ కాదు. నిన్ను భయపెట్టడానికి ఎవరో మెసేజ్ చేశారు తప్ప యింట్లోకి దూరి మర్డర్ చేసేంత రిస్క్ ఎవ్వరూ తీసుకోరు. పట్టుబడిపోతామన్న భయం వాళ్ళకూ ఉంటుందిగా. నువ్వు తలుపులూ కిటికీలు అన్నీ జాగ్రత్తగా వేసుకుని నిశ్చింతగా నిద్రపో. నేను రేపుదయం వస్తాను" అన్నాడు సాత్విక్.

కొద్దిసేపుకూచుని "యింకెళ్తాను. నీకేమీ కాదు. ధైర్యంగా ఉండు" అనేసి సాత్విక్ వెళ్ళిపోయాడు.

# చరవాణి మత్తులో బాల్యం

- కాదంబరి శ్రీనివాసరావు
83281 83581





అక్షరామృతం గ్రోలాల్సిన
పసి వయసు
చరవాణి చెరలో చిక్కి
తెరబొమ్మలాట విన్యాసాలతో
కనురెప్పకూడా కదపని..
ఆకలిదప్పులు తెలియని స్థితిలో
త్రిశంకు స్వర్గంలో తేలియాడుతూ
బాల్యం కూడా
కదలిక లేని బొమ్మలా
ఒక మూల
ప్రమాదపు అంచున
కాలం వెళ్లబుచ్చుతోంది

మాయదారి మహమ్మారి
బడి స్నేహాన్ని దూరం చేస్తే
ఆటల స్నేహం ముసుగులో
చరవాణి దగ్గరై..
చిరు కనురెప్పలు అలసి
నిదరోయే వరకూ అడేసుకుంటోంది
సాంకేతికతలో పెను మార్పుల
పుణ్యమా అని అవతరించిన
అరచేతి ఆటబొమ్మకు బానిసలై
బాల్యం బతుకులు ..
అమ్మ ఒడికి చరమ గీతం పాడేస్తూ..
ఆండ్రాయిడ్ మత్తులో
మునిగి తేలుతున్నాయి.

అతన్నిబతిమాలడం వృథా అనుకుంది సౌజన్య. ఎంత వేడుకున్నా ఉండేరకం కాదు. సాంప్రదాయాలూ చట్టుబండలూ అనే టైప్. అతన్ని సాగనంపి, వీధితలుపు జాగ్రత్తగా లాక్ చేసుకుని, బెడ్రూం తలుపుక్కూడా గడియపెట్టి మంచంమీద పడుకుంది.

తొమ్మిదిన్నరకు సాత్విక్ ఫోన్ చేసి "ఎలా ఉన్నావు? ధైర్యంగానే ఉన్నావుగా" అని అడిగాడు. మళ్ళా పదింటికోసారి చేశాడు. పదిన్నరకు ఫోన్ చేసి "ఇప్పటివరకు మేల్కొంది చాలు. ఇకపడుకో. నాకూ నిద్రొస్తోంది. గుడ్ నైట్" అన్నాడు.

కొద్దిసేపు ఆమె సాత్విక్ గురించి ఆలోచించింది. ఎంత మంచివాడో.. మరీ బుద్ధిమంతుడు.. పప్పుసుద్ద. ఈకాలంలో ఉండాల్సిన వ్యక్తి కాదు అనుకోగానే ఆమె పెదవులమీద సన్నటి నవ్వు మెరిసింది.

ఆమెకు నాంచారి చనిపోయిన రోజు రాత్రి

జరిగిన విషయాలు గుర్తొచ్చాయి.

'ఈరోజు ఎవర్నిపిలిచి ర్యాగ్‌బ్యాంగ్ ఆడుకుందాం?' అంది తను. సమయం సాయంత్రం ఆరు గంటలు. కాలేజీ నుంచి వచ్చి, ఫ్రెషప్ అయ్యాక కాఫీ తాగుతూ బాల్కనీలో నిలబడి ముగ్గురూ కబుర్లు చెప్పుకుంటున్న సమయంలో తనా ప్రశ్న వేసింది.

'నాంచారి రూంలో ఉన్న ముగ్గుర్నీ పిలిచి రంగోలీ ఆడదాం' అంది విష్వాని.

'ఆ రూంలో ఇప్పుడు నాంచారి ఒకతే ఉంది. మిగతా ఇద్దరూ వాళ్ళ వూళ్ళకెళ్ళిపోయారు' అంది ఉనీషా.

'ఐతే నాంచారి ఒక్కదాన్నేపిలిచి టైంపాస్ చేద్దాం' అంది విష్వాని.

'ఒక్కదాంతో ఏం మజా వస్తుంది? ఐనా ఈ ర్యాగింగ్ నాకేమీ థ్రిల్లింగ్‌గా అన్పించడం లేదే. ఎప్పుడూ అవే.. డ్యాన్స్ చేయి, పాట పాడు, కాళ్ళు నొక్కు, రూం వూడ్చు, బట్టలుతుకు.. ఇవేగా. బోర్ కొడ్తోంది. సంథింగ్ ఎక్జయిటింగ్‌గా ఏమైనా ప్లాన్ చేయండి' అంది తను.

'నాకో ఐడియా ఉంది. నాంచారి తనకు దయ్యాలంటే భయమని చెప్పింది కదా. మనం ఈ రోజు రాత్రి దాంతో దయ్యాల ఆట ఆడుకుందాం' అంది విష్వాని.

'దయ్యాల ఆట ఏమిటే? అర్థమయ్యేలా చెప్పు?' అంది ఉనీషా.

'మనం ముగ్గురం మూడు దయ్యాల్లా మేకప్‌లు వేసుకుని దాన్నిబాగా భయపెడ్దాం' అంది విష్వాని.

'ఎక్కడా.. ఈ హాస్టల్లోనా? అది భయస్తురాలేగానీ అంత పిచ్చిది కాదు. నమ్మదు' అంది తను.

'దాన్ని నమ్మించేలా చేసే ప్లాన్ నాదగ్గర ఉందిగా. మొదట వెళ్ళి దాన్ని రూంకి పిల్చుకుని రా. నేను మాట్లాడతాను' అంది విష్వాని.

తనే నాంచారిని పిల్చుకుని రావడానికి ఆమె రూంకి వెళ్ళింది. అప్పుడు నాంచారి శ్రద్ధగా ఆరోజు చెప్పిన పాఠాల్నిచదువుకుంటోంది.

తనను చూడగానే లేచినిలబడి 'ఏంటి మేడంగారూ.. ఏం కావాలి?' బెదురు కళ్ళతో అంది నాంచారి. మళ్ళా రూంకి పిలిచి ర్యాగింగ్ పేరుతో రాత్రి ఒంటిగంట వరకు సతాయిస్తారని దాని భయం.

'నువ్వేకావాలి. మా రూంకి రా. విష్వాని నీతో ఏదో మాట్లాడాలంటోంది' అంది తను.

'చదువుకుంటున్నాను మేడంగారూ. డిన్నర్ చేశాక వస్తానని చెప్పండి' అంది నాంచారి.

'లేదు. ఇప్పుడే రావాలి. ఐదు నిమిషాల్లోపల రాకపోయావో.. ' అంటూ తర్జనితో బెదిరించి తను వచ్చేసింది.

నాలుగు నిమిషాలు కాకముందే నాంచారి తమ రూంకొచ్చి విష్వానీ ముందు చేతులు కట్టుకుని నిలబడింది.

'యింకో నెలవరకు రోజూ నిన్నొక్కదాన్నే పిలిచి రాత్రి ఒంటిగంటవరకు ర్యాగ్‌చేయాలని నిర్ణయించుకున్నాం. ఈ విషయం చెప్పడానికే పిలిచాను. యింకెళ్ళు' అంది విష్వాని.

నాంచారి కదలకుండా అక్కడే నిలబడింది. ఆ అమ్మాయి కళ్ళలో అనంతమైన దిగులు..

'ఏంటీ ఇంకా ఇక్కడే నిలబడ్డావు? వెళ్ళు. డిన్నర్ చేశాక తొమ్మిదింటికి రా. ర్యాగింగ్ చేయించుకుందువు గానీ' అంది విష్వాని.

**Puzzle-5**

## వాళ్ళు కవలలు కాదు:

**ఒకామెకు ఇద్దరు కొడుకులు. వారు ఒకే సంవత్సరం, ఒకే నెల, ఒకే తేదీన పుట్టారు. కానీ వారు కవలలు కారు. వారెవరు??**

Answer Page no. 100

'ప్లీజ్ మేడంగారూ. నన్ను వదిలేయండి. నా చదువు బాగా డిస్టర్బ్ అవుతోంది. డాక్టర్ కావాలని కలలు కన్నాను మేడం. నా కలల్ని కాలరాయకండి' అంది నాంచారి చేతులు జోడిస్తూ.

'ఓహెూ.. నువ్వు డాక్టర్ కావాలని కలలు కన్నావా? అయ్యో.. మేము నర్సులో అటెండర్లో కావాలని కలలు కన్నామే. నోరు మూసుకోవే. మేమందరం డాక్టర్‌లు కావాలనే యిక్కడి కొచ్చింది' అంది ఉనీషా.

ఉనీషా చెప్తున్నదాన్ని పట్టించుకోకుండా విష్వానీ అంది. 'ఈ ఒక్కరోజు మేము చెప్పినట్టు చేశావనుకో రేపటినుంచి నీజోలికి రాము.'

నాంచారి మొహం సంతోషంతో కొన్ని క్షణాల పాటు వెలిగి ఆరిపోయింది. 'చెప్పండి మేడంగారూ. మీరేం చేయమన్నా చేస్తాను' అంది.

'ఈరోజు మార్చురీకి ఓ ఇరవైయేళ్ళ అమ్మాయి శవం వచ్చింది. ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుందట. దాని కాళ్ళదగ్గర నా అనాటమీ పుస్తకంపెట్టి మర్చిపోయి వచ్చేశాను. ఆ పుస్తకం తెచ్చిస్తే చాలు' అంది విష్వాని.

నాంచారి కొద్దిసేపు తమ ముగ్గురివైపు పిచ్చి చూపులు చూసింది.

'చేయలేవా? సరే. నీ ఇష్టం. నెల రోజులు ర్యాగింగ్‌కి తయారుగా ఉండు' అంది విష్వాని.

నాంచారి గుటకలు మింగింది. 'చేస్తాను మేడంగారు. కానీ ఆ గదికి తాళం వేసి! ఉంటుందిగా' అంది.

'సరిగ్గా పన్నెండింటికి వెళ్ళావనుకో. తాళం తీసి ఉంటుంది. వాచ్‌మన్ నాకు బాగా తెల్సినవాడే. నేను ఫోన్ చేసి చెప్తాను. పదకొండూ ముప్పావు నుంచి పన్నెండుంబావు వరకు తెరిచి పెట్టమని చెప్తాను. సరేనా' అంది విష్వాని.

'సరే' అంది నాంచారి.

వెళ్ళకుండా నేలచూపులు చూస్తూ అక్కడే నిలబడి ఉంటే 'యింకా ఇక్కడే నిలబడి ఉన్నావేం? వెళ్ళు' అంటూ గద్దించింది.

'రాత్రి బైటికెలా వెళ్ళడం? పదకొండు దాటితే వాచ్‌మన్ గ్రిల్ తలుపులకు తాళం వేసి, అక్కడే కాపలాగా ఉంటాడుగా' అంది నాంచారి.

విష్వాని మెల్లగా నవ్వింది. 'ఓ.. మీ ఫ్రెషర్స్‌కి తెలియదు కదూ. హాస్టల్ వెనుక వైపు నుంచి బైటికెళ్ళడానికి ఓ దొంగదారి ఉంది. నీకు చూపిస్తాను. నువ్వు వాచ్‌మన్ కంట పడకుండా బైటికి జారుకోవచ్చు. ఎవరికీ చెప్పకు. సీక్రెట్.'

ఆ అమ్మాయి బైటికెళ్ళాక తను విష్వానీని

అడిగింది. 'అంత పిరికిది ఎలా ఒప్పుకుందే? ఏం ట్రిక్ ప్లే చేశావు?'

'సింపుల్. దానికి చదువంటే ప్రాణం. దాని కోసం ఎంత కష్టమైనా పడ్తుంది అని నాకర్థ మైంది. అక్కడ నొక్కాను మీట' అంటూ నవ్వింది.

'పదకొండు లోపల మనం చేయాల్సిన పనులు చాలా ఉన్నాయి. మొదట డిన్నర్ చేసి వచ్చాక ముగ్గురం దయ్యాల్లా మేకప్ వేసుకో వాలి' అంటూ తనవైపు తిరిగి 'సౌజీ.. మార్చురీ గదికి నువ్వే వెళ్ళాలి. వాచ్‌మన్‌తో నేను మాట్లాడ తాను. వాడి చేతిలో వెయ్యిరూపాయలు పెట్టు. గది తాళంతీసి ఓ అరగంటసేపు అక్కడుండ కుండా ఎక్కడికైనా వెళ్ళి తిరిగిరమ్మని చెప్పు. తెల్లటి దుప్పటి కప్పుకొని శవంలా పడుకో. నాంచారి నీకాళ్ళదగ్గర పుస్తకం కోసం వెదికేటప్పుడు మెల్లగా లేచి భయపెట్టు' అంది.

'నేనేం చేయాలి?'అని అడిగింది ఉనీషా.

'నువ్వు మార్చురీనుంచి మన హాస్టల్ కొచ్చే దారిలో చెట్లచాటున నిలబడిఉండు. ఈ రోజు చవితి. మసక వెన్నెల ఉంటుంది. నాంచారి భయంతో పరుగెత్తుకుంటూ రావడంచూసి, చెట్ల నీడల్లోంచి బైటికొచ్చి భయపెట్టు' అంది.

'మరి నువ్వో?' అని అడిగింది తను.

'నేను దాని రూంలో దాక్కుని ఉంటాను. అది రూంలోకి రావడం ఆలస్యం దయ్యంలా పైనపడ్తాను' అంటూ నవ్వింది విష్వాని.

'అదంతా సరేనే. మనం దయ్యాల్లా మేకప్‌లు వేసుకుని జుట్లు విరబోసుకుని హాస్టల్‌నుంచి బైటికెలా వెళ్తాం? అందరూ గమనిస్తారుగా' అంది తను.

'దానిక్కూడా నా దగ్గరో ప్లాన్ ఉంది' అంటూ ఉనీషావైపు తిరిగి 'నీ దగ్గర బురఖాలు మూడో నాలుగో ఉండాలి కదా' అంది.

'అన్నిలేవు.. రెండున్నాయి. రెండురకాల డిజై న్లలో' అంది ఉనీషా.

'చాలు. మీరిద్దరూ బురఖాలు వేసుకుని బైటి కెళ్ళిపొండి. నేనిక్కడ నాంచారి బయల్దేరగానే దాని రూంలోకెళ్ళి దాక్కుంటా' అంది.


తనూ ఉనీషా రాత్రి పదకొండింటికి నల్లటి బురఖాలు ధరించి వెనుకవైపునుంచి బైట పడ్డారు. ఇద్దరూ గంటకుపైగా కష్టపడి దయ్యాల్లా మొహాలకు మేకప్ చేసుకున్నారు. తెల్లగా పాలిపోయిన చెంపలు.. ముడతలు పడి నట్టు మధ్యమధ్యలో నల్లటి చారలు.. కళ్ళచుట్టూ దట్టంగా కాటుక పులిమారు.. పెదవుల చివర్ల రెండు కోరలు.. జుట్టు విరబొసుకున్నారు. దుస్తులమీద తెల్లటి పొడవాటి జుబ్బాలాంటివి ధరించారు. మసక చీకట్లో చూస్తే అచ్చం దయ్యా ల్లానే ఉన్నారు. మేకప్ పూర్తయ్యాక మొహాన్ని అద్దంలో చూసుకుని ఉలిక్కిపడి 'నా మొహం చూస్తుంటే నాకే భయంగా ఉందే. పాపం నాంచారి. చూస్తే ఏమైపోతుందో' అంది తను నవ్వుతూ.

హాస్టల్‌నుంచి మార్చురీకి వెళ్ళే దారిలో సగం దూరం వెళ్ళాక దట్టంగా పెరిగిన పొదలూచెట్లూ ఉన్నచోట ఉనీషా ఆగిపోయింది. 'ధైర్యంగా ఉంటావుగా. భయపడవుగా' అంది తను.

'నాకేం భయం? నన్ను చూసిన వాళ్ళు భయ

**Puzzle-4 Answer**

అవి స్నోమాన్‌కి అలంకరించినవి. స్నోమాన్ కరిగిపోయి అవి మాత్రం మిగిలాయి.



పడాలిగానీ' అంటూ నవ్వింది ఉనీషా.

తను మార్చురీని చేరుకునేటప్పటికి సమయం పదకొండు గంటల ఇరవై నిమిషాలయ్యింది. వాచ్‌మన్ చేతిలో రెండు ఐదొందల నోట్లు పెట్టి 'ఓ అరగంట వరకు ఇక్కడ కన్పించకు. పక్క బిల్డింగ్ దగ్గరకెళ్ళి కూచో. నా పని కాగానే ఫోన్ చేస్తాను. అప్పుడు వద్దువుగానీ' అంది.

అతను తాళంచెవిని ఆమె చేతిలో పెడ్తూ 'నాకు భయమేస్తోందమ్మా. ఈవిషయం ఎవరికైనా తెలిస్తే నా ఉద్యోగం వూడిపోతుందమ్మా' అన్నాడు.

'నీ ఉద్యోగానికి ప్రమాదం ఏమీ రానివ్వం. ర్యాగింగ్ కోసమే.. సరదాగా ఏడిపిద్దామని ప్లాన్.. అంతే. ఎవ్వరికీ తెలియదు. భయపడకు' అంది.

అతనక్కడినుంచి వెళ్ళిపోయాక మార్చురీ తాళం తీసింది. తలుపు తెరవగానే ఫార్మాల్డీహైడ్ వాసన గుప్పున ముక్కుపుటాలకు తాకింది. శవాల్ని ప్రిజర్వ్‌చేయడంకోసం వాటి శరీరాల పైన ఫార్మాల్డీహైడ్ పూత పూస్తారు. దానికి త్వరగా ఆవిరయ్యే లక్షణం ఉండటంవల్ల పూతపూసిన నిమిషాల వ్యవధిలోనే దాని ఘాటైన వాసన గదంతా వ్యాపిస్తుంది. దాంతోపాటు శరీరాలు డీకంపోస్ అయ్యే క్రమంలో వెలువడే హైడ్రోజన్ సల్ఫైడ్, మీథేన్ లాంటి వాయువులతో కలిసి, మార్చురీ గదిలో వాసన దుస్సహంగా ఉంది. మార్చురీలో పనిచేసే డాక్టర్లుగానీ, నర్సులుగానీ మొహానికి మాస్క్ వేసుకుంటారు. తనకప్పుడా అవకాశంలేదు. తను శవంలా పడుకోవాలిగా. శవాల మూతులకు మాస్కులు ఉండవుగా.

అక్కడ రెండు శవాలున్నాయి. వాటిమీద తెల్లటివస్త్రం కప్పిఉంది. వాటి కాళ్ళదగ్గర బొటన వ్రేళ్ళకు నీలంరంగు ట్యాగ్ వేలాడుతోంది. దాని మీద శవానికి సంబంధించిన వివరాలతోపాటు మరణం ఎలా సంభవించిందో రాసిఉంది. తన బొటనవేలికి బ్లూట్యాగ్ తగిలించుకుంది. కాళ్ళ దగ్గర అనాటమీ పుస్తకంపెట్టి, తెల్లటి దుప్పటిని కప్పుకుని ఖాళీగా ఉన్న స్ట్రెచర్ మీద పడుకుంది.

నిమిషాలు యుగాల్లా గడుస్తున్నాయి. అసహనంగా ఉంది. అక్కడి వాసన దుస్సహంగా ఉంది. నాంచారి తొందరగా వచ్చేస్తే బావుండు ననిపిస్తోంది. అది రాగానే భయపెట్టేస్తే ఓ పనై పోతుంది. ఈ గది నుంచి ఎంత తొందరగా బైటపడ్తే అంత మంచిదనుకుంది. తలుపు తీసే శబ్దంకోసం చెవులు రిక్కించి వినసాగింది. ఏసీ యంత్రాలు చేసే శబ్దంతప్ప మరేశబ్దమూ విన్పించడంలేదు. చాలా చల్లగా ఉంది. అందుకేనేమో మృత్యువుయొక్క శీతలస్పర్శ అని అంటారు.

నాంచారి రావడం ఆలస్యమయ్యేకొద్దీ తనకు విష్వానీ మీద కోపం రాసాగింది. అదేమో హాస్టల్లోనే ఉండే ఈజీ రోల్ తీసుకుంది. ఉనీషాకేమో హాయిగా ఆరుబైట చెట్లమధ్య విహరించే పని అప్పగించింది. తనకు మాత్రం ఈ శవాలమధ్య, చలికి వణుకుతూ, కలుషితమైన గాలిని పీలుస్తూ, శవంలా పడి ఉండే పని అప్పగించింది. రూంకెళ్ళాక విష్వానీని చెడామడా

తిట్టాలని తీర్మానించుకుంది.

మెల్లగా తలుపు తెర్చుకుంటున్నశబ్దం విన్పడడంతో వూపిరి బిగబట్టి, ధ్యాసంతా శబ్దాలమీద కేంద్రీకరించింది. కాళ్ళదగ్గర అనాటమీ పుస్తకం కన్పించేలా పెట్టింది కాబట్టి నాంచారికి మిగతా శవాల కాళ్ళదగ్గర వెతకాల్సిన పని ఉండదు. నేరుగా తన దగ్గరకే వస్తుంది అనుకుంటూ ఎదురుచూసింది.

ఎవరో బరువుగా వూపిరి పీలుస్తున్న మంద్రమైన శబ్దం.. ఇంతకూ వచ్చింది నాంచారియేనా? ఆ అనుమానం రాగానే చప్పున భయమేసింది. తలుపుకి తాళం లేకపోవడం చూసి వేరే ఎవరైనా లోపలికి వచ్చి ఉంటే.. మొహాన్ని కప్పిఉన్న దుప్పటిని తొలగించి వచ్చిందెవరో చూడాలన్న కోరిక.. క్షణం సేపు మెరిసి మాయమైంది. ఆ వచ్చింది నాంచారినే ఐతే ప్లానంతా పాడైపోతుందన్న ఆలోచన రావడంతో ఆ కోరిక గొంతుని నులిమేసింది.

'ఒసేవ్ నాంచారీ.. ఎంతసేపు అక్కడ నిలబడ్తావే.. తొందరగా వచ్చి పుస్తకం అందుకోవే' అంటూ మనసులోనే తిట్టుకుంది. పాదాలు దగ్గరౌతున్న శబ్దం.. ఎవరో వచ్చి కాళ్ళదగ్గర నిలబడినట్టు లీలగా తెలుస్తోంది. పాదాలదగ్గర పెట్టిఉన్న అనాటమీ పుస్తకాన్ని మెల్లగా ఎవరో లాగుతున్నారు.

తను గొంతుని మార్చి 'ఎవర్రా అది?' అంటూ అరుస్తూనే మొహంమీద నుంచి దుప్పటి తీసేసి, లేచి కూచుంది. నాంచారి భయంతో బిగుసుకుపోయి తనవైపు గుడ్లప్పగించి చూస్తోంది. 'రావే.. ఆకలిగాఉంది. తినేస్తాను రావే' అంటూ చేతుల్నిదుప్పట్లోంచి తీయకుండానే ముందుకు చాపింది.

నాంచారి పెద్దగా కేకపెట్టి, అనాటమీ పుస్తకాన్నిఅక్కడేపడేసి, బైటికి పరుగెత్తింది.

తను రెండు నిమిషాలాగి, వాచ్‌మన్‌కి ఫోన్ చేసి రమ్మని చెప్పింది.

అతనొచ్చాక, తాళంచెవి యిచ్చేస్తూ థ్యాంక్స్ చెప్పి, వేగంగా హాస్టల్ వైపుకు నడిచింది.

దార్లో ఉనీషా తన రాకకోసమే ఎదురు చూస్తోంది. 'ఏమైందే.. బాగా భయ పెట్టావా?' అని అడిగింది. తను పెద్దగా నవ్వుతూ 'అలా ఇలా అనుకున్నావా? ఐ స్కేర్డ్ ది షిట్ ఔట్ ఆఫ్ హర్' అంది. నేను లేచి కూచుని 'ఎవర్రా అది' అనడంతోనే దాని పై ప్రాణాలు పైనే పోయి ఉంటాయి. అది నావైపు చూసిన చూపు గుర్తొస్తే నవ్వాపుకోలేకపోతున్నానే. నిజంగానే దయ్యమనుకుంది తెలుసా' అంది.

'నువ్వు డెవిల్ కాదని ఎవరన్నారు? అందమైన డెవిల్' అంటూ నవ్వింది ఉనీషా.

'నువ్వేమీ తక్కువ కాదులేవే. ఇంతకూ నీ అనుభవమేమిటో చెప్పు' అంది తను.

'అది భయంతో పరుగెత్తుకుంటూ రావడం చూశానే. జుట్టు విరబోసుకుని దాని దారికి అడ్డంగా నిలబడి 'నిన్నొదల్ను. నన్ను తప్పించుకుని ఎక్కడికి పోతావే. రావేరా' అంటూ చేతులు చాపి ముందుకు కదిలాను. అది కీచుగా అరిచి, నన్ను తప్పించుకొని హాస్టల్ వైపుకు పరుగెత్తింది' అంటూ పొట్ట చేత్తో పట్టుకుని పడీపడి నవ్వింది.

'దాని రూంలో దాక్కుని ఉంటుందిగా విష్వానీ. విన్నింగ్ షాట్ అది కొడ్తుంది. ఫైనల్ నెయిల్ ఇన్‌ది కాఫిన్ అంటారే. నాంచారి ఈ రాత్రి జరిగిన అనుభవాన్ని జన్మలో మర్చిపోదు'

## 'రాజ రాజ చోర'

విలక్షణ పాత్రల కథానాయకుడు శ్రీవిష్ణు హీరోగా హసిత్ గోలి దర్శకత్వంలో వచ్చిన సినిమా 'రాజ రాజ చోర'. మేఘా ఆకాశ్, సునైన హీరోయిన్స్ గా నటించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టి.జి.విశ్వప్రసాద్, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్ పై అభిషేక్ అగర్వాల్ ఈ చిత్రాన్ని నిర్మించారు. కాగా ఈ చిత్రం ఇటీవలే విడుదల అయింది. మరి ఈ సినిమా పై ఎలా ఉందో సమీక్షలోకి వెళ్లి తెలుసు కుందాం!

**'రాజ రాజ చోర' కథ :**

భాస్కర్ (శ్రీవిష్ణు) ఒక జిరాక్స్ షాప్‌లో పని చేస్తూ.. సాఫ్ట్ వేర్ ఇంజినీయర్ అని అబద్ధం చెప్పి సంజన ( మేఘా ఆకాశ్)ను లవ్ చేస్తూ ఉంటాడు. అలాగే అవసరాల కోసం దొంగతనాలు చేస్తాడు. ఈ క్రమంలో జరిగిన కొన్ని నాటకీయ పరిణామాల అనంతరం భాస్కర్‌కి ఇదివరకే పెళ్లి అయిందని, ఒక కొడుకు కూడా ఉన్నాడని సంజనకి




తెలుస్తోంది. మరి భాస్కర్‌కి నిజంగానే పెళ్లి అయిందా? విద్య (సునైన) భాస్కర్‌కి ఏమి అవుతుంది? అసలు, భాస్కర్ ఎందుకు సంజనతో అబద్ధాలు చెప్పి మోసం చేస్తున్నాడు? చివరకు భాస్కర్ జీవితం ఎలాంటి మలుపు తీసు కుంది? ఈ మధ్యలో అతను ఎదుర్కొన్న సమ స్యలు ఏమిటి? లాంటి విషయాలు తెలియాలంటే వెండితెరపై ఈ సినిమా చూడాల్సిందే.

విలక్షణ పాత్రల కథానాయకుడు శ్రీవిష్ణు హీరోగా హసిత్ గోలి దర్శకత్వంలో వచ్చిన సినిమా 'రాజ రాజ చోర'. మేఘా ఆకాశ్, సునైన హీరోయిన్స్ గా నటించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టి.జి.విశ్వప్రసాద్, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్ పై అభిషేక్ అగర్వాల్ ఈ చిత్రాన్ని నిర్మించారు.

అంటూ తనూ నవ్వింది.

ఇద్దరూ హాస్టల్ వెనకున్నమార్గం ద్వారా రూంలో కెళ్ళారు. అప్పటికే విష్వానీ రూంలో ఉంది. తను మొహానికున్న మేకప్‌ని రోజ్ వాటర్లో ముంచిన దూదితో తుడుచుకుంటోంది.

'ఏమైందే.. దాని రూంలో దాక్కున్నావా? అది వచ్చిందా? చాలా ఎగ్జయింటింగ్‌గా ఉంది. ఏం జరిగిందో చెప్పు' అని తనడిగింది.

విష్వానీ నవ్వి 'నేను ప్లాన్ వేయడం, అది సక్సెస్ కాకపోవడమా? నాంచారి భయపడుతూ తలుపు తోసుకుని రూంలోకి వచ్చి లైట్ వేయడం ఆలస్యం నేను దాని ముందుకి దూకి 'రావే. నీ కోసమే ఎదురుచూస్తున్నా' అన్నాను. అంతే. అది పెద్దగా అరిచి వెనక్కి విరుచుకు పడిపోయింది. భయంతో కళ్ళు తిరిగి పడిపోయినట్టుంది. నేను మెల్లగా తలుపు తీసుకుని, మన రూంకి వచ్చేశాను' అంది.

'గ్రాండ్ సక్సెస్' అంటూ ముగ్గురూ చేతులు కలిపి నవ్వుకున్నారు.

ఉదయం ఆరింటికి గానీ తెలియలేదు నాంచారికి స్పృహ తప్పడం కాదు, గుండె ఆగి చచ్చిపోయిందని..

ఆలోచనల్లోంచి బైటపడి సౌజన్య మొబైల్ ఫోన్లో టైం చూసింది. సరిగ్గా పన్నెండు గంటలు.. నాంచారి మార్చురీ లోపలికి ఇదే టైంలో కదా వచ్చింది.. తన కాళ్ళ దగ్గర పుస్తకం తీయగానే తను లేచి కూచుని.. మంచం కింద ఎవరో నవ్వినట్టు శబ్దం వచ్చింది. సౌజన్య అప్రమత్తమై వూపిరి బిగబట్టి వింది. మరోసారి ఎవరో నవ్విన శబ్దం.. భయం గొలిపేలాంటి నవ్వు.. ఆ నవ్వు.. ఆ నవ్వు ఆడవాళ్ళదో మగవాళ్ళదో అర్థం కాని విచిత్రమైన నవ్వు..

గదిలో లైట్ వెలుగుతూనే ఉంది. కావాలనే సౌజన్య లైట్ ఆర్పలేదు. భయపడుతూనే మంచం కిందికి చూసింది. మంచం కింద నాంచారి.. మెల్లగా పాకుతూ బైటికొస్తున్న నాంచారి.. పెదవుల మీద అదోలాంటి నవ్వుని పులుము కుని తన కోసమే వస్తున్న నాంచారి..

సౌజన్య కొన్ని క్షణాలవరకు స్తంభీభూతు రాలైంది. కాళ్ళూ చేతులు ఆడలేదు. గొంతు తడారిపోయింది. అరుద్దామని ప్రయత్నించినా నోరు పెగల్లేదు.

ఎలాగోలా శక్తిని కూడదీసుకుని, మంచం మీదనుంచి ఓ గెంతు గెంతింది. ఒక్కంగలో తలుపుని సమీపించి తలుపు తీసి హాల్లోకి పరు గెత్తింది.

అదే సమయంలో కడుపులో భగ్గున మండి నట్టనిపించింది. ఎవరో కత్తితో రెండుసార్లు పొట్టలో పొడిచాడు. కింద పడిపోతూ చూసింది. అతని మొహానికి ముసుగుంది. అతను మూడో సారి కత్తిని ఎత్తి ఆమె గుండెల్లో పొడిచాడు.

✦ ✦ ✦

సౌజన్య శవాన్ని మురళీకృష్ణ నిశితంగా పరిశీలించాడు. బెడ్రూం తలుపు తీసి ఉంది. హాలు మధ్యలో ఆమె శరీరం పడి ఉంది. కళ్ళు భయంతో విచ్చుకుని ఉన్నాయి. బెడ్రూంలో దేన్నో చూసి భయపడి హాల్లోకి పరుగెత్తుకుంటూ వస్తున్నప్పుడు ఎవరో ఎదురునుంచి ఆమె పొట్టలో రెండుసార్లు, గుండెలో ఓ సారి పొడిచి ఉండాలి. బెడ్రూంలో దేన్నో చూసి భయపడిందా లేకపోతే హంతకుణ్ణి చూసే భయపడిందా?

అతనికో విషయం అర్థం కాలేదు. బెడ్రూం తలుపు వేసి ఉంటే హంతకుడు బెడ్రూంలోకి ఎలా ప్రవేశించాడు? ఒకవేళ హంతకుణ్ణి బెడ్రూంలో చూసి బైటికి పారిపోతుంటే, హంతకుడు వెనక నుంచి మొదట పొడవాలి కదా. మూడుసార్లు కూడా ముందునుంచి ఎలా పొడవగలిగాడు? అంటే ఆ అమ్మాయి కన్నా వేగంగా పరుగెత్తి, ముందుకొచ్చిపొడిచాడా?

ప్రధాన ద్వారం లోంచి ఎవరూ బలవం తంగా లోపలికి జొరబడిన ఆనవాళ్ళు లేవు. అంటే హంతకుడెవరో సౌజన్యకు తెల్సిన వ్యక్తే అయి ఉంటాలి. హత్య రాత్రి పన్నెండూ ఒంటి గంట మధ్య జరిగి ఉండొచ్చని ఫోరెన్సిక్ ఎక్స్ పర్ట్ ప్రాథమిక అంచనా.. పరిచయస్తుడే అయినా రాత్రి పన్నెండింటికి ఎందుకొచ్చినట్టు? అంత రాత్రి వచ్చిన వ్యక్తిని సౌజన్య తలుపు తీసి లోప లికి ఎందుకు ఆహ్వానించినట్టు? అతనికి రెండు రకాల అవకాశాలు కన్పించాయి. ఒకటి: ఆ వ్యక్తి సౌజన్యకు చాలా ఇష్టమైన, ప్రియమైన వాడై ఉండాలి. అందుకే రాత్రి పన్నెండింటి కొచ్చినా తలుపు తీసి బెడ్రూంలోకి పిల్చుకెళ్ళి ఉండాలి. రెండో పాజిబిలిటీ ఏమిటంటే ఆ వ్యక్తి రాత్రి తొమ్మిదింటికో పదింటికో వచ్చి ఉండాలి.

రెండు గంటలు మాట్లాడుకున్నాక, కత్తి తీసి పొడవబోతుంటే, సౌజన్య హాల్లోకి పారిపోయి ఉండాలి.

నిన్న రాత్రి ఆమె మొబైల్ కొచ్చిన కాల్స్‌ని, ఆమె చేసిన కాల్స్‌ని పరిశీలించాడు. చివరి కాల్ రాత్రి పదిన్నరకు డా. సాత్విక్ అనే వ్యక్తి నుంచి వచ్చింది. ఎనిమిదింటికి ఆమె కాల్ చేసింది. తొమ్మిదిన్నరకోసారి, పదింటికోసారి కూడా సాత్విక్ నుంచి కాల్ ఉంది.

"ఎవరీ డా. సాత్విక్? మీకు తెలుసా?" అని సౌజన్య వాళ్ళ నాన్నని అడిగాడు.

అతను కళ్ళు తుడుచుకుంటూ "సాత్విక్ మాకు కాబోయే అల్లుడు. అమ్మాయి ఇంటర్న్ షిప్ చేస్తున్న హాస్పిటల్లోనే డాక్టర్‌గా పని చేస్తు న్నాడు. చాలా మంచివాడు" అన్నాడు.

మురళీకృష్ణ సౌజన్య బాడీకి దూరంగా నిల బడి ఉన్న డాక్టర్ల, నర్సుల గుంపు వైపు చూస్తూ "వాళ్ళలో ఉన్నాడా? ఉంటే పిలవండి" అన్నాడు.

''అక్కడ లేడు సర్. మా బెడ్రూంలో ఉన్నాడు."

"అక్కడేం చేస్తున్నాడు?"

"నా భార్యనూ, చిన్న కూతుర్ని ఓదారుస్తు న్నాడు."

"నేనతన్తో మాట్లాడాలి. పిలిపిస్తారా లేక మనమే అక్కడికెళ్దామా?"

"మనమే వెళ్దాం సర్" అంటూ అతన్ని బెడ్రూంలోకి పిల్చుకెళ్ళి సాత్విక్‌ని పరిచయం చేశాడు.


"నిన్న రాత్రి ఎనిమిదీ ఐదుకి సౌజన్య మీకు ఫోన్ చేసింది కదా. ఏం మాట్లాడింది?" అని అడిగాడు.

"తనకెవరినుంచో చంపుతానంటూ మెసేజ్ వచ్చిందనీ, భయంగా ఉందనీ, వెంటనే రమ్మని చెప్పింది."

"ఇదేనా ఆ మెసేజ్?" సౌజన్య మొబైల్లో ఉన్న మెసేజ్‌ని ఓపెన్ చేసి చూపించాడు మురళీ కృష్ణ.

"ఔను. అదే మెసేజ్" ధృవపరుస్తూ అన్నాడు సాత్విక్.

"సరే. ఆమె నుంచి ఫోనొచ్చాక మీరేం చేశారు?"




"నేను ఎనిమిదిన్నరకల్లా ఇక్కడికొచ్చేశాను. ఓ అరగంట తన దగ్గర కూచుని ధైర్యం చెప్పాను. తలుపులన్నీ జాగ్రత్తగా వేసుకుని పడుకోమని చెప్పి వచ్చేశాను."

"ఎన్నింటికి వెళ్ళిపోయారు?"

"తొమ్మిదింటికల్లా బైటికొచ్చాను. నా రూంకి చేరుకున్నాక ఎలా ఉందో కనుక్కుందామని, తొమ్మిదిన్నరకోసారి, పదింటికోసారి, పదిన్నర కోసారి ఫోన్ చేసి కనుక్కున్నాను."

"ఈ మెసేజ్ గురించి మీకు తెలుసా?"

మురళీకృష్ణ ఆ మెసేజ్‌ని వాళ్ళ నాన్నకు చూపించాడు.

"లేదు సర్. మాకీ విషయం అమ్మాయి చెప్పలేదు. బహుశా కంగారు పడతామని చెప్పి ఉండదు" సౌజన్య వాళ్ళ నాన్న అన్నాడు.

"ఇటువంటి మెసేజే మీ హాస్పిటల్లో పనిచేసే విష్వానీ అనే అమ్మాయికొచ్చిన విషయం మీకు తెలుసా?" మురళీకృష్ణ సాత్విక్ వైపు తిరిగి అడిగాడు.

"తెలుసు. నాకా విషయం సౌజన్యనే చెప్పింది."

"అటువంటి మెసేజ్ వచ్చిన తర్వాతే ఆ అమ్మాయి హత్య జరిగింది. మరి సౌజన్యక్కూడా అటువంటి మెసేజ్ వచ్చినపుడు పోలీసులకు ఎందుకు ఇన్‌ఫాం చేయలేదు?"

"విష్వానీ హత్య ఆరుబైట కదా జరిగింది. సౌజన్య యింట్లో ఉండి తలుపులూ కిటికీలు జాగ్రత్తగా బోల్ట్ చేసి పడుకుంటే హంతకుడు లోపలికి రాలేడనుకున్నాను. కానీ వాడెవడో సౌజన్యకు పరిచయస్థుడై ఉంటాడన్న అనుమానమే రాలేదు."

"మీరు తొమ్మిదింటికి వెళ్ళిపోయాననంటున్నారు కదా. మీరెళ్తుంటే చూసిన వాళ్ళెవరైనా ఉన్నారా?"

ఆ ప్రశ్న వినగానే సౌజన్య వాళ్ళమ్మ మురళీకృష్ణ వైపు కోపంగా చూస్తూ "అంటే మీ ఉద్దేశమేమిటి? ఇతను మాక్కాబోయే అల్లుడు. మా అమ్మాయిని ప్రాణంకన్నా అధికంగా ప్రేమించిన వ్యక్తి. ఇతన్నే అనుమానిస్తున్నారా?" అంది.

"మా డ్యూటీ మమ్మల్ని చేయనివ్వండమ్మా. హత్య జరిగిన రోజు హత్య జరగడానికి కొన్ని గంటల ముందు ఈ ఇంట్లోకి వచ్చిన వ్యక్తిగా ఇతను చెప్పిన దాన్ని కూడా క్రాస్ చెక్ చేయాలిగా" అన్నాడు మురళీకృష్ణ.

"ఉన్నారండి. పక్కింటి మోహన్ అంకుల్ అప్పుడే డిన్నర్ చేసొచ్చి, వసారాలో పచార్లు చేస్తుంటే చూసి పల్కరించాను. సౌజన్య ఒంటరిగా ఉందనీ, ఏదైనా అవసరమేమో అప్పుడప్పుడూ కనుక్కుంటూ ఉండండని కూడా చెప్పాను" అన్నాడు సాత్విక్.

సౌజన్య వాళ్ళ నాన్న వైపు చూస్తూ "ఆ మోహన్ ఎవరో ఒకసారి పిలవండి" అన్నాడు మురళీకృష్ణ.

పార్థివ దేహానికి కొద్ది దూరంలో నిలబడి ఉన్న గుంపులో మోహన్ కూడా ఉండటంతో అతను లోపలికొచ్చి పోలీసాఫీసర్‌కి నమస్కారం చేశాడు. అతని వయసు యాభై దాటి ఉంటుంది. పొట్టిగా, లావుగా ఉన్నాడు. బట్ట నెత్తి.. కడుపు ముందుకు పొడుచుకుని వచ్చి ఉంది.

"నిన్న రాత్రి ఇతను బైటికి వెళ్ళడం మీరు చూశారా?" సాత్విక్‌ని చూపిస్తూ అడిగాడు.


"చూశాను సర్. నాకు భోంచేశాక ఓ పావు గంట నడవడం అలవాటు. నిన్న డిన్నర్ చేశాక వసారాలో వాకింగ్ చేస్తుంటే సాత్విక్ కన్పించి విష్ చేశాడు. ఇతను సౌజన్యకు కాబోయే భర్త అని, డాక్టర్‌గా పనిచేస్తున్నాడని మా యింట్లో అందరికీ తెలుసు" అన్నాడు మోహన్.

"అప్పుడు సమయం ఎంతై ఉంటుంది?"

"సరిగ్గా తొమ్మిది గంటలు."

"అంత ఖచ్చితంగా ఎలా చెప్పగలరు? అతను విష్ చేయగానే టైం చూసుకున్నారా?"

"లేదు. అదే సమయంలో టీవీ నైన్‌లో టాప్



నైన్ న్యూస్ మొదలయ్యాయి. మా టీవీ హాల్లో ఉంది. వసారాలో నిలబడినా చక్కగా విన్పిస్తుంది."

"డా. సాత్విక్ వెళ్ళిపోయాక ఎవరైనా ఆ యింట్లోకి వెళ్ళడం చూసారా?"

"లేదు. తొమ్మిదింపావు కల్లా లోపలికెళ్ళి తలుపేసేశాను. పదింటికల్లా నిద్రపోయాను."

"సరే. మీరు వెళ్ళండి" అన్నాడు మురళీ కృష్ణ.

సాత్విక్ వైపు తిరిగి "మీరు సౌజన్యతో చాలా సన్నిహితంగా మెలిగారు కదా. మీకు తెలిసి ఆమె కెవరైనా శత్రువులున్నారా?" అని అడిగాడు.

"లేరు. వెరీ లవ్లీ గర్ల్. దానికి అవకాశమే లేదు."

"మరి నాంచారి ఫోన్ నుంచి వచ్చినట్టు విష్వానీకి, సౌజన్యకే ఎందుకు మెసేజ్‌లు వచ్చాయి? వీళ్ళా అమ్మాయి విషయంలో తప్పుగా ప్రవర్తించి ఉంటారు. ఈ విషయం సౌజన్య మీకేమైనా చెప్పిందా?"

"చెప్పింది. నాంచారిని తమ రూంకు పిలిపించుకుని ర్యాగింగ్ చేసేవాళ్ళమని చెప్పింది. అంతే. అంతకు మించి ఘోరమో నేరమో ఏమీ చేయలేదు. ఒకవేళ ర్యాగింగ్ వల్ల డిప్రెషన్‌కి లోనై చనిపోతే సూయిసైడ్ చేసుకుని చనిపోవాలి కదా. కానీ నాంచారి గుండె ఆగడం వల్ల చనిపోయింది."

మురళీకృష్ణ వాళ్ళకు ధన్యవాదాలు చెప్పి హాల్లోకి వెళ్ళాడు. బాడీని పోస్ట్‌మార్టంకి పంపించే పనిలో నిమగ్నమయ్యాడు.

✦ ✦ ✦

ఆదివారం.. సమయం మధ్యాహ్నం రెండు గంటలు..

ఆ గదిలో ఉన్న ఇద్దరు వ్యక్తులు ప్యారడైజ్ హోటల్ నుంచి తెప్పించుకున్న చికెన్ బిర్యానీ తింటూ మాట్లాడుకుంటున్నారు.

"మన హైద్రాబాద్‌లో దొరికే బిర్యానీ టేస్ట్ ఇంకెక్కడా దొరకదు బావా. నాకైతే రోజూ తినాలనిపించేంత పిచ్చిష్టం ఈ బిర్యానీ అంటే" అన్నాడు శ్రీనివాస్.

"రోజూ తిన్నావనుకో.. మొహం మొత్తుతుంది. ఇలా వారానికో పది రోజులకో తింటేనే ఈ టేస్ట్" అన్నాడతని బావ.

"మన యిళ్ళల్లో వండుకుంటే ఈ రుచి రాదెందుకో.. అమ్మ కూడా వండేది కదా బావా"

అతను బదులివ్వలేదు. అత్త వండేది. కానీ తనకు పెట్టేది కాదు. మరునాడు మిగిలున్న అడుగూబొడుగు మాత్రమే అతని కంచంలో వేసేది. మనుషులెందుకు అంత నిర్దయగా ఉంటారో అనుకోగానే అతనికి బాల్యంలో మేన మామ యింట్లో తను పడిన కష్టాలన్నీ గుర్తొచ్చి మనసు వికలమైంది. ఆ యింట్లో నాంచారి లాంటి బాల దేవత ఉండకపోతే ఎప్పుడో యిల్లొదిలేసి పారిపోయి ఉండేవాడు. నాంచారి

గుర్తుకు రాగానే అనాయాసంగానే అతని కళ్ళు చెమర్చాయి. ఎన్ని కలలు కన్నారో.. ఎంత అందమైన జీవితాన్ని వూహించుకుని మురిసి పోయారో.. అవన్నీ ముగ్గురు సీనియర్లు ఆడిన రాక్షస క్రీడ వల్ల మట్టిలో కలిసిపోయాయి.

బిర్యానీ తినడం పూర్తయ్యాక చేయి కడుక్కోడానికి లేస్తూ "నన్నెవరో ఫాలో అవుతున్నట్టు అనుమానంగా ఉంది బావా" అన్నాడు శ్రీనివాస్.

"ఎందుకలా అన్పించింది?"

"హాస్టల్ నుంచి బైటికొస్తే చాలు నా వెనకే ఒకతను వస్తున్నాడు. నేను ఆగిపోతే అతనూ ఆగిపోతున్నాడు. కాలేజీ వదిలాక కూడా మళ్ళా అతనే.. నాకనుమానం రాకూడదని ఫోన్‌లో ఎవరితోనో మాట్లాడుతున్నట్టు నాటకాలాడుతున్నాడు."

ఆ మాట వినగానే అతను అప్రమత్తమైనాడు. "నాంచారి ఫోన్ నుంచి మెసేజెస్ పంపాం కాబట్టి తప్పకుండా కుటుంబ సభ్యుల మీద పోలీసులకు అనుమానం వచ్చి ఉంటుంది. మామయ్యకు వయసైపోయింది. అత్త ఆడది కాబట్టి ఆమె మీద అనుమానం రాదు. యిక మిగిలింది నువ్వు. మీ అక్కకు నువ్వంటే ప్రాణమని మన వూళ్ళో అందరికీ తెలుసు. నువ్వూ నాంచారి చాలా అన్యోన్యంగా ఉండేవాళ్ళని పోలీసులక్కూడా తెలుసు. కాబట్టి అనుమానితుల జాబితాలో నువ్వు ఫస్ట్ ఉంటావు. ఐతే యికనుంచి మనం జాగ్రత్తగా ఉండటం మంచిది. నువ్వు యిక్కడికి రావడం కూడా తగ్గించు. మరీ అర్జెంట్ ఐతే తప్ప రాకు. ఇంతకూ ఇప్పుడు నువ్వు నా గదికి రావడం ఎవరైనా చూశారా?"

"అంత తెలివిలేనివాడిననుకుంటున్నావా బావా.. నన్ను ఫాలో అవుతున్న శాల్తీనీ బురిడీ కొట్టించి వచ్చా. వాడింకా కాలేజీ గేటు దగ్గర నా కోసం పడిగాపులు కాస్తూ ఉంటాడు" అంటూ నవ్వాడు శ్రీనివాస్.

"ఏం చేశావు?"

"వర్షాకాలం కదా బావా. నా ఫ్రెండ్ ఒకడు రెయిన్ కోట్ తెచ్చుకున్నాడు. వాడ్ని అడిగి రెయిన్ కోట్, హాట్ తీసుకున్నా. కోట్ తొడుక్కుని, హ్యాట్ పెట్టుకుని మరో ఫ్రెండ్ స్కూటర్ మీద వెనక కూచుని ఆ శాల్తీ పక్కనుంచే వచ్చాను. నన్నసలు పట్టించుకోలేదు బావా. వాడి చూపంతా కాలేజీ గేట్ వైపు, పార్కింగ్‌లో ఉన్న నా స్కూటర్ వైపే ఉన్నాయి. వాడేం పోలీసు బావా? అనుమానం కలక్కుండా ఫాలో కావాలి కదా. అదే ఉద్యోగం నాకుంటేనా..."

"పోలీస్ ఉద్యోగం గురించి కలలు కంటున్నావా? మనం చేసిన నేరాలు బైట పడితే ఖైదీలుగా జైల్లో మగ్గాల్సి వస్తుంది. మొదట దాని గురించి ఆలోచించు."

"నాకు ఉరిశిక్ష పడినా పర్వాలేదు బావా. కానీ మా అక్క చావుకి కారణమైన వాళ్ళని వదిలే ప్రసక్తే లేదు. వాళ్ళని చంపేవరకు నా పగ చల్లారదు. ఇద్దరి ఛాప్టర్ క్లోజ్ చేశాం. యింక ఒక్కతే మిగిలుంది."

"నీకన్నా నా మనసులో పగా, ప్రతీకార వాంఛ పది రెట్లున్నాయి శీనూ. సరే మొదట మేకప్ వేసుకో. నీకూ నాంచారికి చాలా పోలికలుండటం మనకు బాగా కలిసొచ్చింది" అన్నాడతను.

శ్రీనివాస్ అద్దం ముందు కూచుని శ్రద్ధగా మేకప్ చేసుకోవడం మొదలెట్టాడు. మొదట మీసం మొత్తం నున్నగా గీకేశాడు. చెంపలు నున్నగా మెరిసేలా షేవ్ చేసుకున్నాడు. మొహానికి క్రీములూ పౌడర్లు అద్దాడు. కళ్ళకు కాటుక రాశాడు. ఐ బ్రోస్‌ని ట్రిమ్ చేసుకుంటూ అన్నాడు "బావా.. ఇలా ఆడవేషం వేసుకున్న ప్రతిసారీ కనీసం పది రోజులు కాలేజీకి డుమ్మా కొట్టాల్సి వస్తోంది."

"మూడుసార్లేగా.. ఇది నాలుగో సారి. క్లీన్ షేవ్‌గా ఉంటే బాలీవుడ్ హీరోలా ఉంటావు తెలుసా?"

"మరి కనుబొమలో.."

"మస్కరాతో దిద్దుకుని కాలేజీకెళ్తే సరి"


"వద్దు బావా.. ఆడపిల్లల ముందు పరువు బోద్ది. కాలేజీ మానేసినా, హాస్టల్లో ఫ్రెండ్స్ పేడి మొహం అంటూ ఎగతాళి చేస్తారు బావా. అందుకే మన వూరికి చెక్కేసి, పది రోజులు యింట్లో విశ్రాంతి తీసుకుంటున్నా."

"సరే. తొందరగా కానీ. సాయంత్రం ఆరున్నర ఏడు మధ్య నువ్వు ఉనీషాకు కన్పించాలి. అర్థమైందా?"

"యింకో గంట పడ్తుంది బావా.. ఆడవాళ్ళు సింగారించుకోడానికి ఎందుకంత సమయం తీసుకుంటారో ఇప్పుడర్థమైంది. వాళ్ళమీద మన మగవాళ్ళు అనవసరంగా జోకులేస్తారు గానీ అరగంటలో ఆడదానిలా మేకప్ కమ్మను.. చెప్తాను" అన్నాడు శ్రీనివాస్.

కనుబొమల్ని పెన్సిల్‌తో దిద్దుకున్నాడు. కనురెప్పలకు మస్కరా పూశాడు. పెదవులకు ఎర్రటి లిప్‌స్టిక్ పూశాడు. తలకు పొడవాటి జుట్టున్న విగ్ అమర్చుకున్నాడు. చుడీదార్, పైజమా వేసుకుని, గుండెల మీద చున్నీ కప్పుకున్నాడు. ఆడవాళ్ళు వాడే చెప్పులు వేసుకుని, అద్దంలో రెండు మూడు భంగిమల్లో చూసుకుని మురిసిపోతూ "బావా.. ఇప్పుడు చూడు ఎలా ఉన్నానో" అన్నాడు.

"పర్‌ఫెక్ట్.. అచ్చం నా నాంచారి బతికొచ్చి ఎదురుగా నిలబడినట్టే ఉన్నావు" అన్నాడు. "నిజంగానే నాంచారి బతికుంటే ఎంత బావుండేదో? ఇప్పుడు ఫైనలియర్ మెడిసన్లో ఉండేది"



అంటూ బొటబొటా కన్నీళ్ళు కార్చాడు.

"ఏడ్వకు బావా.. ఏడిస్తే అక్క బతికొస్తుందా?"

అతను కళ్ళు తుడుచుకుంటూ అన్నాడు. "సరే. నువ్వు జాగ్రత్త. ఎవ్వరికీ అనుమానం రాకూడదు. పూర్తిగా కన్పించకు. ఎక్కువగా క్రీనీడల చాటునే ఉండు. ఫోన్ లేదుగా"

"లేదు బావా.. నువ్వు చెప్పావుగా. ఫోన్ నాతోనే ఉంటే పోలీసులకు నా లొకేషన్ తెల్సిపోతుందని. అందుకే ఫోన్ హాస్టల్ రూంలోనే

పెట్టి వచ్చాను"

"గుడ్.. జాగ్రత్త. పనైపోయాక నేరుగా ఇక్కడికొచ్చేయి."

"సరే బావా" అంటూ శ్రీనివాస్ వయ్యారంగా నడుస్తూ బైటికెళ్ళాడు.

అతను తలుపుకి గడియపెట్టొచ్చి మంచం మీద పడుకున్నాడు. మనసంతా బరువుగా ఉంది. నాంచారి జ్ఞాపకాలు పుట్టలోంచి ఉసుళ్ళు పుట్టుకొచ్చినట్టు పుట్టుకొస్తున్నాయి.

నాన్నకు చిత్తూర్లో కిరాణా కొట్టుండేది. రెండు గదుల స్వంతిల్లు కూడా. తనకు ఆరేళ్ళ వయసున్నప్పుడు అమ్మకు విపరీతమైన కడుపు నొప్పి వచ్చింది. నాన్నకు ఫోన్ చేస్తే కిరాణా కొట్టుని గుమస్తాకు అప్పజెప్పి, అమ్మను డాక్టర్ దగ్గరకు పిల్చుకెళ్ళాడు. తనను పక్కింటివాళ్ళ దగ్గర ఉంచి వెళ్ళారు. తిరిగొచ్చే సమయంలో యాక్సిడెంట్ జరిగింది. ఇద్దరూ అక్కడికక్కడే చనిపోయారు.

అమ్మానాన్నా చనిపోయిన విషయం తెల్సుకుని, తిరపతయ్య మామ వచ్చి, తనను వాళ్ళింటికి పిల్చుకెళ్ళాడు. తిరుపతయ్య తనకు మేనమామ అవుతాడు. అమ్మకు స్వయానా అన్న. మామకు అమ్మంటే చాలా ఇష్టం. అమ్మ కోసం ప్రాణం పెట్టేవాడు. తనను యింటికి పిల్చుకురావడం అత్తకు కంటకింపుగా ఉండేది. మామయ్యను సూటిపోటి మాటలని బాధించేది.

తనకు కొద్దిగా వూహ తెలిశాక అత్తయ్య కోపానికి కారణమేమిటో అర్థమైంది. నాన్న పేరుతో ఉన్న కిరాణా కొట్టుని, రెండు గదుల యింటిని అమ్మేసి ఆ వచ్చిన డబ్బుల్ని మామయ్య బ్యాంకులో ఫిక్సెడ్ డిపాజిట్ చేసి, నామినీగా తన పేరు పెట్టాడట.

'వీడి తిండికీబట్టకు మన డబ్బులు ఎందుకు ఖర్చు చేయాలి? ఆ బ్యాంకులో ఉన్న డబ్బులు వాళ్ళ బాబువేగా.. అవి తీసి ఖర్చు చేయొచ్చుగా' అంటూ గొడవ పెట్టుకుందో రోజు.

'ఎంత తప్పుగా మాట్లాడుతున్నావు కామేశ్వరీ. వాడు నా చెల్లెలి కొడుకు. వాడికి తిండీబట్ట పెట్టలేనంత లేనోళ్ళం కాదు మనం. ఇదేమీ హొటల్ కాదు. వాడికి పెట్టిన తిండికి వాడి దగ్గర్నుంచి డబ్బులు వసూలు చేయడానికి. ఇది వాడి మేనమామ యిల్లు. బ్యాంక్‌లో వేసిన డబ్బు ఇప్పుడప్పుడే తీయను. వాడు పెద్ద చదువుల కొచ్చినపుడు అవసరమైతేనే వాడతాను' అన్నాడు మామయ్య.

'మనకూ ఓ పిల్లుంది. దాన్ని చదివించాలా.. పెంచి పెద్ద చెయ్యాలా.. దానికి పెళ్ళి చేసి ఓ అయ్య చేతిలో పెట్టాలంటే కట్నాలూ కానుకలూ ఇవ్వాలా.. ఎంత ఖర్చవుతుందో ఆలోచించావా? ఏడాదికో రెండేళ్ళకో మనకు మరో పాపో బాబో పుట్టొచ్చుగా. ఇవన్నీ ఆలోచించావా? నా పిల్లలకు చెందాల్సిన డబ్బుని వేరే ఎవడికోసమో ఖర్చు చేస్తానంటే నేనొప్పుకోను' అంది.

'వాడు నా రక్తం పంచుకుని పుట్టిన చెల్లెలి కొడుకు. పరాయివాడు కాదు. వాడి మేనమామ యింట్లో తినే హక్కు వాడికీ ఉంది. యిక మన మ్మాయి పెళ్ళంటావా? యింట్లో మేనల్లుడ్ని ఉంచుకుని పరాయి సంబంధం ఎందుకు చేస్తాను?' అన్నాడు మామయ్య.

'నా కూతుర్ని ఈ నష్ట జాతకుడికిచ్చి చేస్తావా? ఆరేళ్ళకే తల్లినీ తండ్రినీ పొట్టన పెట్టుకున్న జాతకం వీడిది. నా కంఠంలో ప్రాణముండగా

## లాజిక్ పజిల్

ఎవరు ఏ పండు ఏ రోజు తిన్నారు?

ఏడుగురు మిత్రులు పిక్నిక్ కి వెళ్ళారు. అక్కడ సోమవారం నుంచి ఆదివారం వరకు ఏడు రోజులు ఉన్నారు. వారికి ఏడు పండ్లు అందచేయబడ్డాయి. ఒక్కొక్కరు ఒక్కో పండుని తీసుకున్నారు. ఒక రోజు ఒక్కరే పండు తింటారు (వేరే ఆహారం కూడా తీసుకుంటారు). ఈ కింది ఇచ్చిన ఆధారాలు గమనించండి. చివరగా అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పండి. మీ ఆలోచన కూడా రాయగలిగితే రాయండి.

పండ్లు: జామపండు, పుచ్చకాయ, యాపిల్, అరటి పండు, ద్రాక్ష, ఆరెంజ్, కివిస్.

మిత్రుల పేర్లు: రాజు, రాణి, కృష్ణ, రాధ, రామ, సీత, లక్ష్మణ.

ఆధారాలు:

(1) రాధ పండు తిన్న తర్వాతి రోజున రాజు జామపండు తిన్నాడు.

(2) రామ, ద్రాక్ష గాని, పుచ్చకాయ గాని తినదు.

(3) రాధ అరటి పండు గాని, పుచ్చకాయ గాని తినదు.

(4) రామ పండు తినడానికి రెండు రోజుల ముందు సీత అరటి పండు తింది.

(5) ఒకరు ఆఖరున ద్రాక్ష తిన్నారు.

(6) కృష్ణ బుధవారం కివిస్ తిన్నాడు.

(7) కృష్ణ కి - ఆరెంజ్ తినే మరో వ్యక్తికి మధ్య ఇద్దరు వ్యక్తులు వేరేవేరే పండ్లు తిన్నారు.

(8) రాజు పండు తిన్న మూడో రోజున రాణి పండు తిన్నది.

(9) రాజు యాపిల్ తినడు.

ఇప్పుడు మీరు కనుక్కోవలసింది, ఆఖరు రోజున ఎవరు ద్రాక్ష తిన్నారు??

**సరైన సమాధానం వచ్చే నెల ప్రచురిస్తాము. దానితో పాటు సరైన సమాధానాలు రాసిన పాఠక మహాశయుల పేర్లు కూడా ప్రచురిస్తాము.**

అలా జరగనివ్వను. నా కూతుర్ని డాక్టర్ చేద్దామనుకుంటున్నా. వీడూ వీడి నాన్నలా చదువబ్బక ఏ కిరాణా కొట్టో పెట్టుకోడని గ్యారంటీ ఏమిటి? నా కూతుర్ని అనాథకిచ్చి పెళ్ళి చేయను' అంది అత్తయ్య.

ఆమె మాటలు తన చిన్ని హృదయానికి తూట్లు పొడుస్తున్నబాధ తనకు తెలుస్తూనే ఉంది. మామయ్య కోపంతో మండిపడ్డాడు. 'నేనుండగా నా మేనల్లుడు అనాథ ఎలా అవుతాడు? యింకెప్పుడూ అలా అనకు. మర్యాద దక్కదు. వాడు నష్టజాతకుడని ఎలా అంటావు? ఎవరి జాతకంలో ఏం రాసి ఉందో ఎవరు చూడొచ్చారు? పెద్దయ్యాక వీడే పెద్ద ఆఫీసర్ అవుతాడేమో'అన్నాడు.

తను మామయ్యవాళ్ళ పంచన చేరేనాటికి నాంచారి ఏడాదిపిల్ల. మరో ఏడాది తిరిగేసరికి నాంచారికి తమ్ముడు పుట్టాడు. తను చదువుకోడానికి టైమే దొరికేది కాదు. యింట్లో ఉన్నంతసేపు అత్తయ్య ఏదో ఒకపని చెప్తూనే ఉండేది. మామయ్య పొలంనుంచి వచ్చాకే తనకొ్కంత సమయం దొరికేది. అత్తయ్య ఏమైనా పని చెప్పినా 'వాడ్ని చదువుకోనీ. ఆ పనేదో

నేనే చేస్తాలే' అనేవాడు మామయ్య.

ఆదివారాలు ఎప్పుడైనా చికెన్ కూర వండినా అత్తయ్య తనకు పెట్టేది కాదు. మామయ్య బైటి కెళ్ళిన సమయం చూసి పచ్చడేసి నిన్నటి మిగిలి పోయిన సంగటుంటే పెట్టేది. మామయ్య తినే టప్పుడు 'వాడికి పెట్టావా?' అని అడిగేవాడు. 'ఆ.. పెట్టకపోతే నువ్వూరుకోవుగా. కడుపు నిండా పెట్టాను. సగం కోడికూర వాడే తిన్నాడు' అనేది. మామయ్య నవ్వి 'తింటే తిన్నాడులే. ఎదిగే పిల్లవాడు కదా' అనేవాడు.

అత్తయ్య తనను ముందే హెచ్చరించిపెట్టేది. 'నీ మామయ్యతో ఈ విషయాలేమైనా చెప్పా వనుకో. మరుక్షణం ఈ యింట్లోంచి నిన్ను బైటికి గెంటేస్తాను' అనేది. తను భయంతో వణికి పోయేవాడు. అలా జరిగితే తనకీ ఆధారం కూడా ఉండదని, అత్తయ్య ఎంత నిరాదరిం చినా మౌనంగా భరించేవాడు.

నాంచారికి వూహ తెల్సినప్పటినుంచి తనీ యింట్లో ఒంటరి అనుకోవడం మానేశాడు. నాంచారి తనను అంటిపెట్టుకునే ఉండేది. తను ఎక్కడికెళ్ళినా 'బావా.. నేనూ వస్తాను' అంటూ వెంటబడి వచ్చేది. తను చదువుకుంటుంటే 'నేనూ చదువుకుంటాను బావా' అంటూ తన పక్కన కూచుని పుస్తకాల్లోని బొమ్మల్నిచూపిస్తూ 'ఇదేమిటి.. అదేమిటి' అంటూ ఆరాలు తీసేది.

'యింట్లో మేనల్లుడ్ని ఉంచుకుని పరాయి సంబంధం ఎందుకు చేస్తాను' అని మామయ్య అత్తయ్యతో అనడం విన్నప్పటినుంచి తన మనసులో ఓ భావం నాటుకుపోయింది. నాంచారి తనకు కాబోయే భార్య.. నాంచారికి ముల్లు గుచ్చుకున్నా అది తన గుండెలో గుచ్చుకున్నట్టు విలవిల్లాడిపోయేవాడు.

ఓ రోజు అత్తయ్య యింట్లో చికెన్ బిర్యానీ చేసింది. పిల్లలకు పెట్టకముందే తనకు రెండు జొన్న రొట్టెలు వేసి, నంజుకోడానికి తొక్కుడు పచ్చడి పెట్టింది. తను తిని లేచాక, పిల్లలకు బిర్యానీ వడ్డించింది. నాంచారి 'బావక్కూడా బిర్యానీ పెట్టు' అని వాళ్ళమ్మతో అంది. 'వాడికి పెట్టాన్లే. నువ్వు తిను' అంది అత్తయ్య.

'నువ్వు పెట్టలేదు. నేను చూశాను. బావకు రొట్టెలు పెట్టావు' అంటూ వసారాలో కూచున్న తనకు వినిపించేలా 'బావా.. లోపలికిరా. బిర్యానీ తిందువుగానీ' అంది.

'ఏంటే బావా ఎప్పుడు చూసినా బావాబావా అంటూ వాడి వెంట కుక్కపిల్లలా తిరుగుతా వెందుకే. వాడికి దూరంగా ఉండమని చెప్పానా నోర్మూసుకుని తిను' అంది అత్తయ్య.

'నేను తినను. బావక్కూడా పెడ్తేనే తింటాను' అంది నాంచారి.

అత్తయ్య నాంచారి వీపుమీద గట్టిగా రెండు దెబ్బలు వేసి 'ఇప్పుడు తిను. తినకపోయావో వొళ్ళు చీరేస్తాను' అంది.


నాంచారి వెక్కివెక్కి ఏడుస్తూనే కొద్దిగా తిని లేచింది.

అత్తయ్య దొడ్లో బట్టలుతుకుతున్న సమయంలో ప్లేట్లో బిర్యాని వేసుకుని నాంచారి తనదగ్గరకొచ్చి 'బావా.. తొందరగాతిను.. ముక్కలు బాగా వేశాన్లే' అంది నవ్వుతూ.

'వద్దు. అత్తయ్య చూస్తే మనిద్దర్నీకొడ్తుంది' అన్నాడు తను.

'అమ్మ బట్టలుతుకుతోంది. ఇప్పుడప్పుడే రాదు. తినుబావా. తినకపోతే నామీద ఒట్టే'

**ఆత్మసాక్షికి విరుద్ధంగా ఏ పనీ చేయవద్దు**
**- ఐన్ స్టీన్**



అంది.

'వద్దు.. నాకు భయమేస్తోంది. అత్తయ్యకు తెలిస్తే నన్నీ యింట్లోంచి బైటికి పంపించేస్తుంది' అన్నాడు తను.

'నిన్ను పంపిస్తే నీతోపాటు నేనూ వచ్చేస్తాను బావా. నాన్నకు నేనన్నా నువ్వన్నా యిష్టం కదా. నాన్న ఒప్పుకోడుగా. తిను. నాకోసం తిను బావా' అంటూ గడ్డం పట్టుకుని బతిమాలింది.

తన చిన్ని చేతుల్తో అలా బతిమాలుతుంటే.. ఎంత బావుండిందో. తన అమ్మ బతికొచ్చి బతి మాలుతున్నట్టు.. నాంచారి తనకు అమ్మలానే కన్పించేది. బుజ్జి బుజ్జి అమ్మ.. తన చిట్టి చేతుల్తో అన్నం ముద్దలు తిన్పించే అమ్మ.. అప్పుడు నాంచారి వయసు ఆరేళ్ళు. తనకు పద కొండేళ్ళు.

నాంచారి స్కూల్‌కెళ్తున్నప్పుడు అత్తయ్య రూపాయో అర్థరూపాయో చేతిలో పెట్టి 'ఏమైనా కొనుక్కో' అని ఇచ్చేది. నాంచారి ఏమీ కొను క్కునేది కాదు. ఆ డబ్బులు దాచిపెట్టి, తన చేతికిస్తూ 'బావా.. ఏమైనా కొనుక్కో' అనేది.

'నాకొద్దు. నువ్వే కొనుక్కో. నువ్వు నాకన్నా చిన్నపిల్లవి కదా' అని తనంటే 'చిన్నపిల్లనా.. చూడు ఎంత పెద్దదాన్నయిపోయానో' అంటూ నవ్వేది. నాంచారివి ఎంత పెద్దకళ్ళో.. అర చేయంత వెడల్పున.. నక్షత్రాల్లా మెరుస్తూ ఉండేవి.

నాంచారి పెద్దయ్యేకొద్దీ తన గురించి చాలా శ్రద్ధ తీసుకునేది. తనకేకష్టం కలక్కుండా బాడీ గార్డ్‌లా కాపాడుకునేది. తనకోసం అత్తయ్యతో ఎన్నిసార్లు గొడవపడేదో..

మామయ్యక్కూడా అత్తయ్యవల్ల మనశ్శాంతి లేకుండా పోయింది. అందుకే తనను తొమ్మిదో తరగతినుంచే హాస్టల్లో ఉంచి చదివించాడు.

నాంచారి పదో తరగతిలో స్కూల్ ఫస్ట్ వచ్చింది. అత్తయ్య మామయ్యా దాన్నిబిజెడ్‌సి గ్రూప్ తీసుకోమని బలవంత పెట్టసాగారు. నాంచారిని డాక్టర్ చేయాలని వాళ్ళ కోరిక.

ఆ రోజు నాంచారి హాస్టల్‌కొచ్చి తనను కల్సుకుంది. 'బావా.. నువ్వు చెప్పు. నేనేం కావా లని కోరుకుంటున్నావు? నాకు మా అమ్మానాన్న కన్నా నువ్వేమనుకుంటున్నావనేదే ముఖ్యం. నేను నీ కాబోయే భార్యని. నీ భార్య డాక్టర్ కావాలనుకుంటున్నావా, ఇంజనీర్ కావాలను కుంటున్నావా లేదా గవర్నమెంట్ ఆఫీసర్ కావా లనుకుంటున్నావా? నువ్వేం కోరుకున్నా అది సాధించడానికి నా శాయశక్తులా ప్రయత్నిస్తాను బావా' అంది.

'మొదట నువ్వేం కావాలనుకుంటున్నావో చెప్పు' అన్నాడు తను.

'నిజం చెప్పనా.. నీ భార్య కావాలనుకుం టున్నా. మిగతావన్నీ నీ ఇష్టం. నీ ఇష్టమే నా ఇష్టం' అంటూ నవ్వింది. తనకాసమయంలో పాత పాటొకటి గుర్తొచ్చింది. 'మనసున మనసై బతుకున బతుకై తోడొకరుండిన అదే భాగ్యమూ అదే స్వర్గమూ' అనే పాట. అంతకన్నాఎవరైనా కోరుకునే స్వర్గం మరేముంటుంది?

'నువ్వు డాక్టర్ కోర్స్ చేయగలవా?' అని అడిగాడు తను.

'ఎందుకు చేయలేను?' అంటూ ఎదురు ప్రశ్నించింది.

'నీకు బొద్దింకలన్నా, ఎలుకలన్నా భయం కదా. మరి ఇంటర్లో కప్పల్ని, బొద్దింకల్ని డిసెక్షన్ చేయగలవా? యంబీబీఎస్‌లో అనాటమీ క్లాసెస్‌లో శవాల్ని కోస్తుంటే చూడగలవా?' అన్నాడు తను.

'బావా.. నేను భయస్థురాల్ని.. నిజమే. కానీ నీకోసం దెయ్యాల్తో యుద్ధం చేయాల్సివచ్చినా చేస్తాను బావా' అంది తను.



ఎంసెట్‌లో మంచి ర్యాంక్ తెచ్చుకుని మెడిసన్లో ఫ్రీ సీట్ సంపాదించుకుంది. ఆ రోజెంత సంబరపడిపోయిందో. తను గిఫ్ట్‌గా మొబైల్ ఫోన్ కొనిచ్చాడు. దాన్నెంత అపురూపంగా చూసుకునేదో.

'ఈ ఫోన్ ఎందుకు కొనిచ్చానో తెలుసా? మెడికల్ కాలేజీలో ఉదయం నుంచి రాత్రి పడుకోబోయేవరకు జరిగిన విషయాలన్నీ నాకు పూస గుచ్చినట్టు చెప్పాలి. అర్థమైందా?' అన్నాడు తను.

'సరే బావా.. ఫోన్ చేయను. ప్రైవసీ ఉండదు. వాట్సప్ మెసేజెస్ ఇస్తాను' అంది తను.

మొదటిరోజు తనను ముగ్గురు సీనియర్లు తమ రూంకి పిలిచి ర్యాగ్ చేసినట్టు మెసేజ్ చేసింది. 'భయంగా ఉంది బావా' అని కూడా రాసింది. 'భయపడకు. అవన్నీమామూలే. లైట్ తీస్కో' అని నాంచారికి ధైర్యం చెప్పాడు.

వాళ్ళు రోజూ పిలిచి హింస పెడ్తున్నారని రాసింది. 'ప్రిన్సిపాల్‌కి కంప్లెయింట్ చేయి' అన్నాడు.

'వద్దు బావా. అది మనసులో పెట్టుకుని యింకా సతాయిస్తారని భయం' అంది.

'ఐతే యింకొన్నిరోజులు ఓపిక పట్టు. అన్నీ సర్దుకుంటాయి' అన్నాడు తను.

ఆరోజు విష్వానీ పెట్టిన ప్రపోజల్ గురించి కూడా నాంచారి తనకు మెసేజ్ పెట్టింది. 'రాత్రి పన్నెండింటికి మార్చురీ గదికెళ్ళి తన అనాటమీ పుస్తకం తెచ్చిస్తే ఇకముందు ర్యాగ్ చేయరట. వీళ్ళ వల్ల చదువు సాగడం లేదు బావా. ఇదేదో చేసేస్తే ఆతర్వాత ప్రశాంతంగా చదువుకోవచ్చు కదా అనిపిస్తోంది. ఏమంటావు?' అని రాసింది.

'వద్దు. నీకసలే భయం ఎక్కువ. ఇప్పటికైనా మించిపోయింది లేదు. నేను చెప్పినట్టు వాళ్ళ మీద కాలేజీ ప్రిన్సిపాల్‌కి కంప్లెయింట్ చేయి' అన్నాడు తను.

'అలా చేస్తే యింకా కక్ష పెట్టుకుని సతాయిస్తారని చెప్పానుగా బావా. మనశ్శాంతి ఉండదు. వాళ్లు చేయమన్నట్టే చేస్తే సరిపోతుంది' అంది.

'నేనూ వస్తాను. యిద్దరం కలిసి మార్చురీ గదిలోకి వెళ్దాం' అన్నాడు.

'వద్దు బావా. ఆవిషయం తెలిస్తే నేను ఓడిపోయానంటారు. మళ్ళా యింకేదో చేయమంటారు. పర్లేదులే. ఏమీకాదు. నిన్ను తల్చుకుంటూ లోపలికెళ్తాను. అప్పుడు భయమేయదు' అంది.

ఆరోజు రాత్రి తను చాలాసేపు సందిగ్ధావస్థలో ఉండిపోయాడు. మార్చురీ దగ్గరకు నాంచారికి తోడుగా వెళ్ళాలా వద్దా అనే ఆలోచన.. వెళ్తే నాంచారి భయపడకుండా ఉంటుంది. కానీ తను తోడు వెళ్ళినట్టు వాళ్ళకు తెలిస్తే నాంచారి చేసిందంతా వృథా అయిపోతుంది.

కానీ రాత్రి పదకొండూనలభైకి మార్చురీకి వెళ్ళడానికే నిర్ణయించుకున్నాడు. ఏదేమైనా నాంచారిని కాపాడుకోవడం ముఖ్యమనిపించింది. నాంచారిని ఏడిపిస్తున్న ఆ ముగ్గురు సీనియర్లమీద చాలా కోపం వచ్చింది. మరునాడు కాలేజీ ప్రిన్సిపాల్‌ని కల్సుకుని వాళ్ళమీద కంప్లెయింట్ ఇవ్వాలని తీర్మానించుకున్నాడు.

స్కూటర్ మీద వేగంగా వేళ్తే మార్చురీని

చేరుకోడానికి పావుగంటకంటే ఎక్కువ సమయం పట్టదు. వేగంగా దూసుకెళ్తున్న ఒకటోరెండో కార్లో స్కూటర్లో తప్ప రోడ్డు దాదాపు నిర్మాన ుష్యంగా ఉంది. తను స్కూటర్ని ఎనభై కిలోమీటర్ల వేగంతో పోనిస్తున్నాడు. మనసు నిండా నాంచారి గురించిన ఆలోచనలే. పన్నెం డంటే సరిగ్గా పన్నెండుకి నాంచారి లోపలి కెళ్తుందా? ముందుగా వెళ్తేనో? అప్పుడు తను వెళ్ళి కూడా ప్రయోజనం ఉండదు.

అకస్మాత్తుగా కుక్క రోడ్డుదాటుతూ స్కూటర్ కింద పడింది. తను స్కూటర్తోపాటు కింద పడి పోయాడు. వొళ్ళంతా దోక్కొనిపోయింది. కుక్క కాలు విరిగినట్టుంది. అది కాలు ఈడ్చు కుంటూనే నొప్పితో మూల్గుతూ వెళ్ళిపోయింది. తను లేచి స్కూటర్ని లేపి, స్టార్ట్ చేయబోతే స్టార్ట్ కాలేదు. సమయం గడిచేకొద్దీ తనలో టెన్షన్.. దాదాపు ఐదారు నిమిషాలు కష్టపడ్డాక స్కూటర్ స్టార్ట్ అయింది.

తను మార్చురీని చేరుకునేటప్పటికి, దానికి తాళం వేసిఉంది. వాచ్‌మన్ ఆవులిస్తూ కుర్చీలో కూచుని ఉన్నాడు.

'నిజం చెప్పు. ఓ పది పదిహేను నిమిషాల క్రితం ఏం జరిగింది? ఎవరెవరొచ్చారు?' అని అడిగాడు తను.

'ఎవ్వరూ రాలేదు సార్' అన్నాడు వాచ్‌మన్.

'నీకు విష్వానీ ఫోన్ చేసింది. వాళ్ళిచ్చిన డబ్బుకు ఆశపడి నువ్వు తాళం తీశావని నాకు తెలుసు. నాకు నిజం చెప్తే నీకేమీ నష్టం జరగదు. లేదంటావా మీ ప్రిన్సిపల్‌కి నీగురించి కంప్లె యింట్ చేస్తా. నా దగ్గర నిన్ను పట్టించే ఆధా రాలున్నాయి' అంటూ బెదిరించాడు.

వాచ్‌మన్ భయపడిపోయాడు. 'వద్దుసార్, కంప్లెయింట్ చేయకండి. పిల్లలు కలవాణ్ణి. ఉద్యోగం వూడిపోతే నాకుటుంబమంతా పస్తుల్తో చావాల్సి వస్తుంది' అంటూ ప్రాధేయపడ్డాడు.

'సరే. కంప్లెయింట్ చేయను. ఏం జరిగిందో చెప్పు'అన్నాడు.

'సౌజన్య గారొచ్చి తాళం ఇవ్వమంటే ఇచ్చేసి, పక్క బిల్డింగ్ మెట్ల దగ్గరకెళ్ళి కూచున్నా. మళ్ళా ఆ అమ్మాయి ఫోన్ చేశాక వచ్చి తాళం వేశాను. అంతే సర్. నాకింకేమీ తెలియదు' అన్నాడతను వణికిపోతూ.

'ఏమీ దాచకుండా చెప్పు, తర్వాతేం జరి గింది? మరో అమ్మాయి రావడం నువ్వు చూశావా?'


'లేదుసార్. కానీ ఎవరో కెవ్వున కేక పెట్టి నట్టు మాత్రం విన్పించింది.'

అక్కడ ఏం జరిగుంటుందో తనకు అర్థ మైంది. మార్చురీలోకి మొదట సౌజన్య వెళ్ళి శవంలా పడుకుని ఉంటుంది. నాంచారి లోప లికి రాగానే దయ్యంలా భయపెట్టి ఉంటుంది. నాంచారి భయంతో కెవ్వున అరచి హాస్టల్ వైపుకు పరుగెత్తి ఉంటుంది.

నాంచారి మొబైల్‌కి మూడుసార్లు కాల్ చేశాడు. ఫోన్ మోగుతోంది కానీ నాంచారి రెస్పాండ్‌కాలేదు. హాస్టల్‌కెళ్దామనుకున్నాడు. వెళ్ళినా ప్రయోజనం ఉండదు. అంత రాత్రి ఎవర్నీ కల్సుకోడానికి వీలుండదు. పది నిమిషా లాగి మళ్ళా ఫోన్ చేశాడు. స్విచాఫ్ అని

**Puzzle-5 Answer**

**వాళ్ళు కవలలు కాదు: వాళ్ళు ట్విన్స్ కాదు. ట్రిప్లెట్స్. (ముగ్గురు)**



వచ్చింది. నాంచారి రూంకి చేరుకుని ఫోన్ స్విచాఫ్ చేసి పడుకుని ఉంటుందనుకుని తను వెళ్ళిపోయాడు.

మరునాడుదయం మామయ్య నుంచి ఫోన్ వచ్చింది. మామయ్య ఏడుస్తున్నాడు. తను కంగారు పడిపోతూ 'ఏమైంది మామయ్యా' అని అడిగాడు. 'నాంచారి గది మధ్యలో చనిపోయి కన్పించిందని హాస్టల్ వార్డెన్ ఫోన్ చేసి చెప్పిందిరా. మేము బయల్దేరుతున్నాం' అన్నాడు.

ఆమాట వినగానే తన కాళ్ళకింది నేల రెండుగా చీలిపోయినట్టనిపించింది.

నాంచారి దేన్నో చూసి భయపడి చచ్చిపోయినట్టు ప్రాథమిక సాక్ష్యాధారాల ద్వారా తెలుస్తోందని పోలీసులు చెప్పారట. అంటే నాంచారిని ఎవరో గుండె ఆగిపోయేంతగా భయపెట్టి ఉండాలి. మార్చురీలో సౌజన్య భయపెట్టిన దాంతో చచ్చిపోయేట్టయితే అక్కడే చచ్చిపోవాలి కదా. హాస్టల్‌రూం దాకా వెళ్ళిందంటే ఆమె చావుకి కారణం అదికాదు. యింకేదో జరిగుంటుంది. సౌజన్య రూంలోని మిగతా ఇద్దరుకూడా నాంచారిని మరింత భయపెట్టేలా ఏదో చేసి ఉంటారు.

తను కూడా లేడీస్ హాస్టల్‌ని చేరుకున్నాడు. అప్పటికే గదిలో, గదిబైట, కారిడార్లో చాలా మంది మెడికల్ స్టూడెంట్స్, డాక్టర్లు, నర్సులు ఉన్నారు. తను నాంచారి గదిలోకెళ్ళి చూశాడు.

నాంచారి వెల్లకిలా పడిపోయి ఉంది. కళ్ళు భయంతో విచ్చుకుని ఉన్నాయి. తలభాగం తలుపు వైపుంది. అంటే నాంచారి లోపలికి రావడంతోటే దేన్నోచూసి భయపడి, వెనక్కి విరుచుకుని పడిపోయిఉండాలి.

తను ప్రేమించిన నాంచారి.. తనను అమ్మలా ఆదుకున్న నాంచారి.. తనకోసమే మెడిసన్లో చేరిన నాంచారి. ఆమెనలా విగతజీవిగా చూడగానే దుఃఖంతోపాటు కోపంతో రక్తం మరిగిపోయింది. ఆమె చావుకి కారణమైనవాళ్ళను వదలకూడదని ఆ క్షణమే నిర్ణయించుకున్నాడు.

ఆమెకు తను గిఫ్ట్‌గా యిచ్చిన మొబైల్ ఫోన్ విరిగిపోయి గోడపక్కన పడిపోయిఉంది. దానికి కొద్దిదూరంలో మూలనఉన్న డస్ట్‌బిన్‌కి ఆనుకుని సిమ్‌కార్డ్ కన్పించింది. తను వొంగి ఆ సిమ్‌కార్డ్‌ని తీసుకుని జేబులో వేసుకున్నాడు. ఎవరి హడావిడిలో వాళ్ళుండటంతో తను సిమ్ కార్డ్ తీసుకోవడం ఎవ్వరూ గమనించలేదు.

మామయ్యవాళ్ళు వచ్చేవరకు తనక్కడ ఉండటంవల్ల అనవసరంగా తను ఎక్స్‌పోజ్ అయ్యే అవకాశం ఉందనిపించింది. నాంచారి చావుకి కారణమైన వాళ్ళమీద పగ తీర్చుకోవాలంటే తన గురించి ఎవరికీ తెలియకపోవడమే మంచిదనిపించి, అక్కడినుంచి మెల్లగా జారుకున్నాడు.

మామయ్యవాళ్ళు వచ్చాక తనకు ఫోన్ చేస్తే, 'నాంచారిని ఆ స్థితిలో చూసి తట్టుకోలేకపోయాను మామయ్యా. అప్పటినుంచి ఆరోగ్యం బాగోలేదు. జొరమొచ్చేసింది. రూంకొచ్చి పడుకున్నా' అంటూ అబద్ధం చెప్పి తప్పించుకున్నాడు. కానీ పోస్ట్‌మార్టం పూర్తయి శవాన్ని

అప్పగించాక, తమ వూళ్ళో అంతిమ సంస్కారాలప్పుడు మామయ్యతోపాటు దగ్గరుండి జరిపించాడు.

తన మనసులో ఓ పథకాన్ని రూపొందించుకున్నాడు. దానికోసం ఇన్నాళ్ళూ ఆగాల్సి వచ్చింది. శ్రీనివాస్‌లో నాంచారి పోలికలుండటంతో అతనికి పద్దెనిమిదేళ్ళు వచ్చేవరకు వేచి ఉన్నాడు. ఇప్పుడు తను వేసుకున్నప్లాన్ విజయవంతంగా అమలవుతోంది.

ఉనీషాని కూడా హతమారిస్తే తన ప్రతీకార వాంఛ పూర్తవుతుంది.

✦ ✦ ✦

ఉనీషా వాళ్ళ యింటికి కొద్ది దూరంలో నిలబడి ఆమె బైటికి రావడం కోసం ఎదురు చూస్తున్నాడు శ్రీనివాస్.

సమయం ఆరు కావస్తోంది. తప్పకుండా ఈ రోజు భార్యాభర్తలు షాపింగ్‌కి వెళ్తారన్న నమ్మకం.. రేపు ఉనీషా పుట్టిన రోజు. చీరో, డ్రెస్సో కొనడానికి ఆమె భర్త ఆమెను తప్పకుండా బైటికి పిల్చుకెళ్తాడు. వాళ్ళు షాపింగ్ చేసే సమయంలో ఉనీషాకు లిప్తపాటు కన్పించి భయాన్ని కలిగించాలని ప్లాన్.

లోపల ఉనీషాను షాపింగ్‌కి రమ్మని బతిమాలుతున్నాడు ఆమె భర్త సిద్దిఖీ.

"ఎన్ని రోజులని ఇలా ఓ సరదా లేకుండా ఓ షికారు లేకుండా యింట్లో దాక్కుంటావు? రేపు నీ బర్త్‌డే కోసం మంచి చీర కొందాం పద" అన్నాడు సిద్దిఖీ.

"నిజం చెప్పాలంటే నాకు బర్త్‌డే జరుపుకోవాలన్న ఉత్సాహమే లేదు. షాపింగేమీ వద్దు. యింట్లోనో నాతో కబుర్లు చెప్తూ కూచోండి" అంది ఉనీషా.

"మన నిఖా జరిగిన ఇన్నేళ్ళలో ఎప్పుడైనా నీ బర్త్‌డేకి నీకు గిఫ్ట్ కొనకుండా ఉన్నానా? తప్పదు. కొనాల్సిందే. బయల్దేరు."

"నేను రానని చెప్తున్నానా?"

"చూడు బేగం. సౌజన్య మర్డర్ జరిగి దాదాపు నెల రోజులు జరిగిపోయాయి. నీకు ఎలాంటి మెసేజెస్ కూడా రాలేదు. యింకెందుకు భయం? నీకేమీకాదు. రా వెళ్దాం"

"మురళీకృష్ణ గారు ఏమని హెచ్చరించి వెళ్ళారో గుర్తుందిగా. నాంచారి చనిపోయిన సమయంలో మా రూంలో ఉన్న ముగ్గురిలో ఇద్దరు హత్య చేయబడ్డారు. విత్ ఆల్ ప్రాబబిలిటీ మూడో హత్య నాదవ్వొచ్చని కదా అన్నారు. మన జాగ్రత్తలో మనం ఉండటం మంచిది."

"ఈ నెల రోజులుగా నిన్ను ఉదయం హాస్పిటల్ దగ్గర దిగబెట్టి రావడం, మళ్ళా సాయంత్రం వచ్చి పికప్ చేసుకోవడం.. ఇదే నా దినచర్యగా మారిందిగా. ఎటువంటి సమస్యా రాలేదుగా. ఇప్పుడు కూడా నేను నీ పక్కనే ఉంటానుగా. యింక భయమెందుకు?"

"సౌజన్యకు హోటల్లో నాంచారి కన్పించిందని చెప్పాను మర్చిపోయారా? అప్పుడు దాని పక్కన డాక్టర్ సాత్విక్ కూడా ఉన్నారు. నాక్కూడా అలా బైటికొస్తే నాంచారి కన్పిస్తుందని భయం."

"కన్పించనీ.. దాన్ని జుట్టు పట్టుకుని లాక్కొచ్చి నీ ముందు పడేస్తాను. దెబ్బకు రెండు హత్యల మిస్టరీ విడిపోతుంది. నా పేరు పేపర్ల నిండా వస్తుంది."

"చాల్లెండి జోకులు.. మీరు పట్టుకోడానికి

అది మనిషైతేగా. అది ప్రేతాత్మ.. రూహ్."

"కొన్ని రోజుల్లో డాక్టర్ కాబోతున్నావు.. నువ్వు కూడా ఏంటీ బేగం? ఇరవై ఒకటో శతాబ్దంలో ఉన్నాం మనం. ఇప్పుడు కూడా ప్రేతాత్మల్ని, దయ్యాల్ని నమ్మితే ఎలా చెప్పు. అది తప్పకుండా మనిషే. ఎవరికో మేకప్ వేసి సౌజన్యను భయపెట్టి ఉంటారు."

"మనిషే ఐతే సౌజన్యకు కన్పించి, సాత్విక్ గారి కళ్ళకు ఎందుకు కన్పించలేదు? సాత్విక్ పిల్లర్ దగ్గరకెళ్ళి వెతికినా ఎలా మాయమైంది? మనిషైతే అక్కడే ఉండాలిగా. అక్కడినుంచి పారిపోవడానికి మరో మార్గం లేదని కదా సౌజన్య చెప్పింది. అది తప్పకుండా ప్రేతాత్మనే."



"చాల్లే ఆపు. ఐనా నువ్వేం చేశావని నీ మీద పగబడ్తుంది? ర్యాగింగ్ చేశావు. అంతేగా. నన్ను నమ్ము. నీకేమీ కాదు. సరదాగా అలా తిరిగేసి, వచ్చేటప్పుడు ఓ చీర కొనుక్కుని వద్దాం పద."

"విష్వానీగానీ, సౌజన్యగానీ చేసిన దుర్మార్గం ఏముందని? వాళ్ళు కూడా ఆ అమ్మాయిని రూంకి పిలిచి ర్యాగ్ చేశారు. అంత మాత్రానికే వాళ్ళు హత్యకు గురయ్యారు కదా. నన్ను కూడా హత్య చేసే అవకాశం ఉంది." ఉనీషా కళ్ళలో భయం కన్పించింది.

"ఈ హత్యలు ప్రేతాత్మే చేస్తుందంటావు. చేతిలో కత్తి పట్టుకుని.. హౌ రిడిక్యులస్"

"ఏమో.. నాకవన్నీ తెలియవు. నేను రాను."

"సరే. నేను బైటికెళ్తే ఒంటరిగా ఉండటానికి భయం వేయదా?"

"వేస్తుంది. అందుకే మీరు కూడా వెళ్ళకండి."

"వెళ్ళక తప్పదు బేగం. వెళ్ళినా తొందరగా వచ్చేస్తాను. ధైర్యంగా ఉంటావా?"

"ఉంటాలెండి. తప్పదంటున్నారుగా. తలుపులన్నీ వేసేసుకుని మీరు వచ్చేవరకూ బెడ్రూం దాటి బైటికి రాను. ఐనా మీకు మీ బేగం కన్నా రేపటికోసం చీర కొనడం ముఖ్యమైపోయింది కదా" బుంగమూతి పెడ్తూ అంది.

"ఈ బేగం మీద ఉన్న ప్రేమ కోసమేగా చీర కొనడానికి వెళ్తోంది. రేపు నా భార్య బర్త్డే గ్రాండ్‌గా జరపాలి కదా" అంటూ నవ్వాడతను.

అతను కారు స్టార్ట్ చేసేవరకు గుమ్మం దగ్గర నిలబడి "తొందరగా వచ్చేయండి" అనేసి, తలుపేసుకుని లోపలికెళ్ళిపోయింది.

కార్లో డాక్టర్ సిద్దిఖీ ఒక్కడే బైటికెళ్ళడాన్ని గమనించాడు శ్రీనివాస్. ఇప్పుడేం చేయాలో అతనికి అర్థం కాలేదు. ప్లాన్ ప్రకారమైతే వాళ్ళు షాపింగ్ చేస్తున్న సమయంలో తను కన్పించాలి. ఇప్పుడు ఉనీషా యింటిలోపలే ఉంది. యింటిలోపలికెళ్ళి భయపెట్టాలా? లోప

లికి ఎలా వెళ్ళాలి? చుట్టూ ఇళ్ళున్నాయి. ప్రహరీ గోడ దూకి లోపలికెళ్ళడానికి వీల్లేదు. తప్పకుండా ఎవరో ఒకరు గమనించే ప్రమాదం ఉంది.

శ్రీనివాస్ ఆలోచిస్తూ అక్కడే నిలబడిపోయాడు.

గదిలోపల మంచం మీద కూచుని ఉన్న ఉనీషా ఆలోచనల్లో మునిగిపోయింది. ఆ రోజు విష్వానీ మాట తను వినకుండా ఉండాల్సింది. ర్యాగ్ చేయడం వేరు. గుండెలు అవిసిపోయేలా భయపెట్టే ప్లాన్ వేరు. నాంచారి అసలే పిరికిది. దాని గుండె బలహీనమని తెలిసి కూడా తనా దుర్మార్గంలో పాలు పంచుకుంది.

టీనేజ్‌లో ఉండే అల్లరి చేయాలన్న మనస్తత్వం.. కానీ అది ఒక ప్రాణాన్నే బలిగొంటుందని తను వూహించలేకపోయింది. ఐనా ఆ రోజు జరిగిన సంఘటనల్లో తన పాత్ర చాలా స్వల్పం. నాంచారిని అమితంగా భయపెట్టింది మార్చురీలో సౌజన్య.. హాస్టల్ రూంలో విష్వానీ.. నాంచారి గుండె ఆగి చనిపోవడానికి కారణం వాళ్ళిద్దరే. తన వల్ల ఆ అమ్మాయి పెద్దగా ఏమీ భయపడలేదు. అప్పటికే హాస్టల్ వైపుకు పరిగెత్తుతూ వస్తోన్న నాంచారి ముందుకెళ్ళి తను నిలబడింది. నాంచారి క్షణం సేపే తన వైపు చూసి, మరుక్షణం పక్కకు జరిగి హాస్టల్ వేపుకు వెళ్ళిపోయింది.

చిన్న తప్పు.. కానీ తనకు పెద్ద శిక్ష విధించబోతున్నారనిపిస్తోంది. తన ప్రమేయం చాలా స్వల్పమని వాళ్ళకెలా తెలుస్తుంది? ఎవరు చెప్తారు? నాంచారి చావుకి కారణం విష్వానీతో పాటు రూంలో ఉన్న మిగతా ఇద్దరు కూడా అని అనుకోవడం సహజం. ఒకవేళ ప్రేతాత్మ కాకుండా నాంచారి తరఫు వాళ్ళెవరైనా పగతో హత్యలు చేస్తుంటే వాళ్ళకు ఆ రోజు రాత్రి జరిగిందేమిటో తప్పకుండా తెలిసుంటుంది. మరి తన వల్ల జరిగింది చిన్న తప్పే అన్న విషయం వాళ్ళకు తెలియదా? తెలిసుంటే తన జోలికి రారు. తనను చంపాలనుకోరు.

సౌజన్య చనిపోయి నెల కావస్తున్నా విష్వానీకి, సౌజన్యకు వచ్చినట్టు తనకు మెసేజ్ రాకపోవడం, నాంచారి తన కళ్ళకు కన్పించకపోవడం గురించి ఆలోచిస్తే తనను హత్య చేసే ఉద్దేశం వాళ్ళకు లేదనే అనిపిస్తోంది. అంటే వాళ్ళకు తనా రోజు ఏం చేసిందో, దానివల్ల నాంచారి చనిపోలేదని తెలిసి ఉండాలి.

వెంటనే ఆమెకు మరో ఆలోచన వచ్చింది. తను చేసింది చిన్న తప్పేనా? అసలే భయంతో పారిపోతున్న నాంచారిని దయ్యంలా ఎదురుపడి భయపెట్టడం.. తప్పేగా. దెబ్బమీద దెబ్బ కొట్టడం. రాయిని పగులకొట్టడానికి సుత్తితో దెబ్బమీద దెబ్బ వేస్తారు. చివరి దెబ్బకది పగిలిపోతుంది. అది పగలడానికి కారణం చివరి దెబ్బేనా.. కాదు. మొదటి దెబ్బ కూడా కారణమే. ప్రతి దెబ్బా దాన్ని బలహీనపరుస్తో ఉంటుంది. నాంచారి మరణానికి తాము ముగ్గురూ కారణమే. ఒకరు ఎక్కువ మరొకరు తక్కువ కారణం అని ఎలా చెప్పగలం? అంటే వాళ్ళెవరో తనను కూడా హత్య చేస్తారా?

చప్పున ఆమెకు భయమేసింది. గుండె వేగంగా కొట్టుకోసాగింది.

అదే సమయంలో కాలింగ్ బెల్ మోగింది. 'హమ్మయ్య.. నా షోహర్ వచ్చేసి ఉంటాడు'

# మహా సముద్రం

హీరో శర్వానంద్ మరియు సిద్ధార్థ్‌లు కలిసి నటిస్తున్న చిత్రం "మహా సముద్రం". ఆర్ ఎక్స్ 100 దర్శకుడు అజయ్ భూపతి తెరకెక్కించిన ఈ చిత్రంపై మంచి అంచనాలు ఉన్నాయి.




ఈ చిత్రం రిలీజ్‌కి రెడీ అయ్యినట్టుగా మేకర్స్ కన్ఫర్మ్ చేసారు. వచ్చే అక్టోబర్ 14న దసరా కానుకగా ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ చేస్తున్నట్టుగా తెలియజేసారు. ఈ చిత్రంలో అను ఇమ్మానుయేల్ మరియు అదితి రావు హైదరిలు హీరోయిన్స్‌గా నటించగా చైతన్ భరద్వాజ్ సంగీతం అందించాడు. ఏకే ఎంటర్టైన్మెంట్స్ వారు ఈ చిత్రాన్ని నిర్మాణం వహించారు.

అనుకుంటూ వేగంగా వెళ్ళి వీధి తలుపు తీసింది. మొదట ఎవరూ కనిపించలేదు. మరి బెల్ ఎవరు కొట్టారు అనుకుంటున్నంతలో అదో రకమైన నవ్వు విన్పించింది. నవ్వుతుంది ఆడదో మగవాడో అర్థం కాని నవ్వు.. ఆ నవ్వు గేట్ వెనుక నుంచి వస్తున్నట్టనిపించింది. కళ్ళు విప్పార్చి నవ్వు విన్పిస్తున్న వైపు చూసింది. మెల్లగా గేట్‌కున్న ఓ రెక్క తెర్చుకుంది. దాని చాటు నుంచి నాంచారి మొహం కన్పించింది.

ఉనీషా భయంతో ధడాల్న తలుపు మూసి, ఒక్కంగలో బెడ్రూంలోకి దూరి, దాని తలుపు కూడా వేసుకుంది. వణుకుతున్న చేతుల్తోనే సిద్దిఖీకి ఫోన్ చేసింది. "నాకు భయమేస్తోంది. తొందరగా రండి" అంది.

ఆమె గొంతులోని వణుకుని గమనించిన సిద్దిఖీ కంగారు పడుతూ "ఏమైంది?" అని అడిగాడు.

"మన గేట్ దగ్గర నాకు నాంచారి కన్పించింది" వూపిరి తీసుకోవడానికి ఇబ్బంది పడ్తూనే అంది.

"గేట్ దగ్గరా ? అసలు తలుపెందుకు తీశావు?"

"కాలింగ్ బెల్ మోగితే మీరొచ్చారేమో అనుకుని తలుపు తీశాను."

"అలా ఎలా అనుకున్నావు? నేను యింటి నుంచి బయల్దేరి ఇరవై నిమిషాలు కూడా కాలేదు. అంత తక్కువ సమయంలో షాపింగ్ చేసుకుని తిరిగి రావడం ఎలా సాధ్యమనుకున్నావు?"

"ఏదో ఆలోచిస్తూ ఆ కంగారులో మీరెళ్ళి ఎంత సేపైందనే విషయం గమనించుకోలేదండి."

"సరే. ఈ సారి కాలింగ్ బెల్ మోగినా తలుపు తీయకు. నేనొచ్చాక, ఫోన్ చేస్తాను. అప్పుడు తీద్దువుగానీ" అన్నాడు.

వాళ్ళ గేట్ దగ్గరినుంచి దూరంగా నడుస్తూ శ్రీనివాస్ తృప్తిగా నవ్వుకున్నాడు. ప్లాన్‌లో

మార్పొచ్చినా తను అనుకున్న పనిని విజయ వంతంగా పూర్తి చేశానన్న సంతోషం అతన్లో.. తన బావ దగ్గరకెళ్లి, మేకప్ అంతా తుడిచేసు కుని, బట్టలు మార్చుకుని, హాస్టల్‌కెళ్ళి పోయాడు.

✦ ✦ ✦

"హేపీ బర్త్‌డే మిసెస్ ఉనీషా.. సాల్‌గిరా ముబారక్.. ఈరోజు డ్యూటీకి రారనుకున్నాను" అన్నాడు సాత్విక్.

"యింట్లో ఉంటే పిచ్చిపిచ్చి ఆలోచన లొస్తున్నాయి. ఇక్కడికొస్తే బిజీ అయిపోతాను కదా. ఇదే బావుంటోంది" అంది ఉనీషా.

ఆమె మొహంలో పుట్టిన రోజు నాడు ఉండాల్సిన మెరుపు లేకపోవడం గమనించాడు. ఏదో దిగులు ఆమెను ఆవరించుకుని ఉన్నట్టు అన్పించి "ఏంటీ డల్‌గా ఉన్నారు? పుట్టినరోజు నాడు ఎలా ఉండాలి? ఛెంగు ఛెంగున దుమికే లేడిపిల్లలా.. ఉరికే జలపాతంలా.. ఉండాలి కదా. ఎనీ థింగ్ రాంగ్?" అని అడిగాడు.

"నాకు నాంచారి కన్పించింది" ఉనీషా కళ్ళలోంచి భయం జలపాతంలో ఉరుకుతోంది.

"నాంచారి కన్పించిందా? ఎక్కడ? ఎప్పుడు?"

"నిన్న రాత్రి.. మా యింటి గేట్ దగ్గర"

"డాక్టర్ సిద్దిఖీ గారు కూడా చూశారా?"

"లేదు. ఆయన షాపింగ్‌కని బైటికెళ్ళి నపుడు, కాలింగ్ బెల్ మోగితే తలుపు తీశాను. అప్పుడు కన్పించింది."

"నేను వూహించినట్టే జరుగుతోంది. మీ రూమ్మేట్స్‌లో ఇద్దర్ని హత్య చేశారు కాబట్టి మూడో టార్గెట్ మిమ్మల్నే చేస్తారనుకున్నా. మీరు చాలా జాగ్రత్తగా ఉండటం అవసరం. సౌజన్య కొచ్చినట్టు మీకు మెసేజ్‌లేమీ రాలేదుగా."

"ఉదయం మెసేజ్ కూడా వచ్చింది.. నాంచారి నుంచి"

"ఔనా.. ఓ గాడ్.. ఏమని వచ్చింది?"

"మీరే చూడండి" అంటూ ఉనీషా మెసేజ్ తెరిచి, మొబైల్ ఫోన్‌ని సాత్విక్ చేతికిచ్చింది.

'నాంచారి ఎలా చనిపోయిందో నీకు తెలుసు. నువ్వెలా చనిపోతావో నాకు తెలుసు. ఈ రోజు నీ బర్త్‌డే కదా. ఇదే నువ్వు జరుపుకునే ఆఖరి బర్త్‌డే. హేపీ బర్త్‌డే' అని ఉంది.

ఫోన్‌ని తిరిగిస్తూ "మీరు పోలీసులకు కంప్లె యింట్ చేయడం అవసరం. సౌజన్యకు నేనెంత చెప్పినా నా మాట విన్లేదు. విని ఉంటే బతికుండే దేమో. అదే తప్పు మీరు చేయకండి" అన్నాడు సాత్విక్.

"లేదు డాక్టర్. పోలీసులకు చెప్పను. అలా చెప్తే నన్నే ప్రశ్నలతో విసిగిస్తారు. మీరు ముగ్గురూ నాంచారి విషయంలో ఏదో తప్పు చేసి ఉ ంటారు. అదేంటో చెప్పమంటూ ప్రాణాలు తీస్తారు. ఏం చేయలేదని ఎంత మొత్తుకున్నా వినరు. ఏమీ చేయకపోతే మీకే నాంచారి ఎందుకు కన్పిస్తోంది? ఆ మెసేజ్‌లు ఎందుకు వస్తున్నాయి అంటూ బాధితుల్నే దోషిగా చూస్తారు."

"మీరేమనుకోనంటే ఓ మాటడగనా? నా క్కూడా ఇవే అనుమానాలొస్తున్నాయి. సౌజన్యను ఎంత బతిమాలుకున్నా ఏమీ చెప్పలేదు. మీర యినా చెప్పండి. మీరు నాంచారిని ఏం చేశారు? ఆమె చావుకి మీరు ముగ్గురూ కారణమా? ఒకవేళ ఏమైనా చేసుంటే పోలీసులకు లొంగి పోయి, న్యాయస్థానం విధించే శిక్షను అనుభ వించడం మంచిది. దానివల్ల కనీసం మీకు

ప్రాణభయం ఉండదు" అన్నాడు సాత్విక్.

"మేమేమీ నేరమో ఘోరమో చేయలేదు డాక్టర్. ఆ అమ్మాయిని పిలిచి ర్యాగ్ చేశాం. ఓ విషయం ఒప్పుకుంటాను. కొద్దిగా ఎక్కువ సార్లు ర్యాగ్ చేశాం. అంతే. అదేమీ శిక్షార్హమైన నేరం కాదే."

"ఎందుక్కాదు? సుప్రీంకోర్ట్ తీర్పు ప్రకారం ర్యాగింగ్ క్రిమినల్ అఫెన్స్. దానికి రెండేళ్ళ వరకు కారాగార శిక్ష విధించవచ్చు. అసలు ర్యాగింగ్ అనేది ఎంత అమానుష చర్య.. ఎవర్నో అసహాయుల్ని చేసి ఏడిపిస్తూ పొందే ఆనందం రాక్షసానందం కాదా.. శాడిజం.. క్రూయాల్టీ."

"సుప్రీంకోర్టు తీర్పుని మెడికల్ కాలేజీల్లో గానీ, ఇంజనీరింగ్ కాలేజీల్లోగానీ ఎవరైనా ఫాలో అవుతున్నారా? మీరు మెడిసన్ చదివే రోజుల్లో మిమ్మల్ని సీనియర్లు ర్యాగ్ చేయలేదా? మీరు సీనియర్ అయ్యాక మీ జూనియర్లని ర్యాగ్ చేయలేదా ?"

"నన్ను ర్యాగ్ చేశారు. కానీ నేనెవర్నీ ర్యాగ్ చేయలేదు. దానికి మొదట్నుంచీ నేను వ్యతిరేకినే. నన్ను ర్యాగ్ చేసిన సీనియర్ల మీద నేను కంప్లెయింట్ కూడా చేశాను. మీరన్నది నిజమే. న్యాయస్థానాల తీర్పులెన్ని ఉన్నా ర్యాగింగ్ భూతం విద్యార్థుల్ని వదలడం లేదు. తమ కాలేజీలో ర్యాగింగ్ జరక్కుండా చూడటం ఆ కాలేజీ యాజమాన్యాల బాధ్యత. వీళ్ళు యాంటీ ర్యాగింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటుచేసి, చేతులు దులుపుకుంటున్నారు. అవన్నీ కంటి తుడుపు చర్యలుగానే మిగిలిపోతున్నాయి. ర్యాగింగ్‌కి లోనైన విద్యార్థులు కంప్లెయింట్ చేయడానికి వెనుకాడడం కూడా ఈ క్రూరమైన క్రీడకు దోహదం చేస్తోన్న అంశాల్లో ఒకటి"

సాత్విక్ గొంతులో బాధ సుళ్ళు తిరగడం గమనించి "సారీ డాక్టర్" అంటూ ఉనీషా అక్కడి నుండి మెల్లగా తప్పుకుంది.

సాయంత్రం ఆరింటికే సిద్ధిఖీతో కలిసి యింటికొచ్చేసింది. అప్పటికే సిద్ధిఖీ హాల్‌ని బెలూన్లతో, రంగు రంగుల కాగితాలతో అలంకరించి పెట్టాడు. సోఫాల మధ్య ఉన్న టీపాయ్




మీద బ్లాక్ ఫారెస్ట్ బర్త్‌డే కేక్ ఉన్న బేకరీ బాక్స్ పెట్టి ఉంది. దాని పక్కనే నాలుగు కొవ్వొత్తులు, అగ్గి పెట్టె, ఓ గిన్నెనిండా గులాబీ రేకులు పెట్టి ఉన్నాయి.

ఉనీషా లోపలికి రావడంతోనే సంభ్రమంగా "ఏమిటిదంతా జహాపనా? ఎప్పుడు చేశారివన్నీ" అని అడిగింది. ఆమె చాలా సంతోషంగా ఉన్న సమయంలోనే తనను జహాపనా అని పిలుస్తుందని సిద్ధిఖీకి తెలుసు.

"బర్త్‌డే సెలబ్రేషన్‌కి నరివడా

యాంబియన్స్ కూడా ఉండాలిగా. క్లినిక్‌ని నాలుగింటికే మూసేసి, ఈ ఏర్పాట్లన్నీ పూర్తి చేసి, నిన్ను పికప్ చేసుకోడానికి మీ హాస్పిటల్‌కి వచ్చాను" నవ్వుతూ అన్నాడు.

"ఈ బెలూన్లేమిటి? నేనేమైనా చిన్న పిల్లనను కున్నారా?"

"చిన్న పిల్లవేగా.. నీ వయసెంతను కుంటు న్నావు? జస్ట్ ఫోర్ యియర్స్. అంటే యింకా బుజ్జి పాపవే అన్నమాట."

"అదేం లెక్క? నాకర్థం కాలేదు"

"నీ వయసిపుడు ఇరవై రెండు కదా. రెండూ రెండూ కలిపితే నాలుగు. అందుకే చూశావా.. నాలుగు క్యాండిల్స్ పెట్టాను."

"అసలిదంతా వద్దని చెప్పాను కదా. నా మూడ్ బాగోలేదు. ఉదయం వచ్చిన మెసేజ్ చదివాక కూడా మీకు నా బర్త్‌డే సెలబ్రేట్ చేయా లని ఎలా అనిపించింది?"

"మన మూడ్ బాగాలేనప్పుడే ఇలాంటివి చేయాలి. ఇవి మన వత్తిడిని తగ్గిస్తాయి. మూడ్‌ని ఎలివేట్ చేస్తాయి."

"నా మూడ్ ఏమీ మారలేదు. గ్లూమీగానే ఉంది."

"నిజం కాదు. యిందాక లోపలికి రాగానే నీ మొహం ఎలా వెలిగిపోయిందో తెలుసా.. చాలా రోజుల తర్వాత నన్ను జహాపనా అని పిలిచావు. అంటే మన నిఖా జరిగిన కొత్తలో వసంత సమీరంలా అల్లుకునే నా ఉనీషాగా మళ్ళా మారిపోయావనేగా అర్థం."

ఉనీషాకు అప్పుడు గుర్తొచ్చింది తను లోప లికి రాగానే అతన్ని జహాపనా అని సంబో ధించిన విషయం. ఆ రోజులెంత అద్భుతంగా గడిచాయో.. వెన్నెల రాత్రుళ్ళు తేనె వాగులో జలకాలాడినంత తీయగా.. సమ్మోహనంగా.. విష్వానీ హత్య జరిగినప్పటినుంచే తన జీవి తంలో వినోదం కరువైపోయి, భయం చోటు చేసుకుంది. తన భర్త చెప్పింది నిజమే. ఇలాంటి సెలబ్రేషన్స్ మూడ్‌ని రిపేర్ చేస్తాయి.

"తొందరగా స్నానం చేసి, నేను కొన్న చీర కట్టుకుని రా. ఏడింటికి కేక్ కట్ చేద్దాం" అన్నాడు సిద్దిఖీ.

ఉనీషా బాత్రూంలోకి దూరి తలారా స్నానం చేసింది. నిన్న తన భర్త ఇష్టపడి కొనుక్కొచ్చిన గులాబీ రంగు చీర కట్టుకుంది. చక్కగా మేకప్ అయి హాల్లోకొచ్చింది. "దేవలోకం నుంచి దిగొచ్చిన పరీలా ఉన్నావు తెలుసా" అన్నాడు సిద్దిఖీ.

"ఇందాకేగా నాలుగేళ్ళ పాపనని అన్నారు" నవ్వుతూ అంది.

"కేక్ కట్ చేసేటప్పుడు నాలుగేళ్ళ పాపలా మారిపోతావన్మాట. ఇప్పుడు మాత్రం అతిలోక సుందరివే. నాకోసం దివినుంచి భువికి దిగిన అప్సరస."

"పొగిడింది చాల్లెండి" సిగ్గుపడిపోతూ అంది.

ఏడింటికి కేక్ లో గుచ్చిఉన్న నాలుగు కొవ్వొత్తుల్ని ఉఫ్ అని వూదగానే సిద్దిఖీ చప్పట్లు కొడ్తూ "హేపీ బర్త్‌డే టూ యూ" అంటూ పాట పాడాడు. ఆమె కేక్ కట్ చేసి, అతనికి తిని పించింది. అతను ఆమెకు తినిపిస్తూ "నీ బర్త్‌డే గ్రాండ్‌గా చేయాలనుకున్నాను. మీ హాస్పిటల్లో డాక్టర్లని, ఫ్రెండ్స్‌ని, నా ఫ్రెండ్స్‌ని పిలిచి, డిన్నర్ ఏర్పాటు చేద్దామనుకున్నాను. నువ్వే అడ్డు

పడ్డావు" అన్నాడు.

"ఉదయం వచ్చిన మెసేజ్ చూశాక గేద రింగ్స్‌లోకి వెళ్ళకూడదని నిర్ణయించుకున్నా. వాళ్ళలోనే హంతకుడున్నాడేమో ఎవరికి తెలుసు?" అంది.

"నీ ఆలోచన సరైనదే. ఇప్పుడు ప్రశాం తంగా ఉన్నావుగా. నా పక్కకొచ్చి కూచో. నీతో ఓ విషయం చర్చించాలి" అన్నాడు.

ఉనీషా సోఫాలో అతని పక్కన కూచుంటూ "చెప్పండి" అంది.

"నిన్న నాంచారి కన్పించిన విషయం, ఉదయం వచ్చిన మెసేజ్.. వీటిని దాచిపెట్టడం మంచిది కాదు. మురళీకృష్ణగారికి చెప్పడం చాలా అవసరం. నా మాటిను. ఆయన నెంబర్ నీ దగ్గర ఉందిగా. ఫోన్ చేసి చెప్పు. రమ్మంటే స్టేషన్ కెళ్ళి అన్నీ వివరంగా చెబ్దాం."

"వద్దు. నాంచారి చనిపోవడానికి కారణ మేమిటో చెప్పమని నన్ను సతాయిస్తారు."

"తెలియదని చెప్పు. నిజంగా నీకు తెలి యదుగా. నువ్వేమీ దాచడం లేదుగా. నిజం చెప్పడానికి భయం దేనికి?"

"ఎంత చెప్పినా నమ్మరండి. నీకు తెలియక పోతే నాంచారి ఎలా చనిపోయిందో నీకు తెలు సని హంతకుడు ఎందుకు మెసేజ్ చేస్తాడు అంటూ వేధిస్తారు."

"నేను పక్కనుంటాగా. నిన్ను ఇబ్బంది పెట్టొద్దని గట్టిగా చెప్తాను."

"అప్పటికీ వినకపోతేనో.."

"నాకు తెల్సిన డి.ఐ.జి గారున్నారుగా. వారి చేత చెప్పిస్తాను."

"నాకిష్టం లేదండి"

"ఇక్కడ ఇష్టాఇష్టాలు ముఖ్యం కాదు ఉనీషా. ప్రాణాలు కాపాడుకోవడం ముఖ్యం. వాడు ఆల్రెడీ రెండు హత్యలు చేశాడు. పోలీసులకు చెప్పడం ద్వారా కొంతైనా రక్షణ లభిస్తుంది. ఒకవేళ పోలీసులు నిన్ను ప్రశ్నల్తో వేధించారే అనుకో. ప్రాణాల్ని పోగొట్టుకోవడం కన్నా వాళ్ళ వేదింపుల్ని భరించడమే సులువు కదా ఆలో చించు" అన్నాడు.

ఉనీషాక్కూడా అదే మంచి ఆలోచన అన్పిం చింది. మెసేజ్ వచ్చినప్పటినుంచి ఆమె ప్రాణభయంతో విలవిల్లాడుతోంది. పోలీసులేం అడిగినా తనకేమీ తెలియదనే చెప్తుంది. తను చెప్తేనేగా ఆ రాత్రి ఏం జరిగిందో వాళ్ళకు తెలి సేది. తను చెప్పదు కాబట్టి తనకేమీ నష్టం ఉండదు.

"సరే, మురళీకృష్ణ గారికి ఫోన్ చేసి, అప్పా యింట్‌మెంట్ తీసుకుంటాను. మనిద్దరం వెళ్దాం. ఆయన్ని పర్సనల్‌గా కలిసి జరిగిం దంతా చెప్పడమే మంచిది" అంది ఉనీషా.

అదే సమయంలో తన ఎదురుగా తల వొంచుకుని నిలబడి ఉన్న కానిస్టేబుల్ని చెడా మడా తిడుతున్నాడు మురళీకృష్ణ.

"ఆ శ్రీనివాస్‌ని జాగ్రత్తగా ఫాలో కమ్మని డ్యూటీ వేస్తే నువ్వు చేసిందేమిటి? ఎవడయ్యా నీకు పోలీస్ ఉద్యోగం ఇచ్చింది? వాడేమీ కరడు

కట్టిన క్రిమినల్ కాదే. ఓ స్టూడెంట్, వాడ్ని కూడా ఫాలో కాలేకపోయిన నువ్వేం పోలీసువి? యూ ఆర్ అన్‌ఫిట్ టు బీ ఇన్ ది డిపార్ట్‌మెంట్" అన్నాడు మురళీకృష్ణ.

"సారీ సర్. పొరపాటైపోయింది సర్. అతని స్కూటర్ స్టాండ్‌లోనే ఉంది కదా, అతను కూడా కాలేజీలోనే ఉంటాడనుకున్నా. నాకు మస్కా కొట్టి యింకో స్కూటర్ మీద తప్పించుకుని పోతాడని వూహించలేదు సర్."

"మనం సస్పెక్ట్ చేస్తున్న వ్యక్తులు వేసే ఎత్తుల్ని కనిపెట్టడంతో పాటు వాటికి పై ఎత్తులు వేస్తేనే పోలీస్‌గా రాణించగలం. ఇంతకూ వాడు వేరే స్కూటర్‌మీద వెళ్ళినా నీకు కన్పించి ఉండాలి కదా. గాల్లోంచి మాయమైపోడుగా. అప్పుడేం చేస్తున్నావు? కళ్ళు మూసుకుని తపస్సు చేస్తున్నావా?"

"లేదు సర్. కళ్ళు తెరుచుకునే చాలా అలర్ట్‌గా ఉన్నాను."

"మరి ఎలా నీ అలర్ట్‌గా ఉన్న కళ్ళనుంచి తప్పించుకున్నాడు?" వెటకారంగా అన్నాడు.

"ఓ కుర్రాడు రెయిన్ కోట్ తొడుక్కుని స్కూటర్ వెనుక కూచుని వెళ్ళడం గమనించాను సర్. అతనే అయి ఉంటాడు."

"మొహం కన్పించలేదా?"

"క్యాప్ పెట్టుకుని, మొహం అటు పక్కకు తిప్పుకుని ఉండటం వల్ల కన్పించలేదు సర్."

"అప్పుడు వర్షం పడుతో ఉండిందా?"

"లేదు సర్"

"వర్షం లేనప్పుడు రెయిన్ కోటు, హ్యాటూ తొడుక్కుని వెళ్తుంటే నీకు అనుమానం రావాలిగా. ఎందుకు రాలేదు?"

"సారీ సర్"

అప్పుడే అతని మొబైల్ ఫోన్ మోగింది.

"సరే వెళ్ళు. యికనుంచైనా అప్పగించిన పనిని సక్రమంగా, తెలివిగా చేయడం నేర్చుకో" అని అతన్ని పంపించేసి, ఫోన్ తీసుకుని "హలో" అన్నాడు.

"సర్. నేను ఉనీషాని. మీకో విషయం చెప్పాలి. నేనూ నా హజ్బెండ్ కలిసి మీ స్టేషన్‌కి వద్దామనుకుంటున్నాం. ఎప్పుడు రమ్మంటారు?" అట్నుంచి ఉనీషా గొంతు విన్పించింది.

"మీ కదలికల్ని హంతకుడు గమనిస్తూ ఉంటాడు. మీరు స్టేషన్‌కొచ్చినట్టు అతనికి తెలిస్తే జాగ్రత్త పడ్తాడు. అందుకే మీరు రావొద్దు. విషయమేమిటో ఫోన్లో చెప్పండి. మరీ అవసరమైతే నేనే మీ ఇంటికి ఎంక్వయరీ కోసం వచ్చినట్టు వస్తాను" అన్నాడు.

ఉనీషా నిన్న సాయంత్రం తమ యింటి గేట్ దగ్గర తనకు నాంచారి కన్పించడం, ఉదయం తన ఫోన్‌కి నాంచారి ఫోన్ నుంచి మెసేజ్ రావడం గురించి చెప్పింది.

"ఆ మెసేజ్ నాకు ఫార్వార్డ్ చేయండి" అన్నాడు మురళీకృష్ణ.

ఆమె పార్వార్డ్ చేసిన మెసేజ్ చదువుకున్నాక "ఈ రోజు మీ బర్త్‌డే అని హంతకుడికి తెల్సిందంటే వాడెవడో మీకు బాగా తెల్సినవాడనే అనిపిస్తోంది. మీరో పని చేయండి. ఎవరడిగినా పోలీసులకు కంప్లయింట్ ఇవ్వడం మీకిష్టం లేదనే చెప్పండి. హంతకుడు రిలాక్స్ అవుతాడు. దానివల్ల ఎక్కడో ఓ చోట తప్పటడుగు వేస్తాడు. అప్పుడు వాడ్ని పట్టుకోవడం సులభమౌతుంది" అన్నాడు.

"నాకు భయమేస్తోంది సర్" అంది ఉనీషా.

"భయపడకండి. వాడు తాడిని తన్నేవాడైతే వాడి తలదన్నేవాడ్ని నేను. ఈ సారి నా చేతు ల్లోంచి వాడు తప్పించుకోలేడు" అన్నాడు.

ఫోన్‌లో మాట్లాడటం పూర్తయ్యాక అతను ఆలోచనల్లో మునిగిపోయాడు. నాంచారి మళ్ళా కన్పించిందంటే అర్థం ఎవరో నాంచారిలా మేకప్ వేసుకుని, దూరం నించి కన్పించి భయపెడ్తు న్నారని. ఎవరై ఉంటారు? నాంచారి పోలిక లున్న అమ్మాయి ఎవరైనా వాళ్ళ బంధువుల్లో ఉండి ఉండాలి. ఒకవేళ అదే నిజమైతే హంత కుడు వేరొకడు ఉండి ఉండాలి.

అతనికి ఫ్లాష్‌లా ఓ అనుమానం వచ్చింది. నాంచారి తల్లిదండ్రుల్ని కల్సుకోడానికి వాళ్ళ వూరెళ్ళినపుడు శ్రీనివాస్‌కి మీసాల్లేవు. గడ్డం కూడా నున్నగా షేవ్ చేసుకుని ఉన్నాడు. కానీ మొన్న నాంచారి బాయ్‌ఫ్రెండ్స్ గురించి అడగ డానికి అతన్ని స్టేషన్‌కి పిలిపించినపుడు అత నికి మీసంతో పాటు ట్రిమ్ చేసిన గడ్డం కూడా ఉంది.

మామూలుగా మీసాన్ని పెంచుకున్న వ్యక్తి దాన్ని తీయడానికి ఇష్టపడడు. వూళ్లో ఉన్నప్పుడు శ్రీనివాస్ మీసమూ, గడ్డమూ లేకుండా వున్నాడంటే చాలా ముఖ్యమైన పని కోసమే వాటిని తీసేసి ఉండాలి. తను చెర్లోపల్లి వెళ్లినపుడు నాంచారికి, శ్రీనివాస్‌కు మధ్య కొట్టొ చ్చినట్టు కన్పిస్తున్న పోలికల గురించి పెద్దగా పట్టించుకోలేదు. ఇపుడాలోచిస్తే అక్కడే పెద్ద తప్పు చేశాడనిపిస్తోంది.

శ్రీనివాసే నాంచారిలా వేషం వేసుకుని కన్పి స్తున్నాడని బలంగా అన్పిస్తోంది. ఈ హత్యలు కూడా అతనే చేస్తున్నాడా లేకపోతే యింకెవరైనా అతనికి సాయం చేస్తున్నారా అనే విషయం తెల్సుకోవాలనుకున్నాడు. ఇద్దరు కానిస్టేబుళ్ళను పిలిచి "మీరు ఇరవై నాలుగ్గంటలు శ్రీనివాస్‌ని నీడలా వెంటాడండి. హాస్టల్‌నుంచో కాలేజి నుంచో ఎవరైనా మారువేషంలో బైటికి జారు కుంటున్నట్టు అనుమానమొస్తే మీలో ఒకరు అతన్ని ఫాలో కండి. ముఖ్యంగా అతను ఆడ వేషం వేసుకుని బైటికొచ్చే అవకాశం ఉంది. ఎప్పటికప్పుడు నాకు సమాచారం అందిస్తూ ఉండండి. వెళ్ళండి" అన్నాడు.




✦ ✦ ✦

శనివారం ఉదయం..

సిద్దిఖి తన కార్‌ని హాస్పిటల్ మెయిన్ గేట్ లోపలికి పోనిచ్చి ఎంట్రన్స్ దగ్గర ఆపాడు. ముందు డోర్ తీసుకుని ఉనీషా దిగింది. ఆమె చాలా కోపంగా ఉంది.

సిద్దిఖి కారు దిగి ఆమెకు సమీపంగా నిల

బడి "ఎందుకంత కోపం. ఒక్క మూడు రోజులేగా. రేపెలాగూ ఆదివారం. నువ్వు రెండ్రోజులు నేను లేకుండా మేనేజ్ చేయలేవా?" అన్నాడు.

"పరిస్థితులు మామూలుగా ఉంటే రెండ్రోజులేం ఖర్మ ఇరవై రోజులు ఒంటరిగా ఉండమన్నా ఉండగలను. కానీ ఏ క్షణం ఏం జరుగుతుందోనన్న భయంలో కదా బతుకు తున్నాను. మీరు లేకుండా ధైర్యంగా ఎలా ఉండమంటారు?" అంది.

"నిన్నొదిలి వెళ్ళడం నాకూ ఇష్టం లేదు. కానీ తప్పదు. చాలా ముఖ్యమైన కాన్ఫరెన్స్."

"రోజూ మీరు కార్లో నన్ను డ్రాప్ చేసి మళ్ళా పికప్ చేసుకుంటున్నారు. మీరు లేకుండా డ్యూటీకి ఎలా రావాలో అర్థం కావడం లేదు. ప్లీజ్ నా కోసం ప్రయాణం క్యాన్సిల్ చేసుకోండి."

"సింపుల్.. రెండ్రోజులు శెలవు పెట్టు."

"అంతే తప్ప మీరు మాత్రం వెళ్ళాల్సిందేనంటారు" కోపంగా అంది.

"ఈ రోజు సాయంత్రం ఫ్లైట్‌కి వెళ్ళాల్సిందే ఉనీషా. నన్నర్థం చేసుకో" అన్నాడతను బతిమాలుతున్న ధోరణిలో.

"మీరే నన్ను అర్థం చేసుకోవడం లేదు. మొండిగా ప్రవర్తిస్తున్నారు" పెద్దగా అరిచింది.

అదే సమయంలో హాస్పిటల్లోకి వెళ్తోన్న కొంతమంది డాక్టర్లతో పాటు ఇంటర్న్‌షిప్ చేస్తున్న ఒకరిద్దరు కూడా వాళ్ళు గొడవ పడటాన్ని గమనించారు.

సిద్ధిఖీ "సారీ.." అంటూ కార్లో కూచుని, రివర్స్ చేసుకుని "సాయంత్రం ఐదింటికల్లా వస్తాను. రెడీగా ఉండు. శెలవు పెట్టడం మర్చిపోకు" అనేసి వెళ్ళిపోయాడు.

ఉనీషా రుసరుసలాడ్తూనే హాస్పిటల్ లోపలికి ప్రవేశించింది.

ఆమెతో ఇంటర్న్‌షిప్ చేస్తున్న నీరజ "ఏంటే మీ ఆయన్తో గొడవపడ్తున్నావు? చాలా మంచివాడని చెప్తావుగా" నవ్వుతూ అడిగింది. నీరజ కూడా ఉనీషా క్లాస్‌మేటే.

"మంచివాడే. కానీ మొండివాడు. వూరెళ్ళొద్దంటే వినడే. మూడు రోజులు క్యాంప్. ఈ రోజు రాత్రికే వెళ్ళిపోతున్నాడు. ఒక్కదాన్ని ఎలా ఉండాలో తెలీక భయంతో చచ్చిపోతున్నా" అంది ఉనీషా.

"అదేమిటే.. ఈ సమయంలో నిన్ను ఒంటరిగా వదలి వెళ్ళడం ఏమిటి? నీ రూం మేట్స్‌లో ఇద్దరి హత్య జరిగింది. మన బ్యాచ్‌మేట్స్‌లో అందరం నీకేమైనా అవుతుందేమోనని వర్రీ అవుతుంటే మీ ఆయన అంత ఇర్రెస్పాన్సిబుల్‌గా ఎలా ప్రవర్తించగలుగుతున్నాడు?" అంది నీరజ.

"శెలవు పెట్టి తలుపులన్నీ వేసుకుని కూచుంటే ఏం కాదట. పెళ్ళయ్యాక మొగుళ్ళ మాట వినక తప్పుతుందా?" కళ్ళల్లో నీళ్ళు తిరుగుతుండగా అంది.

"యింట్లో జాగ్రత్తగా ఉండు. అవసరమైతే ఎవర్నయినా తోడు తెచ్చుకో. ఒంటరిగా పడుకోకు" అంది నీరజ.

'నీరజకింకా పెళ్ళి కాలేదు. నీకు తోడుగా నేనొచ్చి పడుకుంటానని అనొచ్చుగా. అనలేదు. ఎవరి స్వార్థం వాళ్ళది' అనుకుంది ఉనీషా.

రెండు రోజులు శెలవు పెట్టింది.

ఆమె చాలా ముభావంగా ఉండటం గమ

నించాడు సాత్విక్. "ఏంటీ అలా ఉన్నారు? మళ్ళా ఏమైనా మెసేజ్ వచ్చిందా?" అని అడిగాడు.

"లేదు డాక్టర్" చాలా పొడిగా సమాధానమిచ్చింది.

"మరెందుకలా ఉన్నారు.. వర్రీడ్‌గా" అన్నాడు.

తన భర్త మూడు రోజుల కోసం వూరెళ్తున్న విషయంతో పాటు తను రెండు రోజులు శెలవు పెట్టిన విషయం చెప్పింది.

"యింట్లో తలుపులేసుకుని ఉండటం కూడా సేఫ్ కాదు కదా. సౌజన్యని హత్య చేసింది తను యింట్లో ఉన్నప్పుడేగా" అన్నాడు.

"సౌజన్యకు తెలిసిన వ్యక్తి ఎవరో వస్తే తలుపు తీసి ఉంటుందని కదా పోలీసులు అభిప్రాయ పడ్డారు. నేనైతే ఎవరొచ్చినా తలుపు తీయను" అంది.

"పోలీసుల్ని ప్రొటెక్షన్ అడగలేకపోయారా?"

"లేదు. పోలీసుల దాకా వెళ్ళడం నాకిష్టం లేదని చెప్పాగా" అంది.

"జాగ్రత్త.. నేను మధ్యమధ్యలో ఫోన్లు చేసి మీ క్షేమసమాచారాలు కనుక్కుంటూ ఉంటాను. డాక్టర్ సిద్దిఖీ గార్ని కూడా ఫోన్లు చేస్తూ ఉండమనండి."

"ఆయన కాన్ఫరెన్స్ ఏదో ఉందని కదా వెళ్తున్నారు. మధ్యలో ఫోన్ చేయడానికి వీలు కాదనుకుంటా. పర్లేదులెండి. నేను ధైర్యంగా ఉండగలను" అంది ఉనీషా.

✦ ✦ ✦

ఆదివారం ఉదయం ఐదింటికి బురఖా తొడుక్కుని హాస్టల్ నుంచి బైటికొచ్చాడు శ్రీనివాస్. కొంత దూరం నడిచాక ఆటో మాట్లాడుకుని బావ గది ఉన్న గల్లీలో కాకుండా పక్క గల్లీలో ఆటో దిగి, మెల్లగా నడుచుకుంటూ తన బావ వుండే గదిని సమీపించి, తలుపు తట్టాడు.

వెంటనే తలుపు తెర్చుకుంది. "నీకోసమే ఎదురుచూస్తున్నా. ఇప్పటికే లేట్ చేశావు" అన్నాడతను.

"నాలుగింటికే బయల్దేరుదామనుకున్నా. కానీ హాస్టల్ దగ్గర ఓ శాల్తీ నాకోసం కాపు కాసినట్టు అనుమానం వచ్చింది బావా. వాడి కళ్ళుగప్పి రావడంలో గంట ఆలస్యమైంది. ఐదింటికి చూస్తే వాడు కన్పించలేదు. బహుశా నేచర్ కాల్ కోసం పక్కకెళ్ళి ఉంటాడు. అదే అదనుగా బైటపడ్డాను" అన్నాడు శీను.

బురఖా తీసేసి, అద్దం ముందు కూచుని మేకప్ చేసుకోసాగాడు.

"ఈ సారి మనం చాలా జాగ్రత్తగా ఉండాలి. ఇంతకు ముందు చేసిన హత్యలు చీకట్లో చేశాం. ఇది పట్టపగలు చేయబోతున్న హత్య. మనం ఎవ్వరికంటా పడకుండా యింట్లోపలికి ప్రవేశించాలి. అలానే హత్య చేశాక బైటికొచ్చే సమయంలో కూడా ఎవ్వరూ లేకుండా చూసుకుని జారుకోవాలి" అన్నాడతని బావ.

"ఇది కూడా రాత్రి చేస్తే పోయేదిగా బావా.. పగటిపూట మూహూర్తం ఎందుకు పెట్టావు?" గడ్డాన్ని నున్నగా గీసుకుంటూ అడిగాడు.

"తన రూమ్మేట్స్ ఇద్దర్ని చంపేశాం కాబట్టి ఈ అమ్మాయి తగు జాగ్రత్తలో ఉండే అవకాశం ఉంది. రాత్రి తలుపు తట్టినా తీస్తుందని అనుకోను. హండ్రెడ్‌కి డయల్ చేసి పోలీసుల్ని పిల్చినా పిలవొచ్చు" అన్నాడు.

"అవును బావోయ్. నేనంత దూరం ఆలోచించలేదు" అన్నాడు శీను.

కొద్దిసేపటి తర్వాత మొహానికి క్రీములు రాసుకుంటూ "బావా.. ఈ అమ్మాయిని కూడా చంపేస్తే నీ పగ, నా పగ చల్లారుతుందిగా. తర్వాత ఏం చేద్దామనుకుంటున్నావు?" అని అడిగాడు.

"ఈ సిటీలో ఉండను. ఎక్కడికైనా దూరంగా వెళ్ళిపోతాను. నాంచారి లేని జీవితం మీద నాకు ఆసక్తి గానీ అనురక్తి గానీ ఏమీ లేవు."

"ఎక్కడికెళ్తావు బావా?"

"ఏదైనా ఆశ్రమంలో చేరిపోతాను. శేష జీవితాన్ని అక్కడే గడిపేస్తాను."

"పెళ్ళి చేసుకోవా?"

"నాంచారిని తప్ప మరో అమ్మాయిని భార్య స్థానంలో వూహించలేను. ఈ జన్మకింతే. నేను చేసిన పాపాలకు ప్రాయశ్చిత్తంగా ఆశ్రమంలో ఉండే వృద్ధులకు, రోగులకు సేవలు చేసుకుంటూ బతికేస్తాను."

"నాంచారి చావుకి కారణమైన వాళ్ళను చంపడం కూడా పాపమేనంటావా? వాళ్ళు చేసిందీ తప్పేగా. మరి వాళ్ళకూ శిక్ష పడాలిగా. ఆ శిక్షని మనం అమలు చేశాం. అది పాపమెలా అవుతుంది బావా?"

"శిక్ష వేయడానికి మనకేం అధికారం ఉంది? అది న్యాయస్థానాలు చేయాల్సిన పని."

"కానీ వాళ్ళు చేసిన పని వల్ల ఓ ప్రాణం పోయిన విషయం న్యాయస్థానాలకు తెలిసే అవకాశమే లేదుగా బావా"

"నిజమే. అందుకేగా మనం చట్టాన్ని మన చేతుల్లోకి తీసుకున్నాం. అయినా మనం చేసింది. చేయబోతుంది తప్పే. ఓ మనిషి ప్రాణాలు తీయడం పాపమే. దానికి ప్రాయశ్చిత్తం చేసుకోక తప్పదు."

"బావా.. నన్ను మాత్రం ఆశ్రమాలకు రమ్మని బలవంతపెట్టకు. నాకు జీవితం మీద చాలా ఆశలున్నాయి. చదువైపోయాక ఎస్సయ్‌గా ఉద్యోగం తెచ్చుకుని, అందమైన అమ్మాయిని పెళ్ళి చేసుకుని, పిల్లల్నికని, వాళ్ళని పెద్దవాళ్ళని చేసి.. అబ్బో.. చాలా కోరిక లున్నాయి బావా" అన్నాడు.

"నిన్నెందుకు ఆశ్రమానికి పిల్చుకెళ్తాను? నువ్వు నాకు ప్రియాతిప్రియమైన బావమరిదివి. నాంచారి తర్వాత నేనిష్టపడిన వ్యక్తివి నువ్వు. నీ జీవితం మూడు పువ్వులు ఆరు కాయలుగా వికసించాలని కోరుకుటాను" అన్నాడతను.

శ్రీనివాస్ మేకప్ వేసుకోవడం పూర్తయింది. పింక్ కలర్ చుడీదార్ తొడుక్కుని, గుండెలమీద చున్నీ కప్పుకుని, అద్దంలో ఓ సారి చూసుకుని "నేను రెడీ బావా" అన్నాడు.

✦ ✦ ✦

ఉనీషాకు బోర్ కొడుతోంది. విశాలమైన డూప్లెక్స్ యిల్లు వాళ్ళది. కింద రెండు బెడ్రూంలు, హాల్, కిచెన్. పైన రెండు బెడ్రూంలు.. అంత పెద్ద యింట్లో బిక్కుబిక్కుమంటూ ఉండాలంటే

ఎలాగో ఉంది. ఏమీ తోచడం లేదు. ఎనిమి దింటికి రెండు దోశెలు వేసుకుని పల్లీ చట్నీతో తింది. కొద్దిసేపు మొబైల్లో ఫేస్‌బుక్ చూసు కుంది. తొమ్మిదింటికి సిద్దిఖీకి ఫోన్ చేసి మాట్లా డింది. ఆ తర్వాత ఏం చేయాలో తెలియలేదు. టీవీలో మొగలే ఆజం సినిమా వస్తుంటే చూస్తూ కూచుంది.

పదింటికి ఫోన్ మోగింది. డాక్టర్ సాత్విక్ నుంచి ఫోన్. "హలో" అంది.

"ఎలా ఉన్నారో కనుక్కుందామని ఫోన్ చేశాను. ప్రాబ్లం ఏమీ లేదుగా" అన్నాడు సాత్విక్.

"బావున్నాను డాక్టర్.. ప్రాబ్లెం ఏమీ లేదు" అంది ఉనీషా

"చిన్న పనుంటే మీ వీధిలోనే ఒకరింటికి వచ్చాను. పనైపోయింది. మీ ఇంటికి దగ్గర్లోనే ఉన్నాను. ఓ సారి మిమ్మల్ని కలుసుకుని వలక రించిపోదామనుకుంటున్నా. రావొచ్చా?" అని అడిగాడు.

ఉనీషా కొన్ని క్షణాలు ఆలోచించింది. డాక్టర్ సాత్విక్‌ని రమ్మని చెప్పడం వల్ల తనకేమీ ప్రమాదం ఉండదు కదా. పేరుకు తగ్గట్టే చాలా సాత్వికుడు. మృదు స్వభావి. అతను తోడుంటం వల్ల తనకు ధైర్యంగా కూడా ఉంటుంది అను కుని "రండి" అంది.

ఐదు నిమిషాలైనా గడవకముందే కాలింగ్ బెల్ మోగింది. కిటికీకున్న పర్దా తొలగించి చూసింది. గేట్ బైట సాత్విక్ నిలబడి ఉన్నాడు. తలుపుతీసి, "లోపలికి రండి డాక్టర్" అంది నవ్వుతూ.

సాత్విక్ లోపలికొచ్చాక తలుపుకి గడియ పెట్టింది.

అతను సోఫాలో కూచున్నాక అతని కెదురుగా ఉన్న కుర్చీలో కూచుంటూ "మంచి నీళ్ళు కావాలా?" అని అడిగింది.

"వద్దు" యిల్లంతా కలియచూస్తూ అన్నాడు. "చాలా పెద్ద యిల్లు. ఎంత నీట్‌గా సర్దిపెట్టు కున్నారో" అన్నాడు..

"ఇది మా మామగారు కట్టించిన యిల్లు. మా పెళ్ళైయ్యాక ఈ యిల్లు మాకిచ్చేసి,




వాళ్ళు అమీర్‌పేటలో టూ బెడ్రూం ఫ్లాట్ కొను క్కుని, అందులోకి షిఫ్ట్ అయ్యారు" అంది.

"నాంచారి నుంచి మళ్ళా ఏమైనా మెసేజెస్ వచ్చాయా?"

"లేదు. నా బర్త్‌డే రోజు వచ్చిన మెసేజే"

"ఆ రోజు మీ బర్త్‌డే అని వాడికెలా తెలి సిందో?"

"ఏమో డాక్టర్. నాకూ అదే అనుమానం వచ్చింది. బహుశా నా గురించి బాగా తెల్సిన వాళ్ళెవరో అయి ఉంటారు."

"డా. సిద్దిఖీ గారు ఫోన్లో టచ్‌లో ఉన్నా

రుగా"

"ఆ ఉన్నారు. తొమ్మిదిన్నరక్కూడా మాట్లాడారు. ఇప్పుడు కాన్ఫరెన్స్‌లో ఉండి ఉంటారు. బహుశా లంచ్‌బ్రేక్‌లో కాల్ చేస్తారనుకుంటా."

మరో అరగంట తమ హాస్పిటల్లో ఇటీవల జరిగిన సంఘటనల గురించి, మిగతా డాక్టర్ల వ్యవహారశైలి గురించి మాట్లాడుకున్నారు.

"మీరొచ్చినందుకు చాలా థ్యాంక్స్ డాక్టర్ గారు. మీతో మాట్లాడుతుంటే సమయమే తెలియలేదు" మనస్ఫూర్తిగా అంది ఉనీషా.

"ఒకే చోట పని చేస్తున్నవాళ్ళం. ఒకరి కొకరం సపోర్ట్ చేసుకోకపోతే ఎలా?" అన్నాడు సాత్విక్

ఓ క్షణమాగి "హౌ అబౌట్ ఏ కప్ ఆఫ్ కాఫీ? మీకు ఇబ్బంది లేకపోతేనే" అన్నాడు.

"ష్యూర్ డాక్టర్. అందులో ఇబ్బందేముంది? మీతో పాటూ నేనూ తాగుతానుగా" అంటూ లేచి నిలబడింది.

"మొగలే ఆజం సినిమా చూస్తుంటారా అప్పటి వరకు?" రిమోట్‌ని చేతిలోకి తీసుకుంటూ అంది.

"పెట్టండి నాకు చాలా ఇష్టమైన సినిమా. ప్యార్ కియా తో డర్నా క్యా పాటంటే మరీ ఇష్టం" అన్నాడు నవ్వుతూ.

అతను లోపలికొచ్చాక ఆఫ్ చేసిన టీవీని ఆన్ చేసి, "ఐదు నిమిషాల్లో వచ్చేస్తాను. మీకు సౌండ్ కావాలంటే పెంచుకోండి" అంటూ రిమోట్‌ని అతని చేతికిచ్చి, కిచెన్లోకి వెళ్ళిపోయింది.

కాఫీ శ్రద్ధగా చేసి, రెండు కప్పుల్లో పోసింది. కప్పుల్ని ట్రేలో పెట్టుకుని కిచెన్‌లోంచి బైటికొచ్చింది. కిచెన్ వైపున్న బెడ్రూం తలుపు దగ్గర ఏదో అలికిడైతే తల తిప్పి చూసింది. కర్టెన్ చాటునుంచి నాంచారి అదోలా నవ్వుతూ తొంగిచూస్తోంది.

ఆమెకు గుండె జారిపోయినట్టనిపించింది. "అమ్మో.. నాంచారి" అంటూ ట్రేని కింద పడేసి, సాత్విక్ దగ్గరకు పరుగెత్తుకుంటూ వచ్చింది.

"ఏమైంది? ఎందుకు భయపడ్తున్నారు?" సాత్విక్ లేచి నిలబడ్తూ అడిగాడు.

"అక్కడ నాంచారి ఉంది" భయం భయంగా కర్టెన్‌వైపు చూపిస్తూ అంది.

"ఎక్కడ? అక్కడెవరూ లేరే. గాలికి కర్టెన్ కదుల్తోంది. అంతే" అన్నాడు సాత్విక్.

"కర్టెన్ చాటున.. అదిగో.. నాంచారి నా కళ్ళకు స్పష్టంగా కన్పిస్తుంటేనూ.." ఆమె శరీరం సన్నగా వణుకుతోంది.

"భయంగా ఉందా? నా నాంచారిని కూడా ఇలానేగా భయపెట్టి చనిపోయేలా చేశావు?" అన్నాడు సాత్విక్. అతని గొంతులో కాఠిన్యం.. కళ్ళలో క్రోధం..

అతన్లో వచ్చిన మార్పుకి ఆశ్చర్యపోతూ అతని వైపు చూసింది.

"నా నాంచారి భయపడ్డట్టే నువ్వూ భయపడ్డావు. మరి నా నాంచారి చచ్చిపోయినట్టు నువ్వూ చచ్చిపోవాలిగా" అంటూ సాత్విక్ తన ప్యాంట్ జేబులోంచి కత్తిని తీశాడు.

కొన్ని క్షణాల వరకు ఉనీషా తన కళ్ళను నమ్మలేకపోయింది. హత్యలు చేస్తోంది డాక్టర్ సాత్వికా? విష్వానీని, సౌజన్యని చంపింది ఇతనేనా? ఇప్పుడు తనను చంపడానికి కత్తిని తీసింది తను చాలా సౌమ్యుడు, మంచివాడు


అమర్

అని నమ్మిన సాత్వికా?

ఆమె వెంటనే అప్రమత్తమై పెద్దగా అరుస్తూ సమీపంగా ఉన్న బెడ్రూంలోకి పరుగెత్తింది. ఆమె వెనకే సాత్విక్ కూడా పరుగెత్తాడు. ఆమె తలుపు మూయబోతున్నప్పుడు కాలు అడ్డం పెట్టి, తలుపుని బలంగా తోశాడు. ఉనీషా కింద పడిపోయింది.

సాత్విక్ ఆమెను సమీపించి, జబ్బ పట్టుకుని లేపి, మంచం మీదికి తోశాడు.

"ప్లీజ్.. నన్నేం చేయకండి" అంటూ ప్రాధేయపడ్తున్న ఉనీషా పొట్టలో పొడవడానికి కత్తిని ఎత్తాడు.

వెనకనుంచి "హేండ్సప్.. కదిలావా కాల్చేస్తాను" అని విన్పించింది. సాత్విక్ వెనక్కి తిరిగి చూశాడు. రివాల్వర్ గురిపెట్టి నిలబడి ఉన్నాడు మురళీకృష్ణ. అతని పక్కనే ఓ పోలీస్ శ్రీనివాస్‌ని ఒడిసిపట్టుకుని ఉన్నాడు.

సిద్ధిఖీ లోపలికొచ్చి ఉనీషాని లేవనెత్తి "నీకేం కాలేదుగా" అన్నాడు.

మూడ్రోజుల క్యాంప్ అని వూరెళ్ళిన సిద్ధిఖీ ఎలా ప్రత్యక్షమైనాడో సాత్విక్‌కి అర్థం కాలేదు. తలుపు గడియపెట్టి ఉండగా పోలీసులు లోపలికెలా వచ్చారో కూడా అర్థం కాలేదు.

"తలుపేసి ఉండగా మేమెలా లోపలి కొచ్చామని ఆశ్చర్యపోతున్నావా? మేము నిన్న రాత్రి నుంచి ఈ యింట్లోనే పై అంతస్థులో నీ కోసం కాపు కాశాం. డాక్టర్ సిద్ధిఖీ కూడా వూరెళ్ళలేదు. అదంతా నిన్ను ట్రాప్ చేయడం కోసం మేము పన్నిన వ్యూహం" మురళీకృష్ణ అతని చేతిలోంచి కత్తిని లాక్కుంటూ అన్నాడు.

"విష్వానీని, సౌజన్యని చంపింది మీరా డాక్టర్? కళ్ళెదురుగా కన్పిస్తున్న నిజమే ఐనా నమ్మడానికి నా మనసొప్పుకోవడం లేదు డాక్టర్. ఎందుకలా చేశారు? సౌజన్య మిమ్మల్ని ఎంతగా ప్రేమించిందో తెలుసా? మిమ్మల్ని ప్రాణంకన్నా మిన్నగా ప్రేమించిన అమ్మాయిని చంపడానికి మీకు చేతులెలా వచ్చాయి?" షాక్ నుంచి తేరుకున్న ఉనీషా అడిగింది.

"నేను నా మరదలు నాంచారిని తప్ప ఎవర్నీ ప్రేమించలేదు. యింట్లో అత్తయ్య నిరాదరణకు గురైనప్పుడల్లా నన్ను తల్లిలా ఆదుకున్న అమృతమయి నా నాంచారి. మేమిద్దరం భవిష్యత్తు గురించి ఎన్ని కలలు కన్నామో.. మీరు ముగ్గురూ కలిసి నా నాంచారిని చంపేశారు. పసిపాపల్లా పెంచుకుంటున్న మా కలల్ని చిదిమేశారు. అందుకే మిమ్మల్ని చంపాలని నిర్ణయించుకున్నా. ఇద్దర్ని చంపేశాను. నువ్వు తప్పించుకున్నాననుకోకు. నా శిక్ష పూర్తయ్యాక బైటికొస్తాను కదా. అప్పుడైనా నిన్ను వదలను. చంపేస్తాను" అన్నాడు సాత్విక్.

"ఏంటీ నువ్వనేది? నాంచారిని ఉనీషా, ఆమె రూమ్మేట్స్ కలిసి చంపేశారా?" అంటూ ఉనీషా వైపు తిరిగి "ఇతను చెప్పేది నిజమేనా? మరి ఆ విషయం నాకెందుకు చెప్పలేదు? విష్వానీ హత్య జరిగినప్పుడే చెప్పి ఉంటే సౌజన్యను కాపాడిఉండేవాళ్ళం కదా" అన్నాడు మురళీకృష్ణ.

"మేము చంపలేదు సర్. ఆ రోజు రాత్రి ర్యాగింగ్‌లో భాగంగా కొద్దిగా భయపెట్టాం. అంతే. ఆ అమ్మాయి భయంతో గుండాగి చచ్చిపోతుందని వూహించలేదు" అంది ఉనీషా.

"దాన్ని కొద్దిగా భయపెట్టడం అంటారా? అసలు మీరు చేసిన దాన్ని ర్యాగింగ్ అంటారా? రాక్షస చర్య. నాంచారి పిరికిదని తెలిసి కూడా

దాని చావుకి కారణమైనారు. అది కూడా శిక్షార్హమైన నేరమే. మీకు మీరు పోలీసులకు సరెండరైపోయి, చేసిన తప్పుని ఒప్పుకుని, కోర్టు విధించే శిక్షను అనుభవించి ఉంటే నాకీ హత్యలు చేయాల్సిన అవసరం వచ్చేది కాదు. కానీ మీరు ముగ్గురూ మీకేమీ తెలియనట్టు అమాయకుల్లా నటించారే. అందుకే ఆ శిక్ష నేను వేశాను" అన్నాడు సాత్విక్.

"నాంచారి ఎలా చనిపోయిందో నాకు తెలియాలి. ఆ రోజు ఏం జరిగిందో నువ్వే చెప్పు" మురళీకృష్ణ అడిగాడు.

"అర్ధరాత్రి మార్చురీలోకి వెళ్ళి ఓ శవం కాళ్ళదగ్గర పడిఉన్న పుస్తకం తీసుకురావాలని విష్వానీ నాంచారికి చెప్పింది. నాంచారి మార్చురీ లోకి వెళ్ళింది. అక్కడ సౌజన్య శవంలా పడు కుని ఉండింది. నాంచారి పుస్తకం తీసుకుంటు న్నప్పుడు దయ్యంలా మేకప్ చేసుకుని ఉన్న సౌజన్య సడన్‌గా లేచి భయపెట్టింది. నాంచారి పెద్దగా కేకపెట్టి అక్కడినుంచి హాస్టల్ వైపుకు పరుగెత్తింది."

"ఇవన్నీ నీకెలా తెలుసు?"


"నేను మార్చురీ వద్దకు ఐదు నిమిషాలు ఆలస్యంగా చేరుకున్నాను. సౌజన్య దయ్యంలా మేకప్ వేసుకుని వచ్చిందని అక్కడి వాచ్‌మన్ నాకు చెప్పాడు.

"తర్వాతేం జరిగింది?"

"నాంచారి రూంకి చేరుకోగానే అక్కడ కూడా దెయ్యంలా మేకప్ వేసుకుని ఈ ఉనీషానో, విష్వానీనో ఉండి ఉంటారు. అసలే భయంతో ఉన్న నాంచారి, తన రూంలో కూడా దయ్యం కన్పించడంతో గుండె ఆగి చచ్చిపోయి ఉంటుంది."

"నాంచారి రూంలోకి రాగానే భయపెట్టింది నేను కాదు. విష్వానీ. నేను నాంచారి మార్చురీ నుంచి హాస్టల్‌కి పరుగెత్తుకుంటూ వస్తున్నప్పుడు మధ్య దారిలో ఎదురుపడి భయపెట్టే ప్రయత్నం చేశాను. అంతే" అంది ఉనీషా.

"ఆ రోజు రాత్రి మీరేం చేశారో స్టేట్‌మెంట్ రాసివ్వండి. కోర్టు వేసే శిక్షకు తయారుగా ఉండండి. నేరస్థులెవరైనా తప్పించుకోడానికి




వీల్లేదు" అన్నాడు మురళీకృష్ణ.

"కోర్టు వేసే శిక్ష నుంచి తప్పించుకోవాలని చూస్తే, జైలునుంచి విడుదలై వచ్చాక నేను శిక్షిస్తాను. నేను విధించే శిక్షేమిటో తెలుసుగా.. మరణశిక్ష" అన్నాడు సాత్విక్.

"వద్దొద్దు.. నేను స్టేట్‌మెంట్ రాసిస్తాను. కోర్టు విధించే శిక్షను అనుభవించడానికి నేను తయారుగా ఉన్నాను" అంది ఉనీషా.

మురళీకృష్ణ సాత్విక్‌కి, శ్రీనివాస్‌కి బేడీలు వేసి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్ళాడు.

**(సమాప్తం)**